విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లద్వారా	పోస్టుద్వారా
నెల ఒకటి	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No 75301 **** Regd No H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 26 సంచిక 314 | విజయవాడ 12—3—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

కండ్లకు రక్షణకలిగించి అందమును ఇనుమడింపజేయును
దర్బారు కాటుక
రిజిష్టర్డు
దర్బారు కాటుక, తిలకం
తయారు చేయువారు
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్లు శ్రీ వెంకటేశ్వరం ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ-1. ఫోన్:71462.

703546

గుత్తాధిపతులకు వత్తాసిచ్చే జనతాపార్టీని ఓడించాలి : డాంగే పిలుపు

పూనే మార్చి 11

ప్రైవేట్ గుత్తపెట్టుబడిదారీ రంగానికి వత్తాసు నిచ్చే జనతాపార్టీని ఓడించాలని కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్ ఎ. డాంగే అన్నారు

కాంగ్రెస్‌కు మెజారిటీ రావడంవల్ల చెడు జరుగుతుందనీ, జనతాపార్టీకి అధికారం వస్తే మరింత హానికరమనీ నిన్న ఇక్కడ వ్యక్తులతో వారితో ఆయన అన్నారు.

కొత్త లోక్‌సభలో అయా సమస్యలపై అధికారపార్టీ, ప్రధాన ప్రతిపక్షానికి గల పై బరినిబట్టి తమ పార్టీ వంథావుండగలదని తెలిపారు

గత శతాబ్దం రాజకీయ రంగాన్ని డాంగే వివరించారు. 1969 కాంగ్రెస్ చీలిక తర్వాత యిప్పటికి వచ్చిన శక్తులన్నీ యీనాడు జనతాపార్టీ పేరిట ప్రత్యక్షమయ్యాయి. కార్మికవర్గానికి ప్రగతిశీల చర్యలు జరగకుండా అడ్డుకొట్టేందుకు వీరుసిద్ధమవుతున్నారని చెప్పారు.

42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయాలని జనతాపార్టీ చెప్తోంది. అంటే కార్మిక, కర్షక శ్రామిక ప్రజలకై జరిపే సంస్కరణలను అడ్డుకొట్టి పాతవంధా కొనసాగించడానికి న్యాయస్థానాలకు అవకాశమిస్తారని అన్నారు

కాంగ్రెస్ చేసిన పనులన్నిటినీ కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ బలపరచలేదు. అత్యవసర పరిస్థితి ప్రారంభంలో ప్రకటించిన ప్రజానుకూల చర్యలను బలపర్చింది తర్వాత కాలంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను ప్రతిఘటించి కార్మిక కర్షక హక్కులకోసం పోరాడింది అన్నారు.

రాజకీయాలలో సంకీర్ణత

ప్రస్తుతం దేశరాజకీయాలలో సంకీర్ణత ఏర్పడింది. కనుకనే తమపార్టీ కొన్నిచోట్ల ప్రజాస్వామ్య కాంగ్రెస్‌తో సర్దుబాట్లు చేసుకుందన్నారు.

ప్రభుత్వం అమలుపరిచిన బుద్ధితక్కువ విధానాలు, అత్యవసర పరిస్థితి దుర్వినియోగం జనతాపార్టీకి అనవాగా దొరికాయన్నారు. నిర్బంధ డిపాజిట్, బోనస్ విధానాలు కార్మికవర్గంలో అసంతృప్తి కలిగించాయన్నారు.

రైతాంగ సమస్యలపై పోరాడే శ్రీ సి. హెచ్.ని గెలిపించండి!

కరీంనగర్ నియోజకవర్గ సభల్లో శ్రీ వై. వి. కె. పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 11

కాంగ్రెస్ ప్రభుత్వం గత 6 సంవత్సరాలలో పేద ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయకపోవడమేగాక గుత్త కుటుంబాలకు అధిక రాయితీలు యిచ్చిందని రాష్ట్ర రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు విశదంగా విమర్శించారు.

అత్యవసర పరిస్థితి తరువాత కార్మికుల మీద, రైతులమీద అదనపు బరువు మోపడం జరిగింది. కార్మికులకు బోనస్ రద్దు, నిర్బంధ పొదుపు రైతులపై విపరీత అదనపు పన్నులు, నమ్మల వసూళ్ళలో అధికారుల నిర్బంధ చర్యలకు నిరసనగా కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘాలు నిర్వహించిన పోరాటాలను శ్రీ వై. వి కృష్ణారావు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రసంగించిన పలు సభలలో వివరించారు.

కమ్యూనిస్టు అభ్యర్థి ప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి హెచ్. రాజేశ్వరరావుకు మద్దతుగా వివిధ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన సభలు సమావేశాలలో శ్రీ వై వి. కృష్ణారావు ప్రసంగించారు 6 వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఆయన కరీంనగర్ నియోజకవర్గంలో పర్యటించారు.

స్వాతంత్ర్యానికి భంగం కలిగించే బహుళజాతి గుత్త కంపెనీలకు దేశ ఆర్థిక విధానంలో చోటు యివ్వడం ప్రమాదకరమైన పరిణామం. ప్రభుత్వం సాగించే ఈ చర్యలను కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు.

ధరల పెరుగుదలకు, నిల్వలకు కారణమైన రు 1500 కోట్లు గుప్తధనం వెలికి తీయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు.

రైతాంగానికి న్యాయమైన ధరలను చెల్లించడానికి, ఎరువుల ధరల తగ్గింపుకు, రుణ సౌకర్యాల మెరుగుదలకు రైతు సంఘం కమ్యూనిస్టుపార్టీ ఇటీవల చేపట్టిన ఆందోళనను ఈ సందర్భంగా జరిగిన అరెస్టులు, లాఠీ చార్జీలను వివరించారు.

పేద ప్రజల రైతాంగ సమస్యలపై నిత్యమూ పోరాడుతున్న శ్రీ సి హెచ్ రాజేశ్వరరావును ఎన్నికలలో గెలిపించడానికి 'కంకి కొడవలి' గుర్తుకు వోటు వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

భోగా ము మెట్పల్లి నేళ్ళ శాసనసభ నియోజక వర్గాల లోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారానికై శ్రీ కృష్ణారావు పర్యటించారు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెంకట రామారావు, మెదక్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. గురవారెడ్డి తదితరులు కూడా ఆయన వెంట వున్నారు.

వివిధప్రాంతాల్లో కాంగ్రెస్‌వారిపై దాడులు

శ్రీమతి పూరబిముఖర్జీ వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 11

దేశంలో వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలను భగ్నం చేసేందుకు ప్రయత్నించడం, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు జరిగినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఎ ఐ సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూరబిముఖర్జీ నిన్న యిక్కడ తెలియజేశారు

ఈ ఘటనలు ప్రతిపక్షాల బలహీనతను తెలుపుతోంది వారు త్వరలో ఓడిపోతున్నారని ఆమె అన్నారు.

ఢిల్లీలని కరోల్‌బాగ్ నియోజకవర్గంలో నిన్న మధ్యాహ్నం ప్రతిపక్షాలకు చెందిన కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలపై దాడి చేసినట్లు అక్కడకాంగ్రెసుఅభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ టి సోహన్‌లాల్ ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు కత్తులు కటార్లు వుపయోగించగా ఇద్దరు మహిళలతోసహా మొత్తం ఐదుగురు గాయపడినట్లు వారిని విల్లింగ్‌టన్ ఆసుపత్రిలో చేర్పినట్లు తెలిపారు.

ప్రతిపక్షాలు రెచ్చగొట్టినప్పటికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాల సభల్లో అల్లరి చెయ్యవద్దని 'అనేకమార్లు ఆదేశించినట్లు ఆమె చెప్పారు

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికపై విమర్శ

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ చే

న్యూఢిల్లీ, మార్చి 11

కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వ వుద్యోగుల సమస్యలను ప్రస్తావించకపోవడాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, కార్మికుల కాన్ఫెడరేషన్ తీవ్రంగా విమర్శించింది

కాన్ఫెడరేషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో ఇలా తెలిపారు.

గత 20 మాసాలుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పని పరిస్థితులపై తీవ్రంగా పోరాడటం జరుగుతోంది కార్మికుల ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ హక్కులను హరించివెయ్యటమేగాక అనేకమందిని జైళ్ళలో పెట్టడం, సర్వీసులనుండి డిస్మిస్ చెయ్యడం జరిగించని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రతిపక్షాల ఎన్నికల ప్రణాళికల్లో ఉద్యోగుల సమస్యలనుగురించి ప్రస్తావించడం జరిగిందని. ఎన్నికలనంతరం వదవి లభించివున్నా లేకపోయినా తమ సమస్యలపై వారు పోరాటం సలపగలరని ఆశిస్తున్నట్లు ఆ ప్రకటన తెలిపింది.

కుటుంబనియంత్రణలో వ్యతిరేకాంశాలు ఉపసంహరించాలని

ఎన్.జి.ఓ. సంఘ డిమాండ్

హైదరాబాదు మార్చి 11

రాష్ట్ర ప్రభుత్వం యింతకుముందు (1975 విస్తరణకు) కుటుంబనియంత్రణ పథకం అమలులో ప్రభుత్వోద్యోగులకు సంబంధించి ప్రకటించిన కొన్ని వ్యతిరేకాంశాలు ఉపసంహరించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. ఓ. అసోసియేషన్ నేడు ఇక్కడ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

ఇద్దరు పిల్లలను మించి వున్నవారికి ఋణాలు అడ్వాన్సులు నిలిపి వేయడం భార్యాభర్తలలో ఎవరైనా కుటుంబ నియంత్రణ చేయించుకొనకపోతే టి ఎ వైద్య, విద్యా సంబంధమైన రాయితీలను నిరాకరించడం లాంటివి ఇందులో వున్నాయి.

ఈ వ్యతిరేకాంశాలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వుండటం చేత, నిర్బంధానికి తావు వుండటం చేత కేంద్ర ప్రభుత్వం అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ఉపసంహరించుకోవడం జరిగింది. గనుక, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా వీటిని ఉపసంహరించుకోగలదనే ఆశాభావాన్ని అసోసియేషన్ ఆ ప్రకటనలో వెల్లడించింది.

న్యూఢిల్లీ, మార్చి 11

హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా॥ వై. యస్ పార్‌మర్ నిన్న ఉత్తరప్రదేశ్‌లో కరన్‌ప్రయాగ్ వద్ద కారు ప్రమాదంలో చిక్కుకున్నట్లు ఆలిండియా రేడియో తెలిపింది

గణపవరం పరిసర గ్రామాలలో ఉధృత ప్రచారం: శ్రీ వంకా గెలుపుకై కృషి

గణపవరం, మార్చి 11

నర్సాపురం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వంకా సత్యనారాయణ విజయాన్ని కాంక్షిస్తూ ఇటీవల గణపవరం పరిసర గ్రామాలలో ఉధృతంగా ప్రచారం చేశారు.

శ్రీ కూచిపూడి సుబ్బరాజు గణపవరంలో ఎన్నికల కార్యాలయం ప్రారంభించారు.

ప్రారంభోత్సవ సభకు శ్రీయుతులు నంకు అప్పారావు, ఇందుకూరి సుబ్బరాజు నంద్యాల వెంకట సత్తిరాజు, గాజుల భాస్కరరావు, కర్రా సత్యనారాయణ, ప్రభృతులు హాజరయ్యారు పలువురు మహిళలు కూడా హాజరయ్యారు.

17 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు

అమేథీ మార్చి 11

ఉత్తరప్రదేశ్, అమేథీ నియోజకవర్గంలో 17 మంది కాంగ్రెసు కార్యకర్తలు తీవ్రంగా గాయపడినట్లు పరుస్తుగంజ్ నుండి వార్త తెలుస్తోంది

జనతా పార్టీకి చెందినవారు వీరిపై దాడి జరుపగా గాయపడినట్లు తెలుస్తోంది వీరిలో కొందరికి తీవ్రగాయాలు తగిలాయి.

ప్రధాని శ్రీమతిగాంధీ పూర్తినియంత అని చెప్పలేదు

శ్రీ మొరార్జీ వెల్లడి

బరోడా, మార్చి 11

తమ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే ప్రచారసాధనాలపై ప్రభుత్వ అదుపులేకుండా స్వేచ్ఛ కల్పిస్తామని జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ తెలియజేశారు

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రచారసాధనాలపై తాము ఎటువంటి ప్రవర్తనా నియమావళిని విధించమని అయితే వారికి వారే ప్రవర్తనా నియమావళి, నిబంధనలు రూపొందించుకోవడం మంచిదని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ పూర్తి నియంత అని తను ఎప్పుడూకూడా చెప్పలేదని శ్రీ దేశాయ్ తెలిపారు

దేశంలోని అత్యధికుల ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా వుండాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన చిన్న చిన్న విషయాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం కల్పించుకోకూడదన్నారు

అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన సహాయ యివ్వడంతోబాటు, సహాయం చెయ్యడంగాని అవసరమేనన్నారు.

ఉత్పత్తి అలాగేవుంది

దేశంలో జరిగే ఉత్పత్తికి తగినట్లుగా ద్రవ్య సరఫరా జరగనందువల్లనే అన్ని వస్తువుల ధరలు పెరగడం ప్రారంభించాయన్నారు ఉత్పత్తి కాలం అలాగే వుండిపోయింది అయితే గతంలో ద్రవ్య సరఫరా ఏడు కాలం వుంటే దాన్ని 14 కాలానికి పెంచడం జరిగిందన్నారు.

ప్రస్తుతం జనతాపార్టీలో వున్న అన్ని పార్టీలు ఎన్నికలు అయిన తర్వాత ఒకటిగా విలీనమవుతాయని శ్రీ దేశాయ్ చెప్పారు.

పార్టీ ఫిరాయింపులకు తమ పార్టీ అనుకూలంకాదన్నారు, జగ్జీవన్‌రామ్ నామాను ప్రస్తావిస్తూ ఆయన కాంగ్రెసుకేగాక, మంత్రి పదవికి కూడా రాజీనామా చేసినందువల్ల ఫిరాయింపుదారు అనకూడదన్నారు.

ఏ రాష్ట్ర ప్రయోజనం దెబ్బతినకుండా తమ పార్టీ 'నర్మదా ప్రాజెక్టు' సమస్యను పరిష్కరించగలదన్నారు.

మరో బహిరంగసభలో ప్రసంగిస్తూ జనతాపార్టీ మంత్రివర్గాన్ని కాంగ్రెస్ నాయకులు పడగొట్టినప్పటికీ తమ పార్టీకి అటువంటి ఉద్దేశ్యం లేదన్నారు.

9వ షెడ్యూలుపై నంబూద్రిపాద్ అసమంజస వాదన: సయీద్ మొహమ్మద్ విమర్శ

కోజికోడ్, మార్చి 11

ప్రాథమికహక్కుల జాబితానుండి ఆస్తి హక్కును తొలగించి నట్లయితే, 9వ షెడ్యూలు అవసరంవుండబోదని మార్క్సిస్టు పార్టీనాయకులు శ్రీ నంబూద్రిపాద్ చేస్తున్న వాదన సరయినది కాదని కేంద్ర న్యాయశాఖ స్టేట్ మంత్రి డా॥ వి. ఎ. సయీద్ మొహమ్మద్ నిన్న యిక్కడ వివరించారు.

ఇది ఆర్టికల్ 14,19 22 తదితరాలలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులను విస్మరించి చేస్తున్న తప్పుడు వాదన అని ఆయన అన్నారు.

విదేశ మారకద్రవ్యం అక్రమ వినియోగ చట్టం, స్మగ్లింగ్ నిరోధానికి, నల్లధనం, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు సమర్థవంతమయిన పాత్ర నిర్వహించిందని, ఆ చట్టాన్ని 9వ షెడ్యూలులో చేర్చకపోయినట్లయితే ఆర్టికల్ 22 క్రింద దాన్ని న్యాయస్థానాలలో సవాలుచేసి వుండేవారని అన్నారు.

ఆస్తి హక్కుకు సంబంధించిన 31వ ఆర్టికల్‌కు, ఆర్టికల్ 19 (1) (ఎఫ్) ను తొలగించినంత మాత్రాన 9వ షెడ్యూలు అవసరాన్ని తీర్చలేదని అన్నారు.

9 వ షెడ్యూలు క్రింద కొన్ని "ప్రజా వ్యతిరేక చట్టాలకు" రక్షణ యివ్వబడిందన్న శ్రీ నంబూద్రిపాద్ వాదనను ప్రస్తావిస్తూ, అటువంటి చట్టాలు కొన్ని ఉన్నప్పటికీ, అందుకు పరిష్కారమార్గం 9వ షెడ్యూలు తొలగించడంకాదని అన్నారు. అవసరమైతే 9 వ షెడ్యూలు నుండి "ప్రజావ్యతిరేకచట్టాలుగా" భావిస్తున్న వాటిని తొలగించి, దేశ సామాజిక, ఆర్థికాభ్యున్నతికి ఉద్దేశించబడిన చట్టాలను అందులో వుంచడం అవసరమని అన్నారు.

ఆర్. ఎస్. ఎస్‌పై నిషేధం తొలగింపుకు నిరాహారదీక్ష

బెంగుళూరు, మార్చి 11

ఆర్. ఎస్. ఎస్, జమాయత్ ఇ ఇస్లామీ సంస్థలపై నిషేధాన్ని ఎత్తివేయాలని, అన్ని రాజకీయపార్టీల డిటెన్యూలను వెంటనే విడుదలచెయ్యాలనికోరుతూ నిన్న ఇక్కడ 12 గంటలపాటు 48 మంది నిరాహారదీక్ష చేశారు. వీరిలో 22 మంది మహిళలు కూడా వున్నారు.

జనతాపార్టీ రాష్ట్ర యూనిట్ కార్యదర్శి శ్రీ రామకృష్ణహెగ్డే తల్లి శ్రీమతి సరస్వతి హెగ్డే, శ్రీ గుండయ్యశెట్టి (ఎం. ఎల్. సి) నిరాహారదీక్షలో పాల్గొన్నవారిలో ముఖ్యులు.

మీసా క్రింద అరెస్టుచేయబడిన బెంగుళూరు సెంట్రల్ జైల్‌లో వున్న డిటెన్యూలంతా ఒకరోజు నిరాహారదీక్షచేసి తీర్మానాన్ని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టికి పంపినట్లు జనతాపార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు ఉపసంహరించుకునే సమస్యేలేదు

కంగారు పడుతున్న వెంగళరావు 'విజ్ఞప్తులకు' శ్రీ రాజశేఖరరెడ్డి సమాధానం

విజయవాడ, మార్చి 11

కమ్యూనిస్టు అభ్యర్థు లెవరూ ఉపసంహరించుకునే సమస్యగానీ, కాంగ్రెసు అభ్యర్థులందరికి సర్వత్రా తోడ్పాటు ఇచ్చే సమస్యగాని లేనే లేదని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ సీలం రాజశేఖరరెడ్డి నేడు యిక్కడ స్పష్టం చేశారు.

కమ్యూనిస్టుపార్టీ తన సొంతఅభ్యర్థులను ఉపసంహరించుకుని కాంగ్రెస్ అభ్యర్థులందరికి తోడ్పాటు ప్రకటించాలంటూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చేసిన విజ్ఞప్తి "కాంగ్రెస్ శిబిరంలో ఇప్పుడు కల్లోలం ఎంతగా" ఉందో తెలుపుతోందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

"కాంగ్రెసుపార్టీని ఇలాంటి గందరగోళంలోకి తోసి అనేక మంది కాంగ్రెసు అభ్యర్థుల అవకాశాలను భగ్నం చేసుకున్నందుకు వ్యక్తిగత బాధ్యత వహించవలసింది శ్రీ వెంగళరావే" నన్నారు.

"కమ్యూనిస్టు అభ్యర్థులను ఉపసంహరించే సమస్యగానీ, కాంగ్రెసు అభ్యర్థులందరికీ సర్వత్రా తోడ్పాటు ప్రకటించే సమస్యగానిదు

'మా పార్టీ పోటీ చేయకుండా ఉన్న ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్‌కు చెందిన వారా కాదా అన్న ప్రమేయం లేకుండా ప్రగతిశీల అభ్యర్థులకు తోడ్పాటిస్తాం కొన్ని నియోజక వర్గాలలో ప్రజాస్వామ్య కాంగ్రెస్ అభ్యర్థులకు మా తోడ్పాటు ఇప్పటికే ప్రకటించాం. ఏమయినా జనతా అభ్యర్థులకు తోడ్పాటు వుండబోదు. మాపార్టీ పోటీచేయని నియోజక వర్గాలలో కమ్యూనిస్టు ఓటర్ల మందితనాన్ని సంపాయించాలని, ముఖ్యమంత్రి ఉద్దేశ్యమయితే, కమ్యూనిస్టు పార్టీపై ఉక్రోశంతో, నిందలతో దాడులు చేయటంద్వారా వారిని దూరం చేసుకుంటున్నారు.

చివరికిసిద్ధాంతం, నైతికవిలువల గురించి ఆయన కమ్యూనిస్టుపార్టీ కొత్త పాఠం చెప్ప బోయారు. సిద్ధాంతం గురించి, నైతిక విలువల గురించి శ్రీ వెంగళరావు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అని శ్రీ రాజశేఖరరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పాక్ పీపుల్స్ పార్టీకి పెద్ద మెజారిటీ

న్యూఢిల్లీ, మార్చి 11

పాక్‌లోని నాలుగు రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఎన్నికలలో భుట్టో నాయకత్వానగల పీపుల్స్ పార్టీకి పెద్ద మెజారిటీ లభించిందని పాక్ రేడియో నేటి ఉదయం తెలిపింది.

పశ్చిమ పంజాబ్, సింధ్, బెలూచిస్తాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రాలలోగల మొత్తం 460 అసెంబ్లీ స్థానాలకుగాను 370 సీట్లు పీపుల్స్‌పార్టీ గెలుచుకున్నదని రేడియో తెలిపింది. వీటిలో 60 స్థానాలలో పోటీలేకుండా ఎన్నికైంది.

సోమవారంనాడు జరిగిన జాతీయ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రతిపక్షాల సంఘటన రాష్ట్రశాసనసభల ఎన్నికలను బహిష్కరించింది. మరికొన్ని స్థానాల ఫలితాలు ప్రకటించవలసి వుందని వాటిలో పీపుల్స్‌పార్టీ మెజారిటీలో వుందని రేడియో తెలిపింది

రాజ్యాంగ సవరణలపై జనతాపార్టీ వైఖరి

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అంతూలే విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11

ప్రాథమిక హక్కుల జాబితా నుండి ఆస్తిహక్కును తొలగించాలన్న డిమాండ్‌ను తమ ఎన్నికల ప్రణాళికలలో చేర్చిన జనతా పార్టీ చిత్తశుద్ధిని ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ ఆర్, అంతూలే నిన్న ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

ప్రజా ప్రయోజనాల నిమిత్తం ప్రయివేటు ఆస్తుల స్వాధీనానికి సంబంధించినరాజ్యాంగ సవరణ అన్నింటిని జనతాపార్టీ నాయకులు వ్యతిరేకించారని అన్నారు.

అంతే కాకుండా ఆర్థిక, సామాజిక పరమైన అనేక చట్టాల విషయంలో చట్టం ఉద్దేశ్యానికి న్యాయస్థానాల నిర్ణయాల మధ్య ఏర్పడిన వివాదాల విషయంలో వీరు విచ్ఛిన్నకర వైఖరిని అవలంబించారని అన్నారు. ఇటువంటివారి చరిత్రను బట్టి చూసినట్లయితే వారి వైఖరిపై వ్యాఖ్యానించేందుకు కూడా ఏమీలేదని చెప్పారు.

ఆర్టికల్ 31 లో నష్టపరిహారానికి బదులు మొత్తం అని చేర్చటానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించడానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించారు.

ప్రయివేట్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నపుడు చెల్లించే మొత్తానికి సంబంధించి లెజిస్లేచర్ల, న్యాయస్థానాలకు మధ్య ఘర్షణను తొలగించేందుకే ఈ చర్య తీసుకోబడిందని అన్నారు,

1967 లో రాజకీయ దాహం సుప్రీమ్ కోర్టులో ప్రవేశించింది. స్వతంత్ర న్యాయ వ్యవస్థను గురించి నేడు గగ్గోలు పెడుతున్న జనసంఘ్, యితర ప్రతిపక్ష నాయకులు ఆనాడు, ప్రధాన న్యాయమూర్తి పదవికి రాజీనామాచేసి రాష్ట్రపతి పదవికి పోటీచేసిన శ్రీ సుబ్బారావును బలపరచాయని అన్నారు ఈ విధంగా వారు న్యాయ వ్యవస్థలో రాజకీయాలనుచొప్పించి, న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి పునాదులను విచ్ఛిన్నం చేశారని అన్నారు.

గోలక్‌నాథ్ కేసువంటి యితర కేసులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఆయన విశ్లేషిస్తూ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో అధికంగా మాట్లాడే ఒకాయన ప్రస్తుతం కర్నాటక నుండి జనతాపార్టీ టిక్కెట్‌పై పోటీ చేయటం అసక్తికరమైన విషయమని అన్నారు. ఆనాడు అయన్ను కాదని, మరొకరిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించినందుకు స్వతంత్ర్య న్యాయవ్యవస్థ పేరుతో జనతాపార్టీ నాయకులు మొసలి కన్నీరు కార్చారని అన్నారు. జయప్రకాశ్ నారాయణ్ కార్యక్రమాలను బలపరచినవారు మాజీ న్యాయమూర్తి గుజరాత్‌లో జనతా పార్టీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారని అన్నారు

దేశంలోని అత్యంత ఉన్నతమైన న్యాయస్థానాల న్యాయమూర్తులు రాజకీయాలలో తలదూర్చటాన్ని ప్రజాస్వామ్య దేశం ఏదీ సహించదని అన్నారు.

కరిగిపోతున్న వెంగళరావు కలలు

శ్రీ తమ్మారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్ మార్చి 11

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడిక్కడ క్రింది ప్రకటన చేశారు:

"కాంగ్రెస్ అభ్యర్థులపై పోటీ చేస్తున్నందుకు విచారం ప్రకటించవలసిందిగా" కమ్యూనిస్టుపార్టీని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటనను కొన్ని పత్రికలలో చూశాక నవ్వొచ్చింది. "దంగంలోనుండికమ్యూ

(మిగతా 3 వ పేజీలో)

మరో 65 విద్యుత్ పథకాల మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 11

గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ 16 రాష్ట్రాలకు మరో 65 విద్యుదీకరణ పథకాలను మంజూరు చేసింది. ఈ పథకాల అమలుకు రు. 20 67 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ పథకాలు 4 వేల గ్రామాలకు పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలలోని 20 వేల పంపుసెట్లకు, గొట్టపు బావులకు 2 వేల లఘు పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేయటానికి ఈ పథకాలు తోడ్పడుతాయి. 6 వేల ఇళ్ళకు, 12 వేల వీధి దీపాలకు కనెక్షన్లు ఇవ్వబడతాయి. కార్పొరేషన్ ఇంతవరకు 21 రాష్ట్రాలకుగాను మొత్తం 1576 పథకాలను మంజూరు చేసింది.

విద్యుత్ రంగంలో భారత్, ఫ్రాన్సుల సహకారం

న్యూఢిల్లీ, మార్చి 11

విద్యుత్ రంగంలో సహకారానికి సంబంధించి భారత్ ఫ్రాన్స్‌లు ఒక ఒప్పందంపై నిన్న యిక్కడ సంతకాలు చేశాయి

ప్రజల్లో భయాన్ని సృష్టించి కాంగ్రెస్ ఓట్లు పొందలేదు

శ్రీ శుక్లా వెల్లడి

రేవా. మార్చి 11

ప్రజల్లో గందరగోళం సృష్టించి, భయభ్రాంతులు కల్పించి కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు కూడా ఓట్లు సంపాయించుకోలేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సి. శుక్లా నిన్న తెలియజేశారు.

శ్రీ శుక్లా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విశ్రాంతిగా తిరుగుతూ సత్నా, సింధి, పన్నాజిల్లాల్లో అనేక బహిరంగసభల్లో ప్రసంగించారు.

కాంగ్రెస్ ఎంతో కాలంగా ప్రజల ప్రయోజనాల కొరకు సేవచేసి వారి అదరాభిమానాలు పొందింనని ఆయన తెలిపారు.

దేశ సమగ్రతను కాపాడుకునేందుకు దేశీయ, విదేశీ ప్రమాదాలను ఎదుర్కొనేందుకు సుస్థిరమైన, పటిష్టమైన కేంద్ర ప్రభుత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. జనతాపార్టీని ప్రస్తావిస్తూ నూతన ముసుగులో వచ్చిన జనసంఘమే నన్నారు.

'బలమైననాయకత్వమంటే నియంతృత్వం కాదు'

—శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

భువనేశ్వర్, మార్చి 11

బలమైన నాయకత్వం అంటే అర్థం నియంతృత్వం కాదని కేంద్ర హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

ఇక్కడికి 75 కిలోమీటర్ల దూరంలోగల డెంకనాల్‌లో మొన్న రాత్రి ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీచెప్పే బలమయిన నాయకత్వానికి నియంతృత్వానికి తేడావుందని ఆయన అన్నారు.

దేశ అభివృద్ధి కొనసాగాలంటే బలమైన సుస్థిరమైన కేంద్రం అవసరమని అన్నారు మనం కొంత అభివృద్ధి సాధించాం సాధించాల్సింది ఇంకా ఎంతో వుంది బలమైన సుస్థిరమైన కేంద్రం వుంటేనే ఇది సాధ్యమని ఆయన అన్నారు.

ప్రతిష్టాకరమైన డెంకనాల్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి కె సింగుదేవ్, ప్రజాస్వామ్య కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి నందినీశతపథి భర్త శ్రీ దేవేంద్ర శతపథిలమధ్య పోటీ జరుగుతున్నది

ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన ఎన్నికలను ప్రస్తావిస్తూ అక్కడి పరిస్థితి యథాతథ స్థితిని కొనసాగించాలని దేశాభివృద్ధికి ప్రస్తుత నాయకత్వానికి అనుకూలంగా ఓటు వేశారని అన్నారు

జనతాపార్టీ మహత్తర కూటమికి మరో పేరని చెప్పారు జనతాపార్టీ భాగస్వామ్య పార్టీలైన జనసంఘ్ సిండికేట్ బి.యల్.డి సోషలిస్టు పార్టీలకు విభిన్న విధానాలు, కార్యక్రమాలు వున్నాయని అందుచేత ఆ పార్టీలు ప్రజలకు ఎలా మేలు చేయగలుగుతాయని ఆయన ప్రశ్నించారు.

ఒరిస్సాలో శ్రీమతి నందినీశతపథి పరిపాలనలో అరెస్టులను ప్రస్తావిస్తూ అత్యవసర పరిస్థితి దుర్వినియోగానికి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత లేదని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితి అధికారాల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రధాని తాను ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖల వివరాలను తెలిపారు

అత్యవసర పరిస్థితి కాలంలో సాధించిన విజయాలను ఆయన పేర్కొన్నారు

ఈ విజయాలను జనతాపార్టీ నాయకులు శ్రీ బిజూపట్నాయక్ కూడా ప్రశంసించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలుకై కమ్యూనిస్టు అభ్యర్థులకే మీ ఓటు

విశాలాంధ్ర

1977 మార్చి 12 శనివారం

పెరుగుతున్న ధరల పరిస్థితి

ప్రభుత్వం పెద్దగా ప్రచారంలో పెట్టిన వివిధ ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు అమలు జరిగిన అనంతరం ఈనాటి ధరల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ప్రభుత్వం ప్రకటించిన వివరాలను బట్టే ఈ ధరల సూచి 1974 సెప్టెంబరు నాటికన్నా అధికంగా వుంది. 1960-61 ప్రాతిపదికగా ధరల సూచి పై నాటికి రికార్డు స్థాయికి - అంటే, 328.5 చేరింది. కాగాప్రస్తుతం సూచీ అంతకన్నా 0.5 ఎక్కువ. అలాగే ఈ ధరల పెరుగుదల 1976 మార్చి 20 నాటి సూచి కన్నా 16 శాతం ఎక్కువగా వుంది. ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం యిటీవల ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ద్రవ్యోల్బణాన్ని నిరోధించడం వల్ల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి దిశలో వుందని ఆత్మ సంతృప్తి వ్యక్తం చేశారు. ధరల సూచీ రికార్డు స్థాయికి చేరుకొన్న 1974 సెప్టెంబరు దరిమిలా ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యలవల్ల ధరల పెరుగుదల నిరోధంలో ప్రభుత్వం సాధించినట్లు ప్రకటించుకొన్న విజయాలన్నీ గత మార్చి లగాయతు ఈ పదకొండు నెలల కాలంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన వాస్తవాన్ని మంత్రిగారి "భరోసా" మరుగుపరచలేదు

ప్రపంచంలో ఏ పెట్టుబడిదారీ దేశం సాధించలేనిరీతిలో ద్రవ్యోల్బణాన్ని నిరోధించడంలో భారత దేశం సాధించిన "అద్భుతం"గురించి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలువగైరా యిచ్చిన ప్రశంసా పత్రాలను పునశ్చరణ చేయడం ప్రభుత్వ బాధ్యులకు పరిపాటి అయింది. చట్టావ్యాపారానికి అందుతున్న బ్యాంకింగ్ పరపతిపై ఆంక్షలంటూ రిజర్వుబ్యాంక్, ఆర్థిక మంత్రిత్వశాఖ బాధ్యులు ఒక వైపు చేస్తున్న హంగామా అంతంతకాదు, మరో వైపు గతఏడాది మరే సంవత్సరంలోనూ లేనంత రికార్డు స్థాయికి-అంటే 13%-ద్రవ్య చలామణీ పెరిగింది. ఇలా పెరిగిన రు. 1675 కోట్లలో అధిక భాగం ఈ చట్టా వ్యాపారులకు దళారీలకే దక్కుదల అయింది. దాని ప్రభావం నిత్య జీవితావసర వస్తువుల టోకు చిల్లర ధరలపై విధిగా వుండితీరుతుంది. కొన్ని నెలల క్రితం ఈ వాస్తవాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ రిజర్వుబ్యాంకు ఉన్నతాధికారులు జరిపిన సమీక్షలో అంగీకరించడం జరిగింది. ఆ తర్వాత బ్యాంకింగ్ పరపతి మంజూరుకై తిరిగి కొత్త ఆంక్షలు జారీ చేయబడ్డాయి కూడా. అయితే యిందువల్ల ఫలితాలు ఏమిటన్నది యిదమిద్ధంగా తేలకముందే "ఉత్పత్తి పెంపుదల" పేరిట తాజాగా ఫిబ్రవరి 16న ఈ ఆంక్షలను సడలించడం జరిగింది. సాకు ఏదైనా ఎన్నికల ముందు గుత్త వర్గాల ప్రాపుకొరకు తీసుకొన్నదీ చర్య అన్నది సుస్పష్టం.

మరోవైపు ధరలు పెరుగుతున్నవని అంగీకరిస్తూనే ద్రవ్యోల్బణ వ్యతిరేకచర్యల్లో భాగమంటూ శ్రమజీవులైన ఉద్యోగుల, కార్మికుల ఆదాయాలపై విధింపబడిన కోతలను అలాగే కొనసాగించడం జరుగుతోంది. నిర్బంధ పొదుపుపథకం పేరిట అదనపు కరువుభత్యం చెల్లింపుల్లో సగం డిపాజిట్ చేసే పద్ధతిని మొదట రెండేళ్ళు ఉద్దేశించిన దానిని మరో ఏడాది పొడిగించారు. బోనస్‌కోత సరేసరి. ఈ చర్యలు తీసుకొని మూడేళ్ళు కావస్తున్నా ధరల పరిస్థితి మెరుగు కాలేదు సరిగదా ఈ కాలంలో మరింత అధ్వాన్నం అయింది. ఆర్థిక సువ్యవస్థ కొరకు ఈ "త్యాగాలు" అనివార్యమని హితబోధ చేసిన ప్రభుత్వ ఖర్చులు, అధికారపార్టీ నాయకులు యీవిషయమైనోరుమెదపక పోవడం యాదృచ్ఛికంకాదు. పైగా పెట్టుబడుల సమీకరణ ప్రోత్సాహం పేరిట కంపెనీ లాభాల పంపిణీపై విధించిన ఆంక్షలను సడలించి గుత్తవర్గాలకు అనేక రాయితీలను అడిగిందే తడవుగా మంజూరు చేయడం జరిగింది. మరోవైపు ప్రభుత్వ గోదాముల్లో ఆహారధాన్యాల నిల్వలు రికార్డుస్థాయిన వున్నవని పదేపదే వెలువడుతున్న ప్రకటనలతో బాటే ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను కుంచించడం జరుగుతోంది. చక్కెర, జౌళి, జనుము పరిశ్రమలు జాతీయంచేసి అటు వ్యవసాయోత్పత్తిదార్లకు, ఇటు వినియోగదారులకు వెసులుబాటు కల్పించాలన్న జాతీయ డిమాండ్‌నుపేక్షించిఆయా పరిశ్రమాధిపతులకు పెద్దఎత్తున రాయితీలను యిస్తున్నారు

తప్పుడు ఆర్థిక విధానాల పర్యవసానంగా ఏర్పడిన ఈ పరిస్థితిని మరుగుపరచడానికి ప్రక్క దార్లుపట్టించే కుతర్కం ప్రభుత్వ బాధ్యుల వాదనలలో వ్యక్తం అవుతోంది. అత్యవసర పరిస్థితి సడలింపువల్లనే ధరలు పెరుగుతున్నవన్న ప్రధాని తాజా ఎన్నికల ప్రసంగాలే ఇందుకొక నిదర్శనం. అత్యవసర పరిస్థితి సడలింపు కాకముందే ఎన్నికల ప్రకటనకు చాలాకాలం ముందునుండే ధరల పెరుగుదల ధోరణులపట్ల అధికార ప్రకటనలే ఆందోళన వ్యక్తం చేశాయి. అందువల్ల యిలాంటి వాదనలు ప్రభుత్వ విధానాల లోపాన్ని బలహీనతనే వెల్లడిస్తాయి తప్ప ఎవర్నీ నమ్మించలేవు. నిత్యజీవితావసర వస్తువుల సరఫరా, ధరల స్థిరీకరణకు ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం, జౌళి చక్కెర జనుము పరిశ్రమల జాతీయం, ప్రభుత్వ పంపిణీ విస్తరణతోబాటు ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి తగు ద్రవ్య పరమైన చర్యలు తీసుకోవడం అవసరం. ఇందుకు నిర్బంధ పొదుపు పథకం వగైరా కార్మిక వ్యతిరేక చర్యలను వెంటనే రద్దు చేయాలి. ఈ చర్యలు తీసుకోనంతవరకు ప్రభుత్వ పరిష్కార మార్గాలన్నీ తాత్కాలిక చిట్కాలుగానే నిష్ప్రయోజనకరంగా మిగిలిపోక తప్పదు

ఎర్రజెండాను మలినపరచిన మార్క్సిస్టులు: హుజూర్‌నగర్ సభలో శ్రీ రాజశేఖరరెడ్డి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 11

ఎర్రజండాను మలినపరచి జనతాపార్టీ జండాను పెట్టుకొని ఎన్నికలలో తిరగాల్సిన ఖర్మ ఏమిటని మార్క్సిస్టుపార్టీ నాయకులను కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ సిహెచ్ రాజశేఖరరెడ్డి ప్రశ్నించారు

భూసంస్కరణలకు వ్యతిరేకి శ్రీ సంజీవరెడ్డి ప్రజాతంత్ర ఉద్యమాలను నెత్తురుటేరులలో ముంచిన నాయకులు శ్రీ మురార్జీ తదితర జనతాపార్టీ నాయకులతో మార్క్సిస్టులు అంటకాగులలా తిరగడం దేనికొరకని పేద ప్రజల ప్రతినిధులుగా ఎర్రజండా అండన ఓటు సంపాదించలేమనా? అని శ్రీ రాజశేఖరరెడ్డి బుధవారం రాత్రి హుజూర్‌నగర్ మిర్యాలగూడ పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో ప్రశ్నించారు

ఇప్పటికైనా, ప్రజాతంత్ర శక్తుల ఆశయాల కనుగుణంగా మార్క్సిస్టుపార్టీ తన విధానాలు సరిదిద్దుకోవాలని శ్రీ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

సభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పల్లా రాంరెడ్డి అధ్యక్షత వహించారు

ఈ ఎన్నికలు కొంత గందరగోళాన్ని కల్గిస్తున్నట్లుగా వుంది అయితే ఈ గందరగోళం అందరిలో లేదు చదువురాని వారికన్నా చదువుకున్నవారిలో ఈ గందరగోళం పుష్కలంగా వుంది

గ్రామాలలో వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం, ఇతర ప్రజానీకం, "తమ దొంగలు" ఏ వైపున వున్నారో తెలుసుకొని దానికి వ్యతిరేకమైన వైపును ఎన్నుకొంటున్నారు.

తెలుగుదేశాన్ని చీల్చడానికి చదువుకొన్న "ప్రజలు" తన్నులాడుకొన్న సమయంలో చదువురాని పేదలు తమ వైఖరిని తమంతట తామే నిర్ణయించుకొన్నారు.

దొరలకు ఎదురువైపున వుండేది కష్టజీవుల పక్షమైన వైఖరి. అదే వారికి గీటురాయి. 'నేతి బీరకాయలో నెయ్యిమాదిరిగా ప్రజాస్వామ్య సంరక్షకులుగా చెప్పుకొనే వారిని కమ్యూనిస్టుపార్టీ కూడా అదే గీటురాయితో చూస్తుందని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రస్తుత ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల వైఖరిని వివరిస్తూ వెల్లడించారు.

భూసంస్కరణలకు వ్యతిరేకమైన రాజకీయపార్టీ రాజకీయ నాయకులు అభివృద్ధికర పార్టీ కాదు, అభివృద్ధికర వాది కాదు

వ్యావసాయక దేశమయిన మనదేశంలో అత్యధిక ప్రజానీకం జీవనోపాధి దీనిపై ఆధారపడి వుంది.

అట్లాంటప్పుడు వ్యవసాయ సంస్కరణలను వ్యతిరేకించేపార్టీ, వ్యక్తి పేద ప్రజల శ్రేయోభిలాషి ఎలా అవుతాడనిప్రశ్నించారు.

సంజీవరెడ్డి తన హయాంలో తీసుకవచ్చిన భూసంస్కరణల చట్టం గూర్చి వెల్లడిస్తూ, "ఏడడుగుల ఎత్తున గల వాడి తలను నరికివేయమన్నట్లు" (అంత ఎత్తు మనుషులు బహు అరుదు) గా వుందని అన్నారు.

అలాగే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి ప్రస్తావిస్తున్న మొరార్జీ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు బొంబాయిలో సాగించిన హత్యాకాండ మార్క్సిస్టుసోదరులు మరచిపోయారా? అని శ్రీ రాజశేఖర్ ప్రశ్నించారు.

దేశ ఆర్థిక స్వావలంబనకు పునాది అయిన ప్రభుత్వరంగాన్ని రద్దు చేయాలని అభిలాషగల నాయకులు, రాష్ట్రంలోగల అతి తక్కువ ప్రభుత్వరంగంలోగల ఫ్యాక్టరీలలో ఒకటి రాజమండ్రి పేపర్ మిల్లును కోటీశ్వరుడు సోమానికి నాటి ముఖ్యమంత్రిగా వున్న శ్రీ సంజీవరెడ్డి అప్పగించిన విషయము, ఆయనతో పాటే, ప్రతిపక్ష నాయకులుగా వున్న శ్రీ సుందరయ్య ఎందుకు దాట వేస్తున్నట్లు? అని అడిగారు. ఇవన్నీ జనతాపార్టీ రాజకీయ విధానాలని చెప్పారు.

1971 ఎన్నికల్లో అంతకు ముందు ఆమె చేసిన మంచి పనులను "నమ్మి" గరీబీ హఠావో నినాదానికి ప్రజలుఇందిరా గాంధీకి కుప్పలుగా ఓటు ఇచ్చారు.

ఆ తరువాత వచ్చిన ఎక్కువ మెజారిటీతో తల తిరిగి పోయింది. ఇచ్చిన వాగ్దానాలను మరచిపోయారని శ్రీ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీని నిశితంగా విమర్శించారు

బ్యాంకుల జాతీయకరణ జరిగినప్పటికి మెజారిటీవిధంతో పేదలకు రుణాలనుఇప్పించడము ఆచరణలో అతి కొద్దిమందికి మాత్రమే దక్కింది. భూసంస్కరణల చట్టము కాగితాలపైనే వుండిపోతుంది. అందుకు గాను కాంగ్రెసుకు పెరిగిన 'మదాన్ని' లెత్తిన నిరంకుశ పోకడలను అణగదొక్కడానికై సమయమాసన్నమైంది అన్నారు.

'విశాలాంధ్ర'పై ముఖ్యమంత్రి విసుర్లు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు బెదిరింపు ప్రకటనలను శ్రీ రాజశేఖర్ ప్రస్తావిస్తూ నిర్బంధ కుటుంబ నియంత్రణకు సంబంధించి ఒక పిల్లవాడి ఫోటోతోసహా వివరాలు ప్రకటించిన విశాలాంధ్ర పత్రికను ఎట్లాంటి విచారణ లేకుండానే మూసివేస్తామన్న శ్రీ వెంగళరావు లాంటి ముఖ్యమంత్రులను ఎనముందుగురించి విశాలాంధ్ర తన జీవిత కాలంలో చూచిందని వెల్లడించగానే హర్షధ్వానాలు మిన్నుముట్టాయి

పత్రిక ప్రకటించిన వార్తను విచారణ చేయడం ప్రభుత్వ లక్షణమై వుండాలి. కాని విచారణ చేయక ముందే పత్రికపై చర్య తీసుకుంటానని ప్రకటించడం వింతగావుందని అన్నారు. వెంగళరావుగారి కోర్టులో తీర్పు మొదలు విచారణ తర్వాత అన్నట్లుగా వుందని శ్రీ రాజశేఖర్ తెలియ చేశారు

కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా పార్లమెంటులో పేద ప్రజల వాణిని వినిపించి వాగ్దానాల అమలుకు చర్యలను గైకొనడానికి దోహదపడాలని శ్రీ రాజశేఖరరెడ్డి మిర్యాలగూడా నియోజకవర్గ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

దొడ్డా నర్సయ్య ప్రసంగం

అంతకుముందు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దొడ్డా నర్సయ్య ప్రసంగిస్తూ మిర్యాలగూడా నియోజక వర్గంలో తమకే బలమున్నదని మార్క్సిస్టు పార్టీ నాయకులు క్షీణిస్తున్న బలాన్ని కప్పిపుచ్చడానికై వాగాడంబర ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజల, కార్యకర్తలను మభ్య పెట్టచూస్తున్నారని విమర్శించారు

నేడు హుజూర్‌నగర్ తాలూకాలోను తుంగతుర్తి నకిరేకల్లు నియోజకవర్గాల లోని వందలాది మార్క్సిస్టు కార్యకర్తలు, సభ్యులు, అలాగే విప్లవ పార్టీ పేరుతోవున్న వందలాది కార్యకర్తలు భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు.

అలాగే చలకుర్తి నియోజక వర్గంలోని రెండు రెవిన్యూ ఫిర్కాలలో మార్క్సిస్టు పార్టీకి ఒక్క సభ్యుడుకూడా లేడు.

మొత్తం రామన్నపేట తాలూకాలో రెండు మూడు గ్రామాలకు మాత్రమే పరిమితమై వున్నారు. సూర్యాపేటతాలూకాలో వీరి నాయకత్వం అత్యధికభాగం అసంతృప్తితో ఇండ్ల వద్దకూర్చున్నారు. పంచాయతీ బోర్డులు కాంగ్రెసులో కలిసిపోయాయి.

ఈ వాస్తవాలను కప్పిపుచ్చడానికి గత ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ బలపరచిన విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండామార్క్సిస్టులు ఉపన్యాసాలను దంచడం ఆత్మద్రోహము తప్ప మరేమీ కాదని శ్రీ దొడ్డా నర్సయ్య విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కె రామచంద్రారెడ్డి, జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ రామకోటేశ్వరరావు తదితరులు కూడా ప్రసంగించారు

శ్రీ భద్రం విజయానికై గ్రామగ్రామాన కాలినడకన కొనసాగుతున్న ప్రచారం

(విశాలాంధ్ర విలేకరి)

చిన్నాపురం, మార్చి 11

విశాఖపట్నం పార్లమెంటరీ నియోజక వర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఎం.వి. భద్రం విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా యువజన సమాఖ్య నాయకులు శ్రీ దామోదర అప్పారావు నాయకత్వాన ఒక దళం కాలినడకన బయలుదేరి అనేక గ్రామాలలో ప్రచారం సాగిస్తున్నది

ఈ దళం చిన్నాపురం కోడుకొండ కుమిలపలస రెడ్డిపల్లి, పొట్నూరు పినవేమలి పెదవేమలి విజయరాంపురం, కానవారపల్లి కోడుకొండ పాలెం, నీలయ్యా పాలెం ధీనుపేంగి కుమరాం కొయ్యపేట, నసాపురం, మొకాసా కొత్తవలస, కొత్తకొత్తవలస చిల్లపాలెం తదితర గ్రామాల గుండా తిరిగి ప్రచారం చేస్తున్నది

చిన్నాపురంలో ఎన్నికల కార్యాలయాన్ని శ్రీదామోదర అప్పారావు ప్రారంభించారు చిన్నాపురంలోని యువజన సమాఖ్య కార్యకర్తలంతా ఎంతో ఉత్సాహంతో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దళానికి నాయకత్వం వహించిన వారిలో యింకా శ్రీ టి సోమరాజు, శ్రీ అల్లు బాబూరావు, శ్రీ పిట్ట అప్పలకొండ, శ్రీ మీసాల కృష్ణారావులు వున్నారు.

ఎయిరోడ్రోమ్ ప్రాంత పేదల విరాళం

విశాఖపట్నం ఎయిరోడ్రోమ్ ప్రాంతంలో నివసిస్తున్న పూరిపాకలవారు శ్రీ యం.వి. భద్రం విజయాన్ని కాంక్షిస్తూ రు. 58 శ్రీ వంకా సత్యనారాయణ విజయాన్ని కాంక్షిస్తూ రు. 58 విరాళాన్ని అందజేశారు. గతంలో ఆ ప్రాంతాలలోని పూరిపాకలను తొలగించేందుకు అధికార్లు ప్రయత్నించిన సందర్భంలో శ్రీ ఎం వి భద్రం, శ్రీ వంకా సత్యనారాయణలు కృషి చేసి వీరి పాకలను తీసివేయకుండా నిలిపారు.

తమ ప్రియతమ నాయకుల విజయాన్ని కాంక్షిస్తూ వారు పై విరాళం పంపారు.

శ్రీ దాసరి విజయానికై పెనుగంచిప్రోలులో బహిరంగ సభ

పెనుగంచిప్రోలు, మార్చి 11

విజయవాడ పార్లమెంటరీ నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ దాసరి నాగభూషణరావు విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 8 వ తేదీన పెనుగంచిప్రోలులో బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ మునిబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభలో 'కమ్యూనిజం' మాసపత్రిక సంపాదకులు శ్రీ ఈదుప్పుగంటి నాగేశ్వరరావు ప్రసంగించుతూ, పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడి వారి సమస్యలపై పోరాటం సలుపుతున్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించ వలసిన ఆవశ్యకతను తెలియజేశారు.

సభలో యింకా కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య, శ్రీ సి. హెచ్ నరసింహారావులు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాతంత్ర శక్తులు పార్లమెంటులో బలోపేతంగా వుండేందుకు శ్రీ దాసరి నాగభూషణరావును గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీ బోడెపూడి భాగవతార్ హరికథ చెప్పారు

అంతకు ముందు స్థానిక ఎన్నికల కార్యాలయాన్ని శ్రీ మోదుమూడి శ్రీహరిరావు ప్రారంభించారు. (వి.వి)

ఎగ్జిబిషన్ వద్ద ఎన్నికల కార్యాలయం

విజయవాడ మార్చి 11

విజయవాడ ఎగ్జిబిషన్ వద్ద కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించబడింది.

పట్టణ కమ్యూనిస్టుసమితికార్యవర్గ సభ్యులు శ్రీకొట్టారు వెంకటనారాయణ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సమితిసభ్యులు శ్రీవేమూరి నాగేశ్వరరావు ప్రసంగించారు. స్థానిక యువజన నాయకులు శ్రీ యన్. రవి స్వాగతం చెప్పారు.

గవర్నరుపేటలో అన్సారీ పార్కు వద్ద 26 27 వార్డుల ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. పట్టణ రిక్షా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బెల్లపు శ్రీరాములు కమ్యూనిస్టుపార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

డాక్టర్ సుదర్శనరావు సభకు అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అంకా గోవిందరాజులు కార్యవర్గ సభ్యులు శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ, స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిగటాపు కనకయ్యలు సభలో ప్రసంగించారు.

రెడ్డిగూడెం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల సభ

విస్సన్నపేట మార్చి 11

తిరువూరు తాలూకా రెడ్డిగూడెంలో శ్రీ దాసరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో కృష్ణాజిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ చలసాని జగన్నాధరావు మాట్లాడుతూ 1971 ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 'గరీబీ హటావో' నినాదంతో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీ గెలుపొంది, ప్రజలకిచ్చిన వాగ్దానాలను వమ్ము చేసిందని అన్నారు.

ప్రభుత్వంఅనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎప్పటికప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఎదుర్కొంటూనే వచ్చిందని పేదప్రజలకు అండగా నిలచి పోరాడుతూ వున్నదని తెలిపారు.

పేదప్రజల హక్కులకొరకు పోరాడే కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ దాసరి నాగభూషణరావునుఈ ఎన్నికల్లో అత్యధికఓట్లతోగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ పేదప్రజల పరిస్థితులను మెరుగు పరచుతామని, దారిద్ర్యాన్ని రూపుమాపుతామని గతఎన్నికల్లో వాగ్దానం చేసినకాంగ్రెస్, ఎన్నిక అనంతరం ఆ వాగ్దానాలను పక్కన పెట్టడం జరిగిందని అన్నారు.

భూమిలేని పేదలకు భూములు పంచుతామని, రైతులకు గిట్టుబాటుధర ఇస్తామని, పేదలకు దారిద్ర్యాన్ని లేకుండాచేస్తామని ఎన్నో వాగ్దానాలు చేశారు. ఈ పనులు చేయడానికి ఎవరు అడ్డు వచ్చారు? ప్రజలు ఇప్పుడు ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగాల్సి వుంది అని ఆయన అన్నారు.

20 అంశాల కార్యక్రమం తెచ్చారు. అది అమలు జరుగుతుందని ఆశించగా, దానిని వెనక్కునెట్టి సంజయ్ గాంధి 5 అంశాల కార్యక్రమం ముందుకు తెచ్చారు.

శ్రీసంజయ్‌గాంధీ కొత్తగూడెం వచ్చినప్పుడు లక్షల కొలది డబ్బు ఖర్చు పెట్టారు. ఛార్జీలు లేకుండా ప్రభుత్వ బస్సులు నడిపారు ఇది ప్రజాస్వామ్యమా? అత్యవసర పరిస్థితిని దుర్వినియోగం చేయడంకాదా అని మనం ప్రశ్నించాలి అని ఆయన అన్నారు.

భూసంస్కరణలు, ప్రభుత్వ రంగానికి అనుకూలంగా కాని శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ వాజ్‌పాయ్ శ్రీ సంజీవరెడ్డి తదితరులు జనతా పార్టీని ఏర్పాటు చేశారు. పచ్చి మితవాద. అభివృద్ధి నిరోధక ముఠా అయిన జనతా పార్టీని ఓడించాలని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు, తదితర అభివృద్ధి కాముకులకు ఓటు చేసి గెలిపించాలని శ్రీ దాసరి విజ్ఞప్తి చేశారు.

సభా ప్రారంభంలో తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎ జగన్నాధాచార్యులు సభ ప్రాధాన్యతను వివరించారు.

శ్రీ పొన్నగంటి అప్పారావు కూడా ప్రసంగించారు.

కందుకూరులో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల సభ

కందుకూరు మార్చి 11

ఒంగోలు నియోజకవర్గంలో కష్టజీవుల ప్రతినిధి కమ్యూనిస్టు అభ్యర్థి అయిన శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డికి ఘన విజయం చేకూర్చవలసిందిగా ఇటీవల ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో ప్రసంగిస్తూ పలువురు ప్రముఖులు విజ్ఞప్తి చేశారు

సభకు శ్రీ కల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు

బహిరంగసభాప్రారంభంలో వివిధవృత్తుల కార్మికులు, కొండెపి శాసనసభ్యులు శ్రీ దివి శంకరయ్య ద్వారా రు 216 లు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి అందజేశారు

సభలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పూల సుబ్బయ్య జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెసపల్లి శ్రీరాములు, శాసనసభ్యులు శ్రీ దివి శంకరయ్య తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కె పనదారెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్ వెంకయ్య ప్రసంగిస్తూ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యల్లమందారెడ్డికి ఘన విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు

సభానంతరం చిలకలూరిపేట ప్రజానాట్యమండలి వారు "ఎవరెన్ని చెప్పినా" నాటికను ప్రదర్శించారు.

చొప్పదండిలో బహిరంగసభ

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని చొప్పదండిలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బహిరంగసభ శ్రీ కె. మల్లారెడ్డి అధ్యక్షతన యిటీవల జరిగింది

సభలో రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి.హెచ్. వెంకటరామారావు ప్రసంగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రాజేశ్వరరావును గెలిపించవలసిందిగా కోరారు

ఈ ప్రాంతంలోని గ్రామాలలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి శ్రీ రాజేశ్వరరావు విజయానికి కృషి సల్పుతున్నారు.

చిన్నంపేటలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల కార్యాలయం

విజయవాడ పార్లమెంటరీ నియోజక వర్గం విస్సన్నపేట బ్లాకులోని చిన్నంపేట సెంటర్‌లో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించబడింది.

చిన్నంపేట చుట్టుపట్ల గ్రామాలలోని 5 వేల మంది ఓటర్లకు ఇది కేంద్రంగా వుంటుంది.

ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల పంథాను వివరిస్తున్నారు

భువనగిరి ప్రాంతంలో సైకిల్ దళ పర్యటన
25 గ్రామాలలో విస్తృత ప్రచారం

భువనగిరి, మార్చి 11

నల్గొండ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం విజయాన్నికాంక్షిస్తూ భువనగిరి తాలూకాలో విద్యార్థులు, యువజనులతోకూడిన ప్రచారకదళం 25 గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని సాగించింది

ఈ దళానికి రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాం నరసింహారావు, యువజన విద్యార్థినాయకులు శ్రీయుతులు విద్యాసాగర్. ఆనందాచారి, శ్రీ త్రిభువన్ సింగ్, రాజేష్‌కుమార్, కమర్‌దండే నాయకత్వం వహించారు.

ఈ దళం 4 వ తేదీ ఉదయం బయలుదేరి వివిధ గ్రామాలలో ప్రచారం చేసి రాత్రి 7 గంటలకు బొమ్మలరామారం చేరింది. ఆ రాత్రి ఈ గ్రామంలో శ్రీ రామిడి పెద్ద మాదిరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ రాం నర్సింహారావు శ్రీ చల్లా నర్సిరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ ధర్మభిక్షం విజయం చేకూర్చవలసిందిగా కోరారు.

మరునటిరోజు సైకిల్ యాత్రాదళం పలు గ్రామాలలో ప్రచారంచేస్తూ రాఘవాపురం, పోచంపల్లి గ్రామాలకు వచ్చినప్పుడు అక్కడ జరిగిన సభలలో శ్రీ జంగా ఎల్లయ్య ప్రసంగించారు.

ఆలేరుసమితిలో

ఆలేరుపంచాయతీసమితిలో 100మందితో కూడిన సైకిల్ దళం పలు గ్రామాలలో పర్యటించి శ్రీధర్మభిక్షంకు విజయంచేకూర్చవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ దళానికి శ్రీయుతులు కె వీరారెడ్డి జి. చంద్రారెడ్డి, ఆరుట్ల నారాయణరెడ్డి పి. రవీంద్రరెడ్డి ఆరుట్ల చిన వీరారెడ్డి, నాయకత్వం వహించారు.

అదేరోజున దుండుపట్ల సమీప గ్రామాలలో విద్యార్థి, యువకులు ట్రాక్టర్ పై పర్యటిస్తూ శ్రీ ధర్మభిక్షంను గెలిపించ వలసిందిగా ప్రజల్ని కోరారు.

ఈ దళం కానునగర్ చేరినసందర్భంగా గ్రామంలో జరిగిన బహిరంగసభకు శ్రీ కొపెగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. యువజన నాయకులు శ్రీ బి. రాంచంద్రయ్య ప్రసంగించారు.

శ్రీ వంకా గెలుపుకై వీవర్సు ఫెడరేషన్ నాయకుని విజ్ఞప్తి

నర్సాపురం మార్చి 10

నూలుధర అదుపుచేసే పని కేంద్ర ప్రభుత్వం అమలు జరపడంలేదు అదుపు చేసే పని కేంద్ర ప్రభుత్వానిది నూలు ధర అదుపు చెయ్యనిదే బట్టలు సరసమైన ధరలకు విడుదల కావడం, విదేశీ ఎగుమతి జరగదని అఖిల భారత వీవర్సు ఫెడరేషన్ నాయకులు శ్రీ పుత్సల సత్యనారాయణ ఇటీవల నర్సాపురంలో జరిగిన బహిరంగ సభలో తెలిపారు.

సభకు నర్సాపురం హ్యాండ్ లూమ్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీకె నాగేశ్వరరావు అధ్యక్షతవహించారు శ్రీ సత్యనారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నూలు ధర నిలకడగా లేనందున విదేశాలతో ఒప్పందం చేసికొన్న చేనేత బట్ట ఎగుమతి గిట్టుబాటుకాని దుస్థితికి గురైందన్నారు చేనేత పనివారల విషయంలోగాని నూలు ధరల విషయంగాని భారత కమ్యూనిస్టుపార్టీ నిర్దిష్టంగా కార్యక్రమం తీసికొని పోరాడింది.

ఇకముందుకూడా చేనేత పనివారల సమస్యలపై కృషి చేసేందుకుగాను ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీవంకా సత్యనారాయణను గెలిపించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

మొదటి శ్రీ గంగరాజు నాయకులను వేదిక పైకి ఆహ్వానించారు. (వి.వి)

పార్లమెంటులో ప్రజాతంత్ర శక్తుల పటిష్టతకై గిరిని గెలిపించండి

కొత్తగూడెం బహిరంగ సభలో

డా|| రాజ్‌బహద్దూర్‌గౌడ్ ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేకరి]

కొత్తగూడెం, మార్చి 10

ఆరవ లోక్‌సభకు జరుగబోయే ఎన్నికల్లో వామపక్ష, ప్రగతిశీల ప్రజాతంత్రశక్తులను అధికంగా గెలిపించాలని, మెజారిటీవున్నప్పటికీ సుస్థిరత సాధించలేని కాంగ్రెస్‌ను, సామ్రాజ్యవాదులకు దేశాన్ని తాకట్టు పెట్టాలని చూసే జనతాపార్టీని ఓడించవలసిందిగా అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి డా|| రాజబహద్దూర్ గౌడ్ ఈనెల 6వ తేదీన యిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు

స్థానిక రామచంద్రా హైస్కూలు గ్రౌండ్స్‌లో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ నల్లమల గిరిప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బహిరంగసభలో శ్రీ గౌడ్ ప్రసంగిస్తూ పై విజ్ఞప్తి చేశారు.

బహిరంగసభకు ముందుగా సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యాలయంనుండి 200 సైకిళ్ళు, 50 రిక్షాలతోసహా వేయిమందితో వూరేగింపుగా బయలుదేరి పోస్టాఫీసు, మిలుకాబజార్, అంబజార్ స్టేట్ బ్యాంకు మీదుగా సభాస్థలికి చేరుకున్నారు.

మరో వైపు యూనియన్ కార్యాలయం బస్తీకాలనుండి 30 సైకిళ్ళు రుద్రంపురం నుండి 20 సైకిళ్ళు, రామవరం నుండి 50 సైకిళ్ళు హనుమంతాపురంనుండి 30 సైకిళ్ళు, నాగారంనుండి 50 సైకిళ్ళు బాబు క్యాంపు నెం. 182 నుండ 40 సైకిళ్ళ యితర శాఖలనుండి సైకిళ్ళ పెద్ద ఎత్తున బయలుదేరి, "కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్!" "కంకి కొడవలి గుర్తుకే మనఓటు!" అంటూ నినాదాలు చేస్తూ సభాస్థలికి చేరుకున్నారు

కాలరీస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వంగా రాజేశ్వరరావు వక్తలను వేదిక పైకి ఆహ్వానించారు.

ముందుగా, దుండగుల దాడికి గురైన శ్రీ వాసాల కొమ్మాలమ్మ మృతికి సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సభ అధ్యక్షులు శ్రీ యం కొమరయ్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన మృతికి సంతాపసూచకంగా సభలో రెండునిముషాలు మౌనం పాటించారు.

శ్రీ గౌడ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పార్లమెంటులో రైతుల, కార్మికుల పేదల పక్షాన నిలబడి అనేక సమస్యలపై పోరాటం సాగిస్తున్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు విజయాన్ని చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ గిరిప్రసాద్ ప్రసంగం

ఖమ్మం నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ నల్లమల గిరిప్రసాదరావు ప్రసంగిస్తూ సుస్థిరత కావాలనికోరుతున్నకాంగ్రెసుపార్టీ గతంలో తమకు మెజారిటీ వున్నప్పటికీ అనేక రాష్ట్రాల్లోవచ్చిన ఆందోళనలను ఎదుర్కొనలేక పోయింది ఆయాసందర్భాల్లో కాంగ్రెస్‌పార్టీ ముక్కలు ముక్కలుగా చీలిపోయింది ప్రభుత్వం అనుసరించే విధానాలు, చేపట్టే కార్యక్రమాల పైన మాత్రమే సుస్థిరత ఆధారపడి వుంటుందని చెప్పారు శ్రీ మురార్జీ నాయకత్వాన అనేక మంది కాంగ్రెస్‌నుండి బయటకు వెళ్ళిన సందర్భంగా శ్రీమతి గాంధి నాయకత్వాన ప్రభుత్వం నిలిచేందుకు కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటునిచ్చింది. పార్టీ ఆందోళన ఫలితంగానే రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, తదితర అభ్యుదయకర చర్యలు ఆ దశలో చేపట్టటం జరిగిందన్నారు.

ఇటీవల అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన దుర్వినియోగాలు, వయోభేదం లేకుండా జరిగిన కుటుంబ నియంత్రణ తదితర అక్రమ చర్యలను ఆయన వివరించారు.

జనతా పార్టీ గతంలో గ్రాండ్ అలయన్సు పేరుతో ప్రజల ముందుకు వచ్చిన పార్టీయేనని ఆయన అన్నారు

శ్రీ ఎం కొమరయ్య ప్రసంగిస్తూ కొత్తగూడెం, పాల్వంచ పారిశ్రామిక కేంద్రాలలో అనేక వేలమంది కార్మికులు పని చేస్తున్నారు వారి బోనస్ హక్కు హరించబడింది నిర్బంధ డిపాజిట్ కొనసాగుతోంది. కలగూర గంపగా వున్న జనతాపార్టీ, పచ్చి అవకాశవాదంతో కూడుకున్న మార్క్సిస్టు పార్టీని, కార్మికులకు కర్షకులకు న్యాయం చేకూర్చలేని కాంగ్రెసు పార్టీలను ఓడించి ప్రజాతంత్ర శక్తులు బలోపేతం గావడానికి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు

ఇల్లెందులో

ఈనెల 10వ తేదీ రాత్రి8 30గంటలకు ఇల్లెందు పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. అచ్యుతన్ అధ్యక్షత వహించారు,

సభలో డా|| రాజబహదూర్‌గౌడ్, శ్రీమతి రాణిగౌడ్, [ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య అధ్యక్షురాలు], సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కొమరయ్యలు ప్రసంగించారు. తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. దానయ్య వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

సభకు ముందు సుమారు 500 మందితో ఊరేగింపు జరిగింది. ఊరేగింపు 51 పిట్టు వద్ద పూసపల్లి రొంపేడు ప్రజలను కలుపుకొని మార్గంలో 24 ఇంక్లైన్ ఏరియా, నెహ్రూనగర్, హరిజనబస్తీ వారితోకూడి సభాస్థలికి చేరుకుంది. మధ్యలో నెం 2 బస్తీ ఏరియా ఎన్నికల కార్యాలయాన్ని డా|| రాజబహదూర్‌గౌడ్ ప్రారంభించారు.

సభలో శ్రీ గిరిప్రసాదరావు, శ్రీ కె. అచ్యుతన్‌లుకూడా ప్రసంగించారు ముందుగా ప్రజానాట్యమండలి వారు విప్లవ గీతాలను పాడారు అనంతరం గోపాల్ దళం పల్నాటి యుద్ధం బుర్రకథ చెప్పారు.

సైకిల్ రాలీ

శ్రీ గిరిప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లెందు తాలూకా రొంపేడు గ్రామ యువకులు 20 మంది సైకిళ్ళపై మూడు రోజుల పాటు ప్రచారం సాగించారు. వీరు రొంపేడులో బయలుదేరి మామిడిగూడెం, వెంకటాపురం, కొమరారం, పోలారం, బోడు తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు.

ప్రతి గ్రామంలోను పార్టీతో ఎక్కువగా సంబంధంలేనివ్యక్తులుకూడా శ్రీగిరిప్రసాద్ సాయుధ పోరాట కాలం నుండి పేదప్రయోజనాలకు చేసిన సేవలను తెలుపుతూ తమ తోడ్పాటును ప్రకటించారు దళానికి శ్రీ తుమ్మల్ల సామేలు, శ్రీ ఏపె భద్రయ్య, శ్రీ పోషం సత్యం నాయకత్వం వహించారు

ఇల్లెందు నెం 2 బస్తీలో ఈనెల 5వ తేదీన యువజన సమాఖ్య జనరల్ బాడీ శ్రీ యస్. రాములు అధ్యక్షతన జరిగింది. శ్రీ గోపాలరావు శ్రీ కె. అచ్యుతన్‌లు ప్రసంగించారు. యువజన సమాఖ్య కార్యకర్తలు అడవులలోవున్న మేడిగుంట, మిట్టపల్లి, ఒంటి గుడిశ, కందాలపల్లి, కోయగూడెం, కొత్తపేట, గండంపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. శ్రీ టి. సామేలు, శ్రీ పి.లాజరస్‌లు నాయకత్వం వహించారు.

ఇల్లెందు తాలూకా హనుమంతులపాడు గ్రామంలో శ్రీ గిరిప్రసాదరావు విజయాన్ని కాంక్షిస్తూ నిర్ణయాలు తీసుకొనేందుకు కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ జరిగింది. శ్రీ కె. అచ్యుతన్, శ్రీ ఎ. సుధాకర్, శ్రీ బి, దానయ్యలు ప్రసంగించారు.

కమ్యూనిస్టుపార్టీలో చేరుటకు సంసిద్ధత

కొత్తగూడెం 24 ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన యువకులు 15 మంది కమ్యూనిస్టుపార్టీలో చేరుటకు తమ సంసిద్ధతను తెలిపి, శ్రీ గిరిప్రసాదరావువిజయానికికృషి చేస్తున్నారు.

వీరు గతంలో కాంగ్రెసు, దాని అనుబంధ సంస్థ అయిన ఐ యన్ టి యు సి లో పని చేస్తున్నారు. వీరు తమ పార్టీకి యూనియన్‌కు రాజీనామాచేసి గిరిప్రసాద్ విజయానికి కృషి చేస్తున్నారు.

వారి పేర్లు శ్రీయుతులు కె. సారయ్య, డి. రాజారాం, జి అబుకోని, యం. పద్మారావు, యన్. విలియం, ఇ. లింగయ్య, డి సుదర్శన్, జమీల్, కాపురాయ మల్లు ముత్యాల రామస్వామి, యం కొమరయ్య దాట్ల మల్లయ్య, ఎ సాయిప్రసాద్, పి. నారాయణ రాజయ్య.

దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు

శ్రీ చావన్

కొల్హాపూర్ మార్చి 11

రానున్న ఎన్నికలు భారత చరిత్రలో మైలురాయి లాంటివని వాటి ఫలితాలు దేశ భవిష్యత్తును నిర్ణయింపగలవని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ వై బి చావన్ తెలిపారు

నిన్న యిక్కడ ఎన్నికలసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షింపగలమని గొప్పలు చెపుతూ జనతా పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని ఆయన విమర్శించారు

హింసాయుత చర్యలకు పాల్పడి ప్రజాస్వామ్య సంస్థలను విచ్ఛిన్నం చేసిన వారు ప్రజాస్వామ్యాన్ని ఎలా రక్షించగలరని ఆయన ప్రశ్నించారు.

దేశ చరిత్రను పరిశీలించి సుస్థిరత్వం ఆవశ్యకతను గుర్తించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు పార్టీ మాత్రమే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని అన్నారు

చిలకలూరి పేట పురపాలిక

వేలం నోటీసు

చిలకలూరి పేట మునిసిపాలిటీకి చెందిన ఈ క్రింద చూపబడిన మునిసిపల్ షాపు రూములు ది 1-4-1977 నుండి మూడు సంవత్సరాలకాలం ... గాను ది 21-3-1977 మధ్యాహ్నం 4 00 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద కమీషనరు మరియు ప్రత్యేకాధికారిగారు గాని, లేక వారి అనుమతి పొందిన వారు గాని విడి విడిగా బహిరంగ వేలము వేయబడును వేలము షరతులు మరియు ఇతర విషయములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొన వచ్చును

1. కాను వెంకటరెడ్డి షాపు రూము నెం. 6
2. ప్రకాశం షాపు రూము నెం. 16

(సం) కె వెంకటేశ్వరరావు
కమీషనర్ మరియు ప్రత్యేకాధికారి.
పురపాలక సంఘము,
చిలకలూరిపేట.

[illegible] మున్సిపాలిటీ

వేలంపాట నోటీసు

[illegible] మున్సిపాలిటి చేసిన ప్రకారం ... షాపు రూములు ది 1 4 1977 తేది నుండి 31 3 1980 వరకు గుత్తకు ఇచ్చుటకు గాను 21 3 1977 న తేది ఉదయం 11 గంటలనుండి మున్సిపల్ ఆఫీసులో కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు గారిచే బహిరంగముగా పాటకు పెట్టబడును పాటలో పాల్గొన దలచినవారు పాట షరతులు ... ఆఫీసు పనిచేయు వేళలలో రు 2/- లు చెల్లించి నోటీసు కాపీని తీసుకొనవచ్చును. మరియు యీ క్రింద చూపిన ధరావత్తు ముందుగా మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను

ఒక్కొక్క షాపునకు రు. 100/- ధరావత్తు చెల్లించవలెను,

(సం.)ఎస్. రామమోహనరావు
బి ఎ.,
కమీషనర్ మరియు
స్పెషల్ ఆఫీసరు,
[illegible] మున్సిపాలిటీ
[illegible] 9 3.77.

రు. 10,000 ల విలువగల బహుమతులు గెలవండి! ఎంట్రీఫీజు లేదు,

సహాయంకొరకు మొత్తం మొదటి బహుమతి: మోటారు సైకిల్, లేక రు 3500/-. నగదు 2వ బహుమతి: (1) టేపు రికార్డర్ లేక రేడియో గ్రాం. 3వ కన్సొలేషన్ బహుమతి: రు 300 లేక ఎన్నుకున్న రు. 200/- విలువగల 3 బ్యాండ్ నేషనల్ ... ట్రాన్సిస్టర్స్ ... ప్రస్తుతం ... ఖాళీ గడులు పూరించండి. మీరేం చేయాలి: నమూనాలో విధంగా 16 గడులను ... 6 నుండి 21 (ఇరువది ఒకటి) వరకు గల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎటువైపు కూడినా మొత్తం 54 (ఏభై నాలుగు) వచ్చేటట్లు పూరించాలి. ఫలితాలు తరువాత గెలుపొందిన వారికి పోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలు చెల్లించుటకు తెలుపబడును ఎంట్రీలు హిందీలేక ఇంగ్లీషులోనే పంపాలి, ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపాలి. అన్నిటికంటే మాకు ముందుగా చేరిన ఎంట్రీకి రిస్టు వాచ్ ప్రత్యేక బహుమతి. చివరి ముగింపు తేది 28-3-77. IMPEX INDIA (VA-54)
Arjun Nagar, Yusaf Sarai, New Delhi - 110016.

50 గల నమూనా

5	20	17	8
15	10	11	14
12	13	16	9
18	7	6	19

శ్రీ ధర్మభిక్షం విజయానికి కృషి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మార్చి 10

నల్గొండ పట్టణంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షంకు మద్దతుగా ముసిం యువకులు గంగపుత్ర సంఘ యువకులు రెండు వందలమంది మంగళవారం పాదయాత్ర జరిపారు

అంతకుముందు యువకులు పలువురు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షానికి పూలమాలలువేసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

పేదల పెన్నిధి ధర్మభిక్షం విశ్వాసపాత్ర సేవకులు - ధర్మభిక్షం ధర్మభిక్షం గారికే మన ఓటు' కంకి కొడవలి గుర్తుకే మన ఓటు నినాదాలతో యువజనుల పాదయాత్ర రామ్‌గిరి బోయవాడ, పతేష్ బజారు మొదలగు కాలనీల గుండా పర్యటించి. గొల్లగూడెంలో రాత్రి బహిరంగసభ నిర్వహించారు.

ప్రదర్శనకు సయ్యద్ మొయినుద్దీన్ అహ్మద్ చందు సాహెబ్ గట్టి గొల్ల లింగయ్య. మొయినుద్దీన్ తదితరులు నాయకత్వం వహించారు

భువనగిరి తాలూకాలో ఎన్నికల నిధికి రు. 10వేలు

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి విజయానికై ఎన్నికల నిధికి భువనగిరి పట్టణ వర్తకులు, మధ్యతరగతి. పేద ప్రజానీకం రు 7వేలను సమర్పించారు.

నిధి సేకరణకై పట్టణ ప్రముఖులు శ్రీ ముత్యం ప్రకాశ్, అబ్దుల్ రహమాన్, జైన పుల్లయ్యలు నాయకత్వం వహించారు.

ఆలేరులో రు 2 వేలు, కొలనుపాకలో రు 500 రేణిగుంటలో రు 2 వేలు ఎన్నికల నిధికి సమర్పించారు.

ప్రదర్శనలు, బహిరంగసభలు

కానేగలు. గొల్లగూడెం. తుమ్మలపల్లి గ్రామాలలో వందలాది పేద ప్రజలు. కాంగ్రెస్ శ్రీ ధర్మభిక్షానికి మద్దతు ప్రకటిస్తూ ప్రదర్శనలు. బహిరంగసభలు జరిపారు.

అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె పకాపరెడ్డి నల్గొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం రామచంద్రారెడ్డి ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ అబ్దుల్ ఖాదర్‌లు సభల్లో ప్రసంగించారు.

కానేగలు బహిరంగసభకు 5 వేలు, గొల్లగూడెం సభకు 3 వేలు తుమ్మలపల్లి జాతరలో జరిగిన బహిరంగసభకు 3 వేల మంది హాజరయ్యారు

రాజధానిలో సభలు, ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 11

నల్గొండ నియోజకవర్గం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం విజయానికై చాదర్‌ఘాట్ మునిసిపల్ పార్కు నుండి ఎర్రజెండాలతో పెద్ద ప్రదర్శన జరిగింది.

కార్మికులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్న ప్రదర్శనలో "కమ్యూనిస్టుపార్టీకే మీ ఓటు", "వామపక్ష ప్రజాతంత్ర శక్తుల్ని పటిష్టం చేయండి" "ఖాళీ హటావో బిర్లా హటావో దేశ్ కో బచావో"

"ఖాకీ ఖాకీలను తరిమేయ్యండి దేశాన్ని రక్షించండి" అని నినదించారు. అజాంపూరా, మలక్‌పేటలగుండా సాగిన ప్రదర్శన ఎస్. బి. ఓ కాంపౌండ్లో ముగిసింది. అక్కడ బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె.ఎల్. మహేంద్ర,శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగించారు.

ఏ పార్టీకి మెజారిటీ రాదు

శ్రీ మహేంద్ర ప్రసంగిస్తూ: "ఇప్పుడు ఏ ఒక్క పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచలేదు. కాంగ్రెసుకుగాని జనతాపార్టీకిగాని సొంతంగా మెజారిటీ రాబోదు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు, ప్రగతిశీల ధోరణులకు కట్టుబడిన వ్యక్తులతో. మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచడమే దీనికి పరిష్కారమనీ, కమ్యూనిస్టుపార్టీ ఈ లక్ష్య సాధనకై కృషి చేస్తుందని చెప్పారు. శ్రీ ధర్మభిక్షానికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లో ప్రధాన మంత్రి ప్రాపు పొందిన అభివృద్ధి నిరోధక "కాకస్' చేసిన కృత్యాలను శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ వెల్లడించారు. గతంలో జరిగిన మంచి అంతా కాలరాసిన ఈ కాకస్ ప్రస్తుత 'ఇందిరా వ్యతిరేక పవనానికి" మార్గం సుగమం చేసిందన్నారు జనతాపార్టీ బాగోతాన్ని ఆయన విమర్శించారు. సంయుక్త మహారాష్ట్ర పోరాటాన్ని మొరార్జీ దేశాయ్ నిర్దాక్షిణ్యంగా అణిచి వేశారు 105మంది ప్రాణాలు బలిగొన్నారు. బ్యాంకు ఉద్యోగుల వ్యతిరేక చట్టాలు చేశారన్నారు జనతా ముసుగులో ఆర్. ఎస్, ఎస్ తనను దాచుకోలేకన్నారు

స్వాతంత్ర్య పోరాటంలోనూ తర్వాతా ప్రజల పక్షాన నిలిచిన ధర్మభిక్షానికే ఓటువేసి గెలిపించాలని శ్రీకృష్ణ కోరారు.

పలుచోట్ల సభలు

జిల్లా (చంచల్ గూడా, న్యూ మలక్‌పేటలలో జరిగిన ఎన్నికల సభల నుద్దేశించి శ్రీ మహేంద్ర,ప్రొఫెసర్ ఆలంఖుంద్ మీరి ప్రసంగించారు.

తడిసింగారంలో ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సభకు పంచాయతీ సమితి సభ్యుడు శ్రీ బుచ్చి రెడ్డి అధ్యక్షత వహించారు. అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం, శ్రీ అమలోక్ రామ్, శ్రీ వెంకటేష్‌లు ప్రసంగించారు.

కాడివల్లి (అంబర్‌పేట సర్కిల్) లో ఎన్నికల కార్యాలయం ప్రారంభం సందర్భంగా యువజన సభనుద్దేశించి యాదయ్య ప్రసంగించారు.

హయత్‌నగర్ వద్ద కుంటలూరు బహిరంగసభకు శ్రీ మల్లయ్య అధ్యక్షత వహించారు. నైజాం వ్యతిరేకపోరాటంలో ఆంధ్ర మహాసభ్యుడుగా పనిచేసిన మల్లయ్య జైలు శిక్ష అనుభవించారు నాగేశ్వరరావు, అమి లోకేశంలు ప్రసంగించారు

శ్రీ తమ్మారెడ్డి

(1వ పేజీ తరువాయి)

నిస్టుపార్టీ ఉపసంహరించుకుని కాంగ్రెసను బలపరిస్తే కమ్యూనిస్టుపార్టీని సంతోషంగా తిరిగి తమ ఆహ్వానంలోకి తీసుకుంటాం" అని కూడా చెప్పింది

మొత్తం 42 స్థానాలూ సంపాయించాలన్న పగటి కలలు కరిగిపోతున్నకొద్దీ ముఖ్యమంత్రికి మతి తప్పుతోందని ఆయన ప్రకటనలే సూచిస్తున్నాయి శ్రీ వెంగళరావు ఆయన పార్టీ ఎంతగా గజగజలాడి పోతున్నారో దీన్నిబట్టి తెలుస్తోంది.

కమ్యూనిస్టుపార్టీ పుట్టినప్పటి నుండీ కార్మికవర్గం, రైతాంగం, ఇతర పీడిత వర్గాలకు ఉద్యమాలలో నిర్వహించిన రాజకీయ పార్టీ అన్న విషయం చెప్పనవసరంలేదు. అది ఏటేటా బలం పుంజుకుంటోంది. పార్టీ ప్రగతిని ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా పార్టీ పెంచుకున్న ప్రబ్యాండమైన బలాన్ని చూసి బూర్జువా పార్టీలు బెంబేలెత్తి పోతున్నాయి. అందుకని కమ్యూనిస్టు పార్టీకి వెంగళరావు సంగతి అటుంచి ఎవరి అవ్వానం అక్కర్లేదు. వికారం వెంగళరావే "చిన్న బిడ్డగా" అవ్వానంలో వున్నారు అర్థం పట్టంలేని ప్రేలాపనలతో వృధా ప్రయాసాలు పడేకంటే ఆయన తన సొంత అహంకారం దక్కించుకుంటే మంచిది.

గర్విస్తున్నాం

ప్రతిరోజూ వందలాది మంది కాంగ్రెస్ వాదులూ, నాయకులూ సొంత పార్టీకి స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో, జనతాపార్టీలో చేరుతున్నారు విజయవాడలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "20 అంశాల కార్యక్రమాన్ని, రాజ్యాంగ సవరణలను నిన్న మొన్నటివరకూ కమ్యూనిస్టు పార్టీ బలపర్చిందని" అని అన్నారని తెలియవచ్చింది. 20 అంశాల కార్యక్రమాన్ని బలపరిచినందుకూ, దాన్ని చిత్తశుద్ధితో సత్వరం అమలుచేయడానికై పేద ప్రజలను సమీకరించినందుకూ మేం విచారించ నక్కరలేదు. ఆ సమయంలో అధికారంలో ఉన్న ఆయన పార్టీ, సొంత మనుషులూ, అధికారవర్గం ఆ పథకాన్ని భగ్నం చేస్తున్న సమయంలో మా సమీకరణ జరిగింది. మా ప్రచారం,మాపోరాటాలే గనక లేకపోతే ఆ కార్యక్రమం వెలుగు చూసేదికాదు. ఈ మాటలు చెప్పడానికి మేం గర్విస్తున్నాం.

మా భవిష్యత్తు గురించి మీా బెంగ వట్టి దండగ

తన రాజకీయ భవితవ్యం గురించి కమ్యూనిస్టుపార్టీ విశ్వాసంతో ఉంది. దీని గురించి వెంగళరావుగారు బెంగపడి పోతున్నట్లుంది. ఇతరుల భవితవ్యంగురించి బెడద పెట్టుకోక తన భవితవ్యం గురించి శ్రీ వెంగళరావు చూసుకుంటే మంచిది.

కమ్యూనిస్టు అభ్యర్థులను, ప్రగతిశీల ప్రజాతంత్ర భావాలుగల వారెక్కడ ఉన్నప్పటికీ వారిని ఈ కీలకమైన ఎన్నికల్లో పార్లమెంటుకు పంపాలని కమ్యూనిస్టుపార్టీ మొదటి నుండి ప్రజలను కోరుతోంది

రాజకీయ నిరక్షరాస్యత

ప్రజాస్వామ్య కాంగ్రెసును కమ్యూనిస్టు పార్టీ బలపరచినందుకు శ్రీ వెంగళరావు అభ్యంతరం చెపుతున్నారు. ప్రజాస్వామ్య కాంగ్రెసుకూ, జనతాపార్టీకి మధ్య తేడా ఆయనకు కనిపించడమే లేదు ఈ దేశంలో రెండు పార్టీల ప్రణాళికలు చదవ గలిగినంత అక్షరాస్యులైన వారెవ్వరికైనా ఈ తేడా సులభంగా అర్థమవుతుంది ఆ మేరకు రాజకీయ అజ్ఞానంచూసి మేం చింతించక చేసేదిలేదు.

పోలింగ్ తరుణంలో ముఖ్యమంత్రి కుతంత్రాన్ని ప్రజలు గమనించగలరని మాకు తెలుసు అభివృద్ధి నిరోధక అభ్యర్థులు ఏ ముసుగులో ఉన్నా సరే వారిని ఓడించాలని ఆంధ్రప్రదేశ్ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం. కమ్యూనిస్టు అభ్యర్థులనూ, ఆదిలాబాద్ సిద్ధిపేట నాగర్ కర్నూలుల్లో ప్రజాతంత్ర కాంగ్రెస్ అభ్యర్థులనూ మిగతా నియోజక వర్గాలలో ప్రజాతంత్ర భావాలుగల అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాం."

కందుకూరు తాలూకాలో బహిరంగసభలు

శ్రీ ఎల్లమందారెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ

కందుకూరు, మార్చి 11

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా పొన్నలూరు, రావులకొల్లు గ్రామాలలో ఈ నెల 9న బహిరంగ సభలు జరిగాయి

పొన్నలూరు సభకు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీదేవరపల్లి అంకిరెడ్డి అధ్యక్షత వహించారు

రావులకొల్లు సభకు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ పత్రయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి శ్రీరాములు జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ కె. పవనరెడ్డి కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డి శంకరయ్య తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య ప్రసంగించారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించవలసిన ఆవశ్యకతను వక్తలు వివరించారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ

స్టేట్ టీచర్స్ యూనియన్ హర్షం

హైదరాబాద్, మార్చి 10

టీచర్ల సమస్యలు త్వరలో పరిష్కరించబడతాయని ముఖ్యమంత్రి హామీఇవ్వడం పట్ల స్టేట్ టీచర్స్ యూనియన్ కార్యవర్గం హర్షం ప్రకటించింది

కొన్ని ముఖ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూనియన్ నాయకులు ఇటీవల మెమోరాండం సమర్పించినప్పుడు ముఖ్యమంత్రి పై హామీ ఇవ్వడం జరిగింది.

టీచర్లకు సంబంధించిన అనేక సమస్యలు వివిధ స్థాయిలో దీర్ఘకాలంగా పరిష్కారం గాకుండా పెండింగ్‌లో వుండటంచేత టీచర్లలో నిరాశా నిస్పృహలకు కారణమైందని ఇటీవల శ్రీ ఎ. శ్యామసుందరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం అభిప్రాయపడింది, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమావేశం ముఖ్యమంత్రిని కోరింది.

తమ సమస్యలు గనక మార్చి 31 లోపల పరిష్కారం కానిచో టీచర్లలో అశాంతి నిస్పృహలు ప్రబలి తమ సమస్యల పరిష్కారానికి ఇతర పద్ధతులను అనుసరించకుండా ఓర్మి వహించమని యూనియన్ వారికి చెప్పగలిగిన స్థితిలో వుండదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది

మార్కెట్ ధరలు

విజయవాడ, మార్చి 11

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 10-3-77 నాటి టోకు ధరలు (క్వింటాలొకు నంచి బస్తాలు, సన్నులు మినహా)

ధాన్యం		
	మసూరి -	అక్కుళ్ళు
విజయవాడ	100 00	85 00
బియ్యం		
విజయవాడ	165 00	140.00
అపరాలు		
	కందులు -	మినుములు
విజయవాడ	225 00	240 00
రాజమండ్రి	—	—
గుంటూరు	230 00	260.00
	పెసలు	శనగలు
విజయవాడ	190 00	165 00
రాజమండ్రి	—	—
గుంటూరు	185.00	155.00
వేరుశనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	970 00
నంద్యాల	405 00	960 00
బెల్లం		
	1వ రకం	2వ రకం
అనకాపల్లి	169 00	152 00
ధనియాలు		
విజయవాడ		530.00
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	363 00	339 00
కడప	403 00	332.00
మిర్చి		
	1వ రకం	2వ రకం
గుంటూరు	765 00	600.00
చింతపండు		
	1వ రకం	2వ రకం
విజయవాడ	390.00	300 00
కొబ్బరికాయలు		
	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	850 00	950 00
పాలకొల్లు	650.00	850 00
బంగారం-వెండి		
		10 గ్రాములు
బంగారం స్టాండర్డు		591 00
వెండి ప్లేట్ (కిలో)		1347.0

అప్పు లభించును

భవనముల థియేటర్లు, షాపుల రూములు మిల్లులు ఫ్యాక్టరీలు లిమిటెడ్ కంపెనీలు పెద్ద ఇండస్ట్రీలు మొదలగు వాని తనఖాపై సహేతుకమైన షరతులకు వ్యాపారాభివృద్ధికి రు 10 000 అంతకు మించిన మొత్తానికి ఋణములు లభించును ఇంగ్లీషులో వ్రాయండి :

Swastik Finance Corporation
292/302-Shanti Nivas
2nd Floor, V P Road
Prarthana Samaj
BOMBAY-400004
Phone : 381131.

విజయవాడ

యువతరానికి ప్రత్యేక ఆకర్షణలు

అంత్యాక్షరి పోటీలు మరియు ఇతర పోటీలందు యువతరం ఎంతో ఉత్సాహంగా పాల్గొనాలి.

విండ్ వాయిద్య పోటీలు

నాదస్వరం క్లారినెట్, ట్రంపెట్ మొదలైన ప్రాచీన ఆధునిక వాయిద్య పోటీలలో బ్యాండు మేళములను, సన్నాయి మేళములను చిలకలూరిపేట ప్రాంతాలలో ఎంతో మంది కృషి చేస్తున్నారు వారిని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడ్డాయి వీటితో పాటు ఇతర పోటీలు వున్నాయి.

వివరాలకు :
సాంస్కృతిక కార్యదర్శి

వేలాదిగా సభ్యులు
రు. 500 నుంచి రు 2,500 వరకు
గుజరాత్ సేవింగ్‌లో గెలుచుకున్నారు

మీరుకూడా మా బాలాజీ గ్రూప్‌లో చేరితే గెలవవచ్చు

స్కీము ఎలా పనిచేస్తుందో చూడండి

మీ పేరు బాలాజీ గ్రూపులో నమోదు చేసుకోండి మీరు చెయ్యవలసిన దంతా రు 23/- మొదటినెల, రు 19/- వంతున తదుపరి 21 నెలలు, 23వ నెల రు 10/- మాత్రం చెల్లించడం.

మా బహుమతులు
రు. 2,00,000, రు. 1,00,000,
రు. 50,000 ఇంకా 61,000
అంతకుమించిన ఇతర బహుమతులలో ఏదైనా

బహుమతులు గెలిచినవారిలో కొందరు

ఇంకా వివరాలకు, ఉచిత దరఖాస్తుఫారాలకు సంప్రదించండి లేదా వ్రాయండి

గుజరాత్ సేవింగ్స్
(ఎ పి.) విజయవాడ ప్రాంతం బ్రాంచీలు
★ మెయిన్. కోటవారిబిల్డింగ్స్, బీసెంట్‌రోడ్డు గాంధీనగర్, విజయవాడ-3. ఫోన్‌నెం 72152

బ్రాంచీలు :
★45-22-5, స్టేషన్‌రోడ్, విశాఖపట్నం-530004 ★ డాక్టర్ సుబేదార్స్ క్లినిక్ పైన గాంధీచౌక్, నిజామాబాద్ ★ 3-8-27, షాబజార్ మహబూబ్‌నగర్. ★ 1-6-51, మార్కెట్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, జగిత్యాల్, కరీంనగర్ జిల్లా ★ అనంత్ లాడ్జిబిల్డింగ్స్, హనుమకొండ చౌరాస్తా, వరంగల్ జిల్లా ★ గుజరాత్ సేవింగ్స్ (మేడపైన) పెంటా రామచంద్రరావు బిల్డింగ్, మెయిన్‌రోడ్, కాకినాడ (తూ.గో. జిల్లా).

ఏజన్సీలు : జయప్రద ఏజన్సీ, మెయిన్‌రోడ్, రాజమండ్రి.3. ★ మెసర్స్ దయాళ్ అండ్ కో., ఏలూరు. ★ మెసర్స్ చక్రవర్తి, ఆర్. టి. సి. బస్సుడిపో వెనక, ఖమ్మం. ★ భవాని ట్రేడర్స్, ట్రంకు రోడ్, నెల్లూరు. ★ గుజరాత్ సేవింగ్, శ్రీ వెంకటేశ్వరా లాడ్జి, ట్రంక్‌రోడ్, కడప. ★ గుజరాత్ సేవింగ్స్ కన్యకాపరమేశ్వరి గుడి ఎదుట, ఆజాద్ రోడ్, మచిలీపట్నం. ★ శ్రీ పి. వి. సుబ్బారావు, న్యూబిల్డింగ్స్, బాగలమర్రి కర్నూలుజిల్లా. ★ విరవిహార్ లాడ్జి కడప. ★ మెస్సర్స్ రవి ఏజన్సీస్, హోటల్ కిన్నెరఎదుట, ఖమ్మం. ★ శ్రీ కె వి. రామాచారి, తారగుడి టెంపుల్ వద్ద, భద్రాచలం, ఖమ్మం జిల్లా (ఏ.పి. ★ శ్రీ డి. వి. రమణ గోపాలపురం పోస్టు. కేరాఫ్ వై. రామచంద్రరావు మోహన్‌నగర్, మిర్యాలగూడ ★ శ్రీ ఏ. తవుడు కేరాఫ్ కో.ఆపరేటివ్ వీవర్స్ కాలనీ వలాస, శ్రీకాకుళం జిల్లా, ఎ. పి. ★ శ్రీ జి. వి. రామవులు పాలకొల్లు పోస్టు. ★ గుజరాత్ సేవింగ్స్, అంజుమన్ బిల్డింగ్, లాలాపేట గుంటూరు. ★ శ్రీ డి. వెంకటేశ్వరరావు, జి ఎస్. ఏజన్సీఆఫీసు, కంతరగుట్టపోస్టు గుంటూరుజిల్లా, ఎ.పి. ★ రంగా నరసయ్య, ఆర్.టి.సి. బస్‌స్టాండ్ మిర్యాలగూడ పోస్టు. ★ ఎం. ఏ. వహీద్. కేరాఫ్ ఎం. ఎ. గని, ఎడ్వయిజర్స్ మిర్యాలగూడ పి.ఓ. ★ మెస్సర్స్ గుజరాత్ ఏజన్సీస్, యం. కొండారెడ్డి కాలేజీరోడ్, ఆర్ టి.సి. బస్‌స్టాండు ఎదుట, అనంతపూర్. ★ మెస్సర్స్ సారధి ఎంటర్ ప్రైజెస్ సుభాష్‌రోడ్, అనంతపూర్. ★ పావర్ రేడియో, బ్రాహ్మణ వీధి, పత్తికొండ పోస్టు. ★ శ్రీ గద్దం తాతయ్య సన్ ఆఫ్ బోగేశ్వరరావు, లేళ్ళ పోస్టు భీమవరం తాలూకా. ★ శ్రీ వల్లూరి రామారావు జబ్బార్ క్యాంపు, సింధనూర్ తాలూకా రాయచూర్ జిల్లా. ★ శ్రీ పి. సాంబశివరెడ్డి, పాలూరు పోస్టు కడప జిల్లా. ★ శ్రీ జి.కాంతారావు, 4/142. 3వ రోడ్, అనంతపూర్ ★ శ్రీ వి సూర్యనారాయణమూర్తి, జీవితభీమా ఏజంటు, భీమవరం, పశ్చిమ గో. జిల్లా.

అండర్ ఏజంట్లు [1] బి. వాసుదేవరావు స్టేషన్‌రోడ్, అన్నపూర్ణ కేఫ్ వరంగల్ [2] కె ఆర్. ప్రసాదరావు సన్ఆఫ్ కె ఆర్. నాయుడు. మహబూబ్‌నగర్ [3] వి. వెంకటరెడ్డి మెట్టుగడ్డ. మహబూబ్‌నగర్ [4] కె నరసింహులు పండోల్ బీడీ ఏజంటు మెట్టుగడ్డ మహబూబ్‌నగర్

హెచ్.ఓ. 18, కల్బాదేవిరోడ్. బొంబాయి-400002.
టెలిఫోన్లు 310605 310533

ఇండియా అంతటా బ్రాంచిలు గలవు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ఆర్ & బి) డిపార్టుమెంట్

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, ఆర్ & బి, వరంగల్ సర్కిల్, హనుమకొండ-506001

టెండరు నోటీసు నెం. 55/76-77 ది. 19-2-1977

పేర్కొనబడిన రిజిస్టర్డు కంట్రాక్టర్ల సంస్థలనుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ & బి, వరంగల్ సర్కిల్, హనుమకొండకు క్రింద పేర్కొన్న తేదీలలో ఆయా వర్కులకై మధ్యాహ్నం 3-30 వరకూ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు ఆదినరోజునే సాయంత్రం 4 గంటలకు తెరవబడతాయి ఆమోదంపొందిన టెండర్‌దార్ల ప్రతినిధులను హాజరయ్యేందుకు అనుమతిస్తారు.

పనుల నెంబరు	పని పేరు	[illegible]	ధరావతు మొత్తం		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
			[illegible]	1% నగదు [illegible]							
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	వరంగల్ జిల్లా ఏటూరునాగారం రోడ్ బూర్గంపాడు వద్ద కె ఎమ్ 67 609లో చిన్న వంతెన నిర్మాణం (3వ పిలుపు)	[illegible]	3 300/.	2 200/-	ఇ.ఇ ఆర్ & బి డివిజన్ వరంగల్	12 నెలలు	104-50	15.3.77	21.3.77 మరియు 22.3.77	23 3 77	మూడవ తరగతి ఆ పైన
2	వరంగల్ జిల్లా ఏటూరునాగారం రోడ్ బూర్గంపాడు వద్ద కె.ఎమ్. 68.587లో చిన్న వంతెన నిర్మాణం (3వ పిలుపు)	[illegible]	7,500/	5 000/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3	వరంగల్ జిల్లా బూర్గంపాడు ఏటూరు నాగారంరోడ్‌లో 74.745కి.మీ. చిన్న వంతెననిర్మాణం.	[illegible]	4.125/-	2,750/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4	వరంగల్ జిల్లా బూర్గంపాడు ఏటూరు నాగారంరోడ్‌లో 78 842 కి.మీ. చిన్న వంతెన నిర్మాణం.	[illegible]	7 500/-	5,000/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5.	ఖమ్మం జిల్లా 30/0 కి. మీ. నుండి 38/0 వరకూ భద్రాచలం, పోలవరం రోడ్‌కు ప్రత్యేక మరమ్మతులు.	[illegible]	6,315/-	4,210/-	ఇ ఇ ఆర్ & బి. డివిజన్ భద్రాచలం	డిటో	52 50	డిటో	డిటో	డిటో	డిటో
6	ఖమ్మం జిల్లాలో 38/0 కి. మీ. నుండి 46/715 వరకూ భద్రాచలం, పోలవరం రోడ్‌కు ప్రత్యేక మరమ్మతులు	[illegible]	7,245/-	4,830/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

పై తెలిపిన విధంగా టెండర్ పత్రాలు, స్పెసిఫికేషన్స్, సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., ఆర్ & బి, వరంగల్ సర్కిల్, హన్మకొండ కార్యాలయంనుండి పనిచేసే ఏరోజునైనా పొందవచ్చును.

నోట్ :

1. టెండర్ పత్రాలఖరీదు ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, దానిశాఖల్లో ఈ క్రిందతెలిపిన హెడ్ ఆఫ్ ఎకౌంటు క్రింద డిపాజిట్ చేయాలి

Major Head : 882 Cash remittances and adjustements between officers rendering accounts the same-accountant general Accounts officer.
Minor Head : Public works Remittences (1) In favour of Executive Engineers : R & B : Division mentioned in column 6 of the notice and the Challan should acompany the application.

2 ధరావత్తు సొమ్ము ఈ క్రింద పేర్కొన్న హెడ్ ఆఫ్ ఎకౌంటు క్రింద చెల్లించవలెను.

Major Head : 843 Civil Deposits.
Minor Head : Revenue deposits (1) K. Deposits and advances (b) deposits not bearing interest. In favour of the Executive Engineers P. W. D : R & B. Division Mentioned in column 6 of the Notice.

3. రన్నింగ్ ఎకౌంటు బిల్లు నుండి ఎ ఎస్ డి అండ్ ఎస్. ఎస్. డి గా 7½ శాతం మినహా చేయబడును.
4. టెండర్లు పోస్టుద్వారా పంపించబడవు షెడ్యూలు స్వయంగా తీసుకోవాల్సి వుంటుంది.
5. టెండర్ షెడ్యూల ఖరీదు క్రింద చెల్లించిన మొత్తం ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి ఇవ్వబడదు. లేక ఇకముందు ఏ విధంగాను, ఇతర ఎకౌంటుకు అడ్జస్టు చేయబడదు
6. టెండర్ ఆమోదించే అధికారి ఎటువంటి కారణం తెలపకుండానే ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను నిరాకరించే అధికారం కలిగి వుంటారు.
7. టెండర్ దారుడు రేట్లను అక్షరాల్లోను అంకెలలోను వ్రాయాలి ప్రతి ఐటంకు మొత్తాన్ని కూడా తెలియచేయాలి.
8. పని పూర్తిచేసే లోపల తగిన ఆదాయపు పన్ను అధికారినుండి ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేట్స్ పొంది అందచేయాలి
9. రిజిష్టర్ అయిన కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్ పత్రాలు ఇవ్వబడతాయి రిజిష్టర్ అయినట్లు దాఖలా (రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ధృవపరచిన కాపీ)తో దరఖాస్తు చేయాలి
10. డిమాండ్ డ్రాఫ్టు లేక చెలానా జతపరచని దరఖాస్తును పరిశీలించడం జరగదు.

పి వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజనీరు ఆర్ అండ్ బి.,
వరంగల్ సర్కిల్, హన్మకొండ

DIPR/Spl 15/77

ఎన్నికల తర్వాత నాయకత్వ ఎన్నిక లాంఛనాలు

ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి ముఖర్జీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10

ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నూతన నాయకుడిని ఎన్నుకునే లాంఛనాన్ని పూర్తి చేస్తుందని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూరబి ముఖర్జీ ప్రకటించారు.

అయితే శ్రీమతి ఇందిరా గాంధీయే నాయకురాలిగా ఆ నాయకత్వ కొనసాగింపుగానే వుంటుందని శ్రీమతి ముఖర్జీ అన్నారు.

ఎన్నికలు జరగక ముందే కాంగ్రెసు పార్లమెంటరీ నూతన నాయకుని పేరు కాంగ్రెసు అధ్యక్షులు ఎలా ప్రకటించగలరని ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులు వేసిన ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి పూరబి ముఖర్జీ పై విషయాన్ని తెలియజేశారు.

"కాంగ్రెసు పార్టీకి, ప్రభుత్వానికి శ్రీమతి ఇందిరా గాంధీ తిరుగులేని నాయకురాలు అనేది ఇప్పటికే రుజువైనది. ప్రపంచంలో గౌరవ ప్రతిష్ఠలున్న నాయకురాలు" అని శ్రీమతి పూరబి ముఖర్జీ పేర్కొన్నారు.

విలేకరుల గోష్ఠిలో పాల్గొన్న మరో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ ఆర్ అంతులే మాట్లాడుతూ నెహ్రూ కాలంలో లాంఛనప్రాయంగానే అయినప్పటికీ ఎన్నికల తర్వాత కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వం ఎన్నికలు నిర్వహించామన్నారు.

జనతా లేక ప్రజాస్వామ్య కాంగ్రెస్ పేరు చెప్పుకునే ప్రతిపక్ష నాయకులు ఎవరినీ నాయకుడిగా వుండే ఒక్కరినైనా కూడా ప్రకటించలేక పోయారని శ్రీమతి ముఖర్జీ చెప్పారు.

ప్రజాస్వామ్యంలో ముందుగానే తమ భవిష్యత్తు నాయకుని పేరు ఓటర్లకు చెప్పటం మంచి సాంప్రదాయం కాదని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అనుసరించే అనేక దేశాలలో ఇదే పద్ధతి సాగుతున్నదన్నారు.

జనతాపార్టీగా ఏర్పడినప్పటికీ భాగస్వామ్య పార్టీలు ఇప్పటికీ ప్రత్యేక కార్యాలయాలు, పతాకాలు కలిగి వున్నాయని అలాగే ఎన్నికల తర్వాత అధికారాన్ని పంచుకునేందుకు ప్రత్యేక ఒప్పందం కూడా వున్నదని పేర్కొన్నారు.

శ్రీమతి ముఖర్జీ మరో ప్రశ్నకు సమాధానంగా కాంగ్రెసు అధ్యక్షుని పాత్రను గురించి వివరణ ఇచ్చారు.

"కేవలం పార్లమెంటరీ స్థాయికి కాంగ్రెసు అధ్యక్షుని దిగజార్చటం [illegible] వుండజాలదు" అన్నారు.

పార్టీ పార్లమెంటరీ మంత్రివర్గంతోపాటు కాంగ్రెస్ అధ్యక్షునికి అత్యున్నత స్థానం వున్నది. ప్రతి దశలో సంప్రదింపుల్లో కాంగ్రెసు అధ్యక్షుని పాత్ర [illegible] సంప్రదిస్తుంది. అలాగే కాంగ్రెసు అధ్యక్షులు ప్రధానిని సంప్రదిస్తారు. శ్రీమతి ఇందిరాగాంధీవంటి ప్రజాస్వామ్యవాది మంత్రివర్గ సహచరులను, పార్టీ సహచరులను పార్లమెంటరీ సభ్యులను [illegible] కూడా సంప్రదిస్తారు అని శ్రీమతి ముఖర్జీ వివరించారు.

ఈ సందర్భంగా చేసిన ప్రకటన దృష్ట్యా అంతేకాక ఎన్నికలతో కూడా యువజన [illegible] డి. యం. కె, అకాలీ, మార్క్సిస్టు [illegible] పొత్తు కొనసాగుతుందా అని ప్రశ్నించగా అది ప్రజల సమాధానమిస్తారు అని ఆయన పైవిధంగా అన్నారు.

జనతాపార్టీ అధికారానికి వస్తే డి యం. కె వేరుగా చెప్పినట్లుగా ఆ రాష్ట్ర అవ పక్షాలు ప్రతిపక్ష విధానాలను [illegible] ప్రజల సమస్యలను అధికారంలో దూరం అయిన విధానానికి జనతా పార్టీ కట్టుబడివుందని ఆయన అన్నారు.

కర్నాటకలో కాంగ్రెస్‌కు రాజీనామాలు

బెంగుళూరు, మార్చి 10

కర్నాటక శాసనసభలో కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ కె. యం. రుద్రప్ప, మరో ఆరుగురు మాజీ కాంగ్రెసు శాసన సభ్యులు నేడు కాంగ్రెసుకు రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ కె మంజప్ప నేడిక్కడ ప్రకటించారు.

వీరితోపాటు మైసూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీలో కన్నడ శాఖాధిపతి ప్రొఫెసర్ శ్రీ జావరి గౌడ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసులో యీరోజు చేరిన వారిలో కర్నాటక అన్నా డి యం. కె అధ్యక్షులు శ్రీ జె. యం. వెంకట్రామ్, దక్షిణకనరా డి సి. సి. కార్యదర్శి శ్రీ జోసెఫ్ అదాన్హా, చిక్‌మగలూరు డి. సి. సి. కార్యదర్శి శ్రీ చెన్న బసప్ప, చిక్‌బల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ పెళ్లప్ప వున్నారు.

కాంగ్రెస్ ఓటమి దేశానికి హానికరం

శ్రీ బారువా ప్రసంగం

గౌహతి, మార్చి 10

వచ్చేవారం జరుగనున్న లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావటం జరగకపోతే దేశంలో సమగ్రత విచ్ఛిన్నమవుతుందని, ఫలితంగా విదేశీ జోక్యం కలిగించే ప్రమాదముందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న హెచ్చరించారు.

త్రిపుర, నౌగాంగ్, శిబ్సాగర్ జిల్లాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగిస్తూ దేశ సమగ్రత భద్రతలను కాపాడ గలిగిన జాతీయపార్టీ కాంగ్రెస్ మాత్రమే నన్నారు.

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజంకు కాంగ్రెస్ కట్టుబడి వుందని అన్ని వర్గాల ప్రజలకు లాభం కల్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సామాజిక ఆర్థిక కార్యక్రమాలను అమలు జరిపిందన్నారు.

స్వాతంత్ర్యానంతరం విదేశీ దాడుల సందర్భంలో మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు నిర్వహించిన పాత్రను కొనియాడుతూ దేశ భద్రత సమగ్రతలకోసం ప్రాణత్యాగం చేసిన మైనారిటీ వర్గాలకు చెందిన వారికి ఆయన జోహార్లర్పించారు.

విభిన్న సిద్ధాంతాలు, కార్యక్రమాలుగల పార్టీల కూటమి జనతాపార్టీ అని, కేంద్రంలో జనతా పార్టీ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదన్నారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం

పాట్నా, మార్చి 10

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్, జనతా పార్టీ లలో దేనికీ పూర్తి మెజారిటీ రావటంలేదని కాంగ్రెస్, జనతాపార్టీల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడ గలదని తాను భావించటం లేదని ఆచార్య జె. బి. కృపలానీ నేడిక్కడ చెప్పారు.

"హిట్ ది ప్రెస్" కార్యక్రమములో పాల్గొంటూ జనతాపార్టీ అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి పదవికి జనతాపార్టీలో పోటీ చాలా తక్కువగా వుంటుందని తాను భావించటం లేదన్నారు.

ఎన్నికల అనంతరం జనతాపార్టీ రాష్ట్రాల్లో కూడా లాంఛనంగా విలీనం కావటంతో "మిశ్రమ ప్రభుత్వం" ఏర్పడదు అంటూ ఆ పార్టీలన్నీ కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం తప్పేమీ కాదు అన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా

జైపూర్, మార్చి 10

రద్దయిన లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పన్నాలాల్ బారుపాల్ ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరారు.

బికనీర్ శ్రీ గంగానగర్ జిల్లాల నుండి దాదాపు 500 మంది కాంగ్రెస్ ప్రముఖ కార్యకర్తలు కూడా పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

డి. ఎం. కె. ఎన్నికల పొత్తు

కరుణానిధి వివరణ

తిరుచిరాపల్లి, మార్చి 10

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి అందువల్ల తమ పార్టీ ఎన్నికల పొత్తు విషయం రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూడా అలాగే కొనసాగించాలని నిర్ణయించిన డి. ఎం. కె. అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడిక్కడ అన్నారు.

తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికలకూ పొత్తు వుంటుందని ప్రతి ఎన్నికలకూ వర్తిస్తుందని ఆయన అన్నారు.

మీర్ ఖాసిం హెచ్చరిక

అవకాశవాద జనతాపార్టీని ఓడించక పోతే దేశంలో సెక్యులరిజం దెబ్బతింటుం దని, సెక్యులరిజం విచ్ఛిన్నమయితే ప్రజాస్వామ్యం నాశనమౌతుందని కేంద్ర మంత్రి సయ్యద్ మీర్ ఖాసిం నిన్న యిక్కడ చెప్పారు.

ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆర్ యస్ యస్ తిరిగి పని చేయటానికి అనుమతిస్తే దేశ సమగ్రత ప్రమాదంలో పడుతుందని ఆయన అన్నారు.

శైదీ ప్రకటన

కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగేంది మైనారిటీల అభ్యున్నతికి పనిచేసేది కాంగ్రెసు పార్టీ ఒక్కటేనని అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కల్నల్ బి హెచ్ శైదీ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ముస్లింలు, హరిజనులు యితర బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచాలని ఆయన అన్నారు.

లలిత్ భాసిన్ ఖండన

స్వాతంత్ర్యానంతరం న్యాయవాదులు ఏమీ సాధించలేదని ఒకటి పెంపొందిందని ఫలితంగా ఒక పద్ధతి ప్రకారం ప్రధాన మంత్రి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి అవకాశం కలుగుతుందని శ్రీ శాంతిభూషణ్ చేసినట్లు చెప్పబడుతున్నవార్త యువజన కాంగ్రెసు న్యాయవిభాగం అధ్యక్షుడు శ్రీ లలిత్ భాసిన్ ఖండించారు.

పేదవర్గాలకు న్యాయవాదులు న్యాయ సహాయం అత్యవసర పరిస్థితి ప్రకటించాల్సిన పరిస్థితులను కారణాలను [illegible] గత 19 నెలల కాలంలో దేశం సాధించిన విజయాలు కూడా న్యాయవాదుల వలనే నని ఆయన అన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మె వాయిదా

హైదరాబాదు, మార్చి 10

ఈ నెల 12 న త్రైపాక్షిక సమావేశం 13 న ఎన్నికలు నిర్వహించిన సమావేశం జరుగనున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ బోర్డు ఉద్యోగులు నేటి నుండి తలపెట్టిన సమ్మెను వాయిదా వేసినట్లు రాష్ట్ర విద్యుత్ బోర్డు తెలంగాణా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ సింగ్ వెల్లడించారు.

చర్చలు విఫలమయినట్లయితే 42 వేల మంది ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారని ఆయన నేడి క్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం ఈ నెల 12 న త్రైపాక్షిక సమావేశం, ఈ నెల 13 న లేబర్ కమీషనర్ ఎన్నికలు నిర్వహించిన సమావేశాన్ని ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.

చర్చలు విఫలమయినట్లయితే విద్యుత్ ఉద్యోగుల ఆందోళన వల్ల కలిగే యిబ్బందుల నివారణకు జోక్యం చేసుకోవాలని ఆయన ముఖ్యమంత్రికి కూడా విజ్ఞప్తి చేశారు.

కరువు భత్యం విలీనం చేసిన వేతన స్కేళ్ళను సవరించి అమలు జరపాలని, యస్. యు. ఎల్. వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగుల పర్మినెంట్ ప్రత్యేకత చేయాలని, ప్రధాన కార్యాలయాలు, క్షేత్ర సిబ్బంది మధ్యవున్న వ్యత్యాసాన్ని తొలగించాలని, లోయర్ డివిజన్ క్లర్కుల ఉద్యోగాలను పెంచాలని విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

టెలిఫోన్ల ద్వారా ఎన్నికల ఫలితాలు

న్యూఢిల్లీ, మార్చి 10

85 పట్టణాలలో టెలిఫోన్‌ల ద్వారా ఎన్నికల ఫలితాల సమాచారాన్ని తెలిపేం దుకు కేంద్ర తపాలా శాఖ ఏర్పాట్లు చేస్తుంది.

ఎన్నికల ఫలితాలు మొదట టెలిప్రింటర్ ద్వారా న్యూఢిల్లీకి తెలియ చేయబడతాయి. అక్కడ నుండి వాటిని బొంబాయి, మద్రాసు, కలకత్తా, లక్నోలకు, 85 పట్టణాలకు తెలియజేస్తారు. అక్కడి నుండి మరో 75 పట్టణాలకు కూడా ఆ ఫలితాలను తెలుపుతారు.

మార్చి 20 సాయంత్రం 5 గంటల నుండి ప్రజలు టెలిఫోన్ల ద్వారా ఎన్నికల ఫలితాలను తెలుసుకోవచ్చు. ఎన్నికల సందర్భంగా ట్రంకాల్స్ ఎక్కువ అవుతాయి కనుక ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులవంటి ఎన్నికల పనిలో నిమగ్నమైన అధికారులు "ప్రాధాన్యత ట్రంక్ కాల్స్" బుక్ చేయడానికి అనుమతిస్తారు. అలాగే వారు పంపే టెలిగ్రాములకు కూడా ప్రాధాన్యత యిస్తారు.

హత్య కేసులో 5గురు పోలీసు అధికారుల అరెస్టు

చండీగఢ్ మార్చి 10

పోలీసు నిర్బంధంలో ఒక వ్యక్తి మరణించిన ఘటనకు పురస్కరించుకుని జహంగీర్‌పూరా పోలీసు స్టేషనుకు చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసరుతో సహా 5 గురు పోలీసు అధికారులను అరెస్టు చేశారు.

ఫరీద్‌కోటకు పోలీసు స్టేషన్ ఎదిరిలో గల మోగా నుండి దాదాపు 8 కిలోమీటర్ల దూరంలో గల ఒక కాలువ నుండి ఆ వ్యక్తి మృత దేహాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఆ వ్యక్తి నానకి గ్రామానికి చెందిన గురుచరణ్‌సింగ్ అని గుర్తించినట్లు నేడు యిక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఫరీద్‌కోట సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి సి డోగ్రా అక్కడికక్కడే దర్యాప్తు జరిపే నిమిత్తం హుటాహుటిన జహంగీర్‌పూరాకు బయలుదేరి వెళ్లారు.

సెషన్సు జడ్జిగా ప్రకటించబడిన తన సోదరునికి సంబంధించి దర్యాప్తు జరిపే నిమిత్తం పోలీసులు మృతి చెందిన వ్యక్తిని పిలిపించారని, ఆ వ్యక్తి పోలీసు అధికారులమధ్య కొంత ఘర్షణ జరిగిందని, ఈ సందర్భంగా గురుచరణ్‌సింగ్ మరణించినట్లు తెలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

అప్పుడు పోలీసు అధికారులు ఆయన బంధువులకు తెలుపకుండానే రాత్రికి రాత్రే మృత దేహాన్ని తరలించినట్లు పేర్కొనబడింది.

హత్యా నేరం క్రింద ఈ కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

నిందితులు 5 గురిని గత సాయంత్రం మేజిస్ట్రేట్ ముందుహాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండుకు పంపడం జరిగింది.

బస్సు-ట్రక్కు ఢీ: 14 మంది మృతి

పూనా, మార్చి 10

నేటి మధ్యాహ్నం పూనా, బెంగుళూరు జాతీయ రహదారిపై గల షిర్వాల్ సమీపంలో రాష్ట్ర రవాణా బస్సు, ఒక ట్రక్కు ఢీకొన్న ఫలితంగా 14 మంది మృతి చెందారు. మరో 25 మందికి గాయాలు తగిలాయి.

10 మంది అక్కడికక్కడే మృతిచెందా రని, మిగిలిన నలుగురిని ఆస్పత్రికి తీసు కెళుతుండగా దారిలో మార్గమధ్యంలో మరణించారని యిక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. ఆస్పత్రిలో చేర్చిన 12 మందిలో 4 గురి పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు తెలుస్తున్నది.

మరణించిన వారిలో కొంత మంది బాలురు, డ్రైవర్లు వున్నారు.

"ఎన్నికల తర్వాత పత్రికల వ్యవహారం చూస్తాను"

గన్నవరం సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు బెదిరింపులు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 10

కొన్ని పత్రికలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, మార్చి 16 వ తేదీ తర్వాత వాటి "సంగతి చూస్తాను" అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గన్నవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

నేటి మధ్యాహ్నం గన్నవరంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మార్క్సిస్టు పార్టీని, జనతాపార్టీని ఆయన తీవ్రంగా విమర్శించారు.

జనవరిలో ఏర్పడిన జనతాపార్టీ మార్చి చివరకు కనిపించదని చెప్పారు. పేరు మార్చినా 1971 లో ఆ పార్టీకి పట్టినగతే యిప్పుడు కూడా పడుతుందన్నారు.

తమ పార్టీ అభివృద్ధిని శాంతియుతంగా సాధిస్తున్నదన్నారు. రష్యా, చైనాలలో రక్తపాతంద్వారా మార్పులు జరిగాయన్నారు.

సభకు రాష్ట్రవర్తక విభాగం శ్రీ కె. ఎల్. యన్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మాగంటి అంకినీడు, విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు, పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కోట్నీ సాంబశివరావు ప్రభృతులు ప్రసంగించారు.

విద్రోహం లేకపోతే 42 సీట్లు

కాంగ్రెసుపార్టీలో విద్రోహం లేకపోతే రాష్ట్రంలో 42 సీట్లలోనూ కాంగ్రెసు విజయం సాధించగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆంధ్రరత్నభవన్‌లో కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

విజయవాడ సీటులో కాంగ్రెసుకు విజయావకాశాలు పుష్కలంగా వున్నాయన్నారు. ఎవరెవరి క్రింద ఎవరు పనిచేస్తున్నారన్నది ప్రధానం కాదని, చిన్న, చిన్న అభిప్రాయభేదాలున్నా వదలిపెట్టి అందరూ చేయిచేయి కలిపి పని చేయాలని కోరారు.

హరిజనులు, యితర బలహీనవర్గాలవారు కాంగ్రెసును బలపరుస్తున్నారని ఎవరికి ఓటు వేయాలో వారికి మనం బోధిస్తున్నామని అన్నారు.

వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా

ఎత్తిపోతల పథకాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజయవాడలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఎన్నికల కోసం యీ విధంగా ఉత్తుత్తి వాగ్దానాలు చేస్తున్నట్లు ప్రతిపక్షాల విమర్శ యిది కొందరు చెప్పినా తాను భయపడ లేదని, "పెద్ద" కుటుంబం నుండి వచ్చిన తనకు ఆ విషయం బాగా తెలుసునన్నారు. శాసనసభ్యులు శ్రీ ఎం. భాస్కరరావు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను చదివి వినిపించారు. గుణదలకు త్వరలో జరుగనున్న మంజూరు వివరించారు.

శ్రీ వెంగళరావు తమ ప్రసంగాన్ని కొన సాగిస్తూ జనతా, మార్క్సిస్టు పార్టీలను విమర్శించారు. బీహారులో హింసాయుత ఆందోళన, గుజరాత్‌లో ఆందోళన జరిపిన వారితో కూడిన జనతాపార్టీ ప్రజాస్వామ్యం గురించి చెప్పటంలో అర్థంలేదన్నారు. ఈ పార్టీతో మార్క్సిస్టుపార్టీ పొత్తు పెట్టుకుని ఎతరాటలకు చేరుకున్నదన్నారు.

కేరళలో మంత్రివర్గంలో చేరుతామని శ్రీ మొరార్జీ ప్రకటిస్తుండగా, కేంద్ర ప్రభుత్వంలో చేరమని శ్రీ సుందరయ్య ప్రకటిస్తున్నారన్నారు. ఆ పార్టీపట్ల అభిమానం కోల్పోయిన అభ్యుదయవాదులు పెక్కు మంది పేదలు కాంగ్రెసుకు ఓటు వేయటానికి ముందుకు వచ్చారన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, సరైన విధానాన్ని అవలంబించటంలేదని ఆయన ఆరోపించారు.

ఇప్పటికైనా మార్చుకోవాలని ఆయన "సలహా" యిచ్చారు.

కుటుంబనియంత్రణ అమలు తీరు

డెహ్రాడూన్, మార్చి 10

ప్రస్తుతం కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్న తీరును ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ విమర్శించారు.

గత రాత్రి యిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో ప్రభుత్వం వైఫల్యమే పెద్ద కుటుంబాలుండడానికి కారణమనిఆయనఅన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపు, చేతి వస్తువుల అభివృద్ధి యితర ఉపాధి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యక్రమాలను చేపట్టినట్లయితే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రజల ఆర్థిక స్తోమతు పెరిగితే చిన్న కుటుంబాలపట్ల వారికి ఆసక్తి కలుగుతుందని ఆయన అన్నారు.

అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తను, యితర నాయకులు కాంగ్రెస్ నుండి వైదొలగలేదని, నాయకులు తమ బాధ్యతను మరిచిపోకుండా చూడటానికే తాము కృతనిశ్చయంతో వున్నామని శ్రీ బహుగుణ చెప్పారు.

మద్రాసు, మార్చి 10

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు నిరాహార దీక్షను పూనుకున్న 8 మందిని నేడు అరెస్టు చేశారు.

కిషన్ చందర్ సంతాప సభ

విజయవాడ, మార్చి 10

విఖ్యాత అభ్యుదయ రచయిత కిషన్ చందర్ మృతికి సంతాప సూచకంగా విజయవాడ అరసం ఆధ్వర్యాన విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేడపై నిన్న సాయంత్రం సభ జరిగింది.

ప్రముఖ కథా రచయిత "దిద్ది" సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు. "కిషన్ చందర్‌ది అరాధారణమైన శైలి అని, ఆయన ఏ రకమైన అలంకారాలూ, హంగులూ లేకుండా మామూలుభాషలో ఎవా ఇంగాదాయకం చెప్పెనందువల్లఆయనరచనలుచదువుతుంటే ఓ మంచి డాక్యుమెంటరీ చూస్తున్నట్లుంటుం దని, "విడుగురు లోఫర్లు" చదివి ముగ్ధుణ్ణయ్యానని పెద్దిభొట్ల అన్నారు.

కిషన్‌చందర్ నవల "జంగ్లీ", "ఏడుగురు లోఫర్లు" అనువదించిన రామా రాజేశ్వరరావు మాట్లాడుతూ, కిషన్‌చందర్ కమిటెడ్ మార్క్సిస్టు అని, ఆయన రచనల్లో శ్రామికవర్గ పక్షపాతం ప్రతిబింబిస్తుందనీ, "అయినప్పటికీ 'గాలిబ్ వారసుడు' అనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదనీ" అన్నారు.

అభ్యుదయ సాహిత్యాకాశం నుంచి రాలిన ఓ ఉజ్జ్వల తార కిషన్‌చందర్ అని అభివర్ణిస్తూ ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కిషన్ చందర్‌తో వ్యక్తిగత పరిచయం కలిగిన శ్రీ తుమ్మల వెంకట్రామయ్య మాట్లాడుతూ "కిషన్ చందర్ సెక్యులరిజాన్ని కోరుతూ కులతత్వానికి వ్యతిరేకంగా రచనలు చేశారని" అన్నారు.

ఆయన స్నేహితులతో ఎంతో సరదాగా, ఆత్మీయంగా మాట్లాడుతారని చెపుతూ తనకు గల పరిచయాన్ని వివరించారు.

అభ్యుదయ రచయితల సంఘం ఒక "పిల్లర్"ను కోల్పోయిందన్నారు.

కిషన్ మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియ జేశారు.

కవి శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ "ఆయన అధోగతి పాలయిన జీవితాలనూ, గొప్ప ధనవంతుల జీవితాలనూ ఒక్కచోటే చూసింది మనసుల్ని కదిలించి, మనసుగుండెల్ని కరిగిస్తారని, 'జంగ్లీ'లో ఉదాత్తమైన ప్రేమను, అదే సందర్భంలో క్రమయొక్క గొప్పతనాన్ని కళాత్మకంగా చెప్పే ఆయన శైలి అనితర సాధ్యమని" అన్నారు.

ఆ రచయిత మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ సభ రెండునిముషాలు మౌనం పాటించింది.

సహకార బ్యాంక ఉద్యోగుల ఆందోళన

తెనాలి మార్చి 10

గుంటూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ నిరంకుశ చర్యలకు నిరసనగా బ్యాంకు ఉద్యోగులు నిన్న ఇక్కడ ప్రధాన కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనలో సహకార బ్యాంకుఉద్యోగులతోపాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు, యితర, ఉద్యోగ, కార్మిక, సంఘాలు పాల్గొన్నాయి. ప్రదర్శన అనంతరం బ్యాంకు ముందు జరిగిన బహిరంగ సభకు గుంటూరు బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ పిచ్చేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సభలో గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చిట్టినేని ప్రసంగిస్తూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న యిబ్బందులను, బ్యాంకు డబ్బు వినియోగంలో జరుగుతున్న దుబారాను వివరించారు.

సభలో తెనాలి బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ ఆర్ కోటేశ్వరరావు, అధ్యక్షులు శ్రీ యస్ పరశురామశర్మ, కోశాధికారి శ్రీ రాఘవరావు, సహాయ కార్యదర్శి శ్రీ శ్రీరామమూర్తి, సెంట్రల్‌బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ ఉప కార్యదర్శి శ్రీ లక్కరాజు, ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ ఆర్ ఆంజనేయులు ప్రసంగిస్తూ, సిబ్బంది న్యాయమైన హక్కులను గుర్తించాలని, సంప్రదింపుల సమస్య పరిష్కారానికి పాలకవర్గం ముందుకు రావాలని కోరారు ఉద్యోగుల ఆందోళనకు ప్రజలు తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ బుచ్చిరామయ్య వందనసమర్పణతో సభ ముగిసింది.

బ్యాంకు నిధుల దుబారాను అరికట్టాలని, బ్యాంకు యంత్రాంగాన్ని స్వప్రయోజనాలకు ఉపయోగించు కోరాదని, అక్రమ బదిలీలను నిలుపు చేయాలని. యూనియన్ ఆఫీస్ బేరర్లను యథా స్థానంలో వుంచాలని, అక్రమ బర్తరఫ్‌లను సస్పెన్షన్‌లను రద్దు చేయాలని, ఛార్జిషీటులను ఉపసంహరించు కోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆదేశానుసారం రెండవ దశ ఆందోళనను చేపట్టాలని ఉద్యోగులు నిర్ణయించుకున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రేలుడులో ఏడుగురు మృతి

బెంగుళూరు, మార్చి 10

గత మంగళవారం యిక్కడి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ప్రేలుడు సంభవించిన కారణంగా 7 గురు మరణించారు.

కొందకర్ పై ఆరోపణల ఉపసంహరణ

ఢాకా మార్చి 10

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షులు కొందకర్ ముస్తాక్ అహ్మద్‌పై గల అవినీతి ఆరోపణలు, అధికార యంత్రాంగ దుర్వినియోగం ఆరోపణలు రుజువు కాలేదని ప్రత్యేక సైనిక కోర్టు నేడు ప్రకటించింది.

ఈ కేసులో మరో నిందితుడైన మౌలానా మొయినుద్దీన్ కూడా దోషికాదని కోర్టు పేర్కొని ఆయన్ని వదిలివేసింది.

కందుకూరు కాలేజి స్నాతకోత్సవం

కందుకూరు, మార్చి 10

ప్రకాశంజిల్లా కందుకూరు టి ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల డిగ్రీ ప్రదానోత్సవాన్ని, మరి స్నాతకోత్సవాన్ని నాగార్జున విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ వి. బాలయ్య ఈ నెల 2 వ తేదీన ప్రారంభించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ఫిలిప్స్ దేవదాస్ అధ్యక్షత వహించారు.

20 మందికి డిగ్రీ సర్టిఫికెట్లను, కళాశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

అంతకుముందు ప్రిన్సిపాల్ కళాశాల వార్షిక నివేదికను ప్రవేశ పెట్టారు. బి కాం (3 వ సం) విద్యార్థి శ్రీ మాల్యాద్రి ఉత్తమ విద్యార్థి బహుమతిని పొందారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ బి వెంకటరత్నం ముఖ్య అతిథిని పరిచయం చేశారు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్ కె గౌస్‌బాషా వందన సమర్పణ చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

కళాశాలలో సాంస్కృతిక ఉత్సవాలను ప్రముఖ కథ, నాటిక, సినిమా స్క్రిప్టు రచయిత శ్రీ ఆదివిష్ణు ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ ఫిలిప్స్ దేవదాస్ అధ్యక్షత వహించారు.

నాటికలు, ఏకపాత్ర అభినయాల్లో గెలు పొందిన వారికి శ్రీ ఆదివిష్ణు బహుమతులు అందజేశారు.

లెక్చరర్ శ్రీ కె. సుబ్బారావు స్వాగతం పలికారు.

శ్రీ జి. భాను వందన సమర్పణ చేశారు.

శ్రీ కిషన్ చందర్ మృతికి సంతాపం

రాజమండ్రి, మార్చి 11

సామాన్య ప్రజల బాధలను, గాథలను సాహిత్యంలో ఆవిష్కరింపజేసిన ప్రగతిశీల భావాలవైపు పాఠకులను మళ్ళించిన విధంగా అత్యుత్తమంగా రచనలు సాగించిన సుప్రసిద్ధ అభ్యుదయ రచయిత శ్రీ కిషన్‌చందర్ మృతి అభ్యుదయ సాహిత్యానికి, అభ్యుదయ ఉద్యమానికి తీరనిలోటు అని వారి మృతికి ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితలసంఘం రాజమండ్రిశాఖ తరఫున అధ్యక్షులు శ్రీ కన్నగంటుల మల్లికార్జునరావు, కార్యదర్శి శ్రీ వడాల రామారావు, సహాయ కార్యదర్శి శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని తెలిపారు.

రాష్ట్రంలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం

హైదరాబాద్, మార్చి 10

మార్చి 16 న జరుగనున్న లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఈ నెల 14 వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగియనున్నది.

ఎన్నికల ప్రచారం ముగింపుకు యింకా నాలుగు రోజులు మాత్రమే వ్యవధి వుంది. రాష్ట్రంలో యిప్పటికే వివిధ పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. అన్ని నియోజకవర్గాలలో ఎన్నికల వాతావరణం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. పట్టణాలు, గ్రామాలు తోరణాలు, పోస్టర్లతో కళ కళ లాడుతున్నాయి. బహిరంగసభలు, గ్రూప్ మీటింగులతో పాటు తమ పార్టీల ఎన్నికల లక్ష్యాలను, విధానాలను వివరిస్తూ మైకులు బిగించిన ప్రచార వాహనాలు ఓటర్ల చెవులను హోరెత్తిస్తున్నాయి.

అన్ని రాజకీయ పార్టీల అగ్రనాయకులు యిప్పటికే రాష్ట్రంలో పర్యటించారు. కాంగ్రెస్ తరఫున శ్రీమతి ఇందిరాగాంధీ, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, ప్రజాస్వామ్య కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్, జనతా పార్టీ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్, మొరార్జీదేశాయ్‌లు రాష్ట్రంలో పర్యటించి తమ వైఖరిని, విధానాలను వివరిస్తూ అనేక బహిరంగ సభలలో ప్రసంగించారు. మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య దాదాపు ఎన్నికలు ప్రకటించి నప్పటినుండి రాష్ట్రంలోనే వున్నారు.

రాష్ట్రంలోని మొత్తం 2 కోట్ల 74 లక్షల మంది ఓటర్లు 42 స్థానాలకు తమ ప్రతినిధుల నెన్నుకొనేందుకు ఈ నెల 16 న ఓటు చేయబోతున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీ మొత్తం 42 స్థానాలకు, భారత కమ్యూనిస్టుపార్టీ 10 స్థానాలకు, జనతా పార్టీ 31 స్థానాలకు, జనతా పార్టీతో పొత్తు పెట్టుకున్న మార్క్సిస్టుపార్టీ 6 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. అరుగురు ప్రజాస్వామ్య కాంగ్రెసు అభ్యర్థులు కూడా జనతాపార్టీ చిహ్నంతోనే పోటీ చేస్తున్నారు.

ఐదు స్థానాలలో ముఖాముఖి పోటీ 13 స్థానాలలో త్రిముఖ పోటీ, 13 స్థానాలలో చతుర్ముఖ పోటీ, 11 స్థానాలలో బహుముఖ పోటీ జరుగనున్నది.

ఓట్ల లెక్కింపు ఈ నెల 20వ తేదీ ఉదయం ప్రారంభ మవుతుంది 20వ తేదీ సాయంత్రం నుండి ఫలితాలు వెలువడటం ప్రారంభ మవుతాయి.

1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్ ప్రకారం పోలింగ్ పూర్తవ డానికి 48 గంటలు ముందు ప్రచార కార్యక్రమాలు నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నేడొక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ సాయంత్రం 5 గంటల అనంతరం ఏ వ్యక్తి బహిరంగ సభ జరపటం గానీ, హాజరవటం గానీ చేయరాదు. ఈ నిబంధనలను వుల్లంఘించిన వారికి రు. 20,50 జరిమానా విధించ వచ్చు.

కల్లు, సారా దుకాణాల మూసివేత

గుంటూరులో ఈనెల 15, 16 తేదీలలో

గుంటూరు, మార్చి 10

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు కాపాడటానికి వీలుగా మార్చి 15, 16 తేదీలలో కల్లు అంగళ్ళు, సారా షాపులు మూసివేయబడతాయని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్ సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియ చేశారు

ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రకటన

తాటి, ఈత, కొబ్బరి చెట్ల యజమానులు ఆ చెట్లనుండి కల్లు తీయుటకు అంగీకరిం చనివారు, తమ చెట్లను అద్దెకివ్వమని, తెలియచేస్తూ ఏప్రిల్ 30 లోగా అందుకొరకు ప్రత్యేకించిన పత్రాలు పూర్తిచేసి పంపాలనీ, లేనిచో ఆ చెట్ల యజమానులు అద్దెకిస్తున్నట్లు పరిగణించి కల్లు తీయుటకు లైసెన్సులు ఇవ్వబడునని గుంటూరు ఎక్సైజు సూపరింటెండెంట్ తెలిపారు.

ఎన్నికల డ్యూటీ అధికార్ల ఓటు హక్కు

విజయవాడ, మార్చి 10

ఎన్నికల డ్యూటీ అధికార్లు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లుగానీ, పోస్టల్ బాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యన్. జి. ఓ. అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ కార్యదర్శి శ్రీ కె శ్రీమన్నారాయణమూర్తి ఒక ప్రకటనలో కోరారు

ప్రభుత్వ సిబ్బందికి ఇదే తగిన అవకాశం [illegible] వినియోగించు [illegible] కోరారు.

ప్రతిపక్ష పార్టీలచే నిందారోపణల ప్రచారం

ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీ ఆరోపణ

చండీగఢ్, మార్చి 10

ప్రతిపక్షపార్టీలు నిందారోపణలు చేస్తూ అభూత కల్పనలు, అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నేడు ఆరోపించారు

చండీగఢ్ నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జగన్నాథ కౌశల్ కు మద్దతుగా జరిగిన సభలో శ్రీమతి గాంధి ప్రసంగించారు పదునైన, అసభ్యమైన భాషను ఉపయోగించే అలవాటు తనకు లేదని శ్రీమతి గాంధీ చెప్పారు

కాంగ్రెసుపార్టీ ఎల్లప్పుడు దేశంయొక్క ఐక్యత గురించి మాట్లాడుతుండగా ప్రతిపక్షాలు కేవలం ప్రతిపక్ష పార్టీలలో ఐక్యత గురించే మాట్లాడుతున్నాయని అన్నారు

విదేశాలనుండి దేశం లోపల నుండి వచ్చే ప్రమాదాలను ఎదుర్కొనేందుకు, వత్తిడిలు తట్టుకొనేందుకు కేంద్రంలో బలమైన సుస్థిర ప్రభుత్వం వుండటం అవసరమన్నారు.

పొరుగు దేశాలలో ఎన్నికలను ప్రస్తావిస్తూ అక్కడ ప్రజలు బలమైన ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేశారని చెప్పారు ఒక విధంగా ఇది హర్షణీయమైన పరిణామమే ఎందుకంటే అక్కడ స్థిరత్వం ఏర్పడేందుకు ఇది దోహదం చేస్తుంది

అయితే 1000 సంవత్సరముల పాటు యుద్ధం చేస్తామని గతంలో చేసిన ప్రకటనల దృష్ట్యా భారత దేశానికి ఏమవుతుందో ఎవరూ చెప్పలేరు. విదేశీ సవాలును బలమైన కేంద్ర ప్రభుత్వం మాత్రమే ఎదుర్కొన గలదు అని అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ యీరోజు పంజాబ్, హిమాచలప్రదేశ్‌లలో అనేక ఎన్నికల సభల్లో ప్రసంగించారు

అత్యవసర పరిస్థితి కాలంలో దేశం సాధించిన పురోగతిని ఎవరూ నిరాకరించ లేరని చెప్పారు. దొంగరవాణా కారులపై ఆంక్షల ఫలితంగా రు. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని శ్రీమతి గాంధి చెప్పారు.

దేశ ఐక్యతను బలహీనపరిచేందుకేఅకాలీదళ్ ఎదారాలుతోడ్పడతాయని విమర్శించారు, పంజాబ్‌లో శ్రీ జైల్‌సింగ్ ప్రభుత్వం చేసిన కృషిని అభినందించారు.

హిమాచల్ ప్రదేశ్‌లో

చండీగఢ్ పర్యటన ముగించుకొని ప్రధాన మంత్రి హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు

హిమాచల్ ప్రదేశ్‌లోని పాలంపూర్ బహిరంగసభలో మాట్లాడుతూ ఎటువంటి సవాల్‌నైనా ఎదుర్కొనగలశక్తి సామర్థ్యం యీ నాడు భారత దేశానికి వున్నది అని చెప్పారు

సామాజిక ఆర్థిక కార్యక్రమాల ద్వారా దారిద్ర్యాన్ని నిర్మూలించే దిశలో దేశం పురోగమిస్తున్నదన్నారు

ప్రకాశం డివిజన్ తపాలా ఉద్యోగుల ఎన్నికలు

ఒంగోలు, మార్చి 11

అఖిల భారత తపాలా ఉద్యోగుల మూడవ తరగతి యూనియన్ వార్షిక సమావేశం ప్రకాశం డివిజనల్ బ్రాంచి ఒంగోలులో ఈనెల 6 వ తేదీ సాయంత్రము 5 గంటలకు శ్రీ సి హెచ్ నాగేశ్వరరావు అధ్యక్షత జరిగింది సమావేశానికి ప్రకాశం డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ యస్. భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు. సర్కిల్ సెక్రటరీ శ్రీ పి రామమూర్తి పర్యవేక్షించారు. నూతన సంవత్సరానికి శ్రీ సి హెచ్. నాగేశ్వరరావు అధ్యక్షులు గాను శ్రీ షేక్ ఖాసింవలీ డివిజనల్ సెక్రెటరీగాను శ్రీ టి ఆంజనేయులు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఈ సమావేశంలో కేంద్రప్రభుత్వం యిచ్చిన సెలవులకు బదులు జీతము యివ్వాలని 14 సం॥ సర్వీసు కలిగియున్న వారికి ఎల్. ఎస్ జి. ప్రమోషను యివ్వవలెనని సి.డి. ఎ. ను అమలు చేయవలెనని తీర్మానించారు.

శ్రీ కరవది వెంకటేశ్వర్లు, (అడ్వకేట్) శ్రీ కొంపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, (అడ్వకేటు), శ్రీ డా॥ ఎ యస్ ఆర్ నాయక్, శ్రీ డి రాఘవరావులు ఉపన్యసించారు శ్రీ షేక్ ఖాసింవలి (డివిజనల్ సెక్రటరీ) వందన సమర్పణతో సభ ముగిసింది.

కాంగ్రెస్ అభ్యర్థికి ముస్లింల మద్దతు

కాకినాడ నియోజకవర్గంలో

కాకినాడ, మార్చి 11

కాకినాడ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పట్టణ ముస్లింల సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి గౌస్ మొహిద్దీన్ బాషా అధ్యక్షత వహించారు. శ్రీ అహ్మద్ అలి స్వాగతం పలికారు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సంజీవరావును సమావేశంలో శ్రీ యస్ కె మొహిద్దీన్ పరిచయం చేశారు

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది

కాకినాడలో ఇళ్ళపన్ను పెంపుపై ముఖ్యమంత్రికి మెమొరాండం

కాకినాడ మున్సిపాలిటీ ఇండ్ల పన్నును ఎవరీతంగా పెంపు చేయటంతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న యిబ్బందులను తెలుపుతూ శాసన మండలి సభ్యులు శ్రీమతి వై. సావిత్రిదేవి తదితరులు ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు.

ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకొన గలనని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

కూనవరం పంచాయితీలో పన్నులు పూర్తిగా వసూలు

ఖమ్మం, మార్చి 11

ఖమ్మం జిల్లా కూనవరం పంచాయితీలో 1976–77 సంవత్సరానికి పన్నులు నూటికి నూరు పాళ్ళు వసూలు చేయ బడ్డాయి.

ఫిబ్రవరి మాసాంతం నాటికే ఈ వసూళ్లు పూర్తిగా జరిగాయి

క్రీడావని

కందుకూరు టి. కె ఆర్. కళాశాల క్రీడోత్సవం

కందుకూరు, మార్చి 11

ప్రకాశంజిల్లా కందుకూరు టి. కె ఆర్. ప్రభుత్వ కళాశాల క్రీడోత్సవాలు ఫిబ్రవరి 28వ జరిగాయి కందుకూరు డి. ఎస్ పి శ్రీ పి సంజీవరాయుడు వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఫిలిప్స్ దేవదాస్ అధ్యక్షత వహించారు [illegible] శ్రీ సంజీవరాయుడు బహుమతులు పంచి పెట్టారు

శ్రీ పి ఆర్వాది (బి కాం (ప్రథమ) బాలుర ఛాంపియన్ [illegible] [illegible] [illegible] ఎంపిక [illegible] [illegible] చేశారు

ప్రజాప్రయోజనాలకై నిరంతరం పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెలిపించండి

అత్తిలి, ఖమ్మం, దేవరకొండలలో జరిగిన గొప్ప బహిరంగ సభల్లో రాజేశ్వరరావు ఉద్బోధ

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, మార్చి 10

ప్రస్తుతం జరుగుతున్న కీలకమైన లోక్ సభ ఎన్నికలలో వామపక్ష, ప్రజాస్వామిక శక్తులు బలపడాల్సిన ఆవశ్యకత ఉందని అందువల్ల ప్రజా ప్రయోజనాలకై ఎటు వైపునుండి దాడి జరిగినా ఎదిరించి నిర్భయంగా పోరాడేందుకు కమ్యూనిస్టు అభ్యర్థుల్ని గెలిపించాలని అత్తిలి, ఖమ్మం దేవరకొండలలో జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగసభలలో ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఉద్బోధించారు.

అత్తిలిలో 7 వ తేదీ జరిగిన గొప్ప బహిరంగ సభకు శ్రీ కలిదిండి భీమరాజు అధ్యక్షత వహించారు. నర్సాపురం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వంకా సత్యనారాయణ, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు కూడా ప్రసంగించారు.

ఖమ్మంలో 8 వ తేదీన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ అభ్యర్థి శ్రీ నల్లమల గిరిప్రసాదరావు శాసనసభ్యులు శ్రీ రజబ్ అలీ, కార్మిక నాయకులు శ్రీ ఎం. కొమరయ్య కూడా ప్రసంగించారు

ఖమ్మం నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎన్. గిరిప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం పెవిలియన్ (గ్రౌండ్స్)లో దాదాపు 20 వేలమందితో పెద్ద బహిరంగసభ జరిగింది.

నల్గొండ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మభిక్షం గెలుపును ఆకాంక్షిస్తూ దాదాపు 10 వేల మందితో 9 వ తేదీన దేవరకొండలో బహిరంగ సభ జరిగింది అంతకు ముందు వేలాది మంది స్త్రీ పురుషులు ఊరేగింపులో పాల్గొన్నారు

ప్రస్తుతం నిర్మాణంలో వున్న పార్టీ కార్యాలయం "ప్రజా భవన్" ఆవరణలో జరిగిన సభకు శ్రీ ఎల్లా పర్వతరెడ్డి అధ్యక్షత వహించారు.

గత 30 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గుత్త పెట్టుబడి దారులు రైతాంగాన్ని సామాన్య ప్రజలను దోపిడీ చేసి వందల వేల కోట్ల రూపాయలకు తమ ఆస్తులను పెంచుకున్నారని శ్రీ రాజేశ్వరరావు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

ఇందిరాగాంధి పేదరికం పోగొడతానని చెప్పి ఏవో కొన్ని చట్టాలు ప్రవేశపెడితే కాంగ్రెసులోని పెద్ద భూస్వాములు రాష్ట్ర మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి వంటి వారు అన్నిరాష్ట్రాలలోనూ వందలాదిఎకరాలను ఆక్రమించుకున్నారని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు

భూస్వాములకు భయపడి శ్రీమతి గాంధీ కార్యక్రమాలు అమలుజరపడంలేదు. అయితే ఆమె వుంటే అమలు జరిగినా కాకపోయినా ఈ [illegible] వుంటుందనీ, జనతాపార్టీ వస్తే తమ భూములకు యింకే భయం వుండదనే వుద్దేశ్యంతో భూస్వాములంతా రాత్రికి రాత్రే జెండాలుమార్చి జనతా పార్టీలోకి దూకుతున్న విషయాన్ని పేద ప్రజలు స్పష్టంగా తెలుసుకో గలుగుతున్నారని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాల వారిని ముఖ్యంగా ముస్లింలను భారతీయకరణ చేయాలని, ఆరు కోట్ల ముస్లింలను తరిమేస్తే దాంతో నిరుద్యోగ సమస్య తీరుతుందని వాదించే ఆర్. ఎస్. ఎస్, జనసంఘాలు టాటా, బిర్లావంటి గుత్త పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా ఏనాడూ పల్లెత్తు మాటకూడా అనలేదని, అనబోదని ఆయన తెలిపారు

సిండికేట్, బి. ఎల్ డి వంటి యితర పార్టీలు ప్రభుత్వరంగానికి వ్యతిరేకం. విదేశాంగ విధానంలో మన దేశానికి అదినుంచి హానికలిగించే సామ్రాజ్యవాదులతో ముడివేసుకోవాలని మన దేశ ఆర్థిక నిర్మాణానికి ఎంతోనో సాయం చేసిన సోవియట్ తదితర సోషలిస్టు దేశాలతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని వారి ఉద్దేశ్యాలు అని శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

రైతాంగ సమస్యలపై వారి న్యాయమైన కోర్కెలకై ఉజ్వల పోరాటాలను కమ్యూనిస్టుపార్టీ నిర్వహించింది. వీర తెలంగాణా సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసి నిజాం ముష్కర పాలన నుండి రైతాంగాన్ని విముక్తి చేశారని ఆయన హర్షధ్వానాల మధ్య ఉద్ఘాటించారు.

అధిక పన్నులు, భరించ లేనంత విద్యుత్ రేట్లతో సతమతమవుతున్న రైతులు సహజంగా అసంతృప్తితో వున్నారని, అయితే నిన్నటిదాకా కాంగ్రెస్‌లో వుండి యిప్పుడు జనతాలోకి వెళ్ళిన వారు మౌలికంగా ఏ కార్యక్రమం లేనివారేనని, రైతాంగానికి ఏమీలాభం కల్గించలేరని శ్రీ రాజేశ్వరరావు స్పష్టీకరించారు.

కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల ప్రయోజనాలపై ఎటువైపునుండి దాడి జరిగినా నిర్భయంగా శక్తివంచన లేకుండా పోరాడతారని శ్రీ రాజేశ్వరరావు వుద్ఘాటించారు.

మార్క్సిస్టుల దుర్గతి

గతంలో కేరళ, బెంగాల్‌లో మౌలిక వర్గాల కార్యక్రమ ప్రాతిపదికపై వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాల పని చేయకుండా తమ తప్పుడు రాజకీయాలతో కూడుకొన్న మార్క్సిస్టులు యిప్పుడు [illegible] 'లోక్ నాయక్' [illegible] పెట్టుకోవాల్సిన దుస్థితి పట్టిందని శ్రీ చండ్ర రాజేశ్వరరావు విమర్శించారు.

అత్యవసర పరిస్థితిలో సంజయ్‌గాంధీ నాయకత్వాన బలవంతపు కుటుంబ నియంత్రణ సిద్ధాంతాలను అంగీకరించిన [illegible] మంత్రులను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు

మొత్తం అన్నిరాష్ట్రాలలోనూ బలవంతం జరుగలేదని అయితే సంజయ్‌గాంధి ఆంధ్రప్రదేశ్ రెండవసారి వచ్చినపుడు ఆయన అత్తిడికో పిల్లలను తీసుకుపోయి ఆపరేషన్లుచేసే పద్ధతి, అప్పు కావాలన్నా, వుద్యోగం కావాలన్నా, ఆపరేషన్ చేయించుకోవాలన్న పద్ధతులు వచ్చాయని ఎన్నికలేవచ్చి వుండకపోతే ఈ రాష్ట్రంలో కూడా వుత్తర రాష్ట్రాలలో లాగానే పెద్దఎత్తున దారుణ కృత్యాలు జరిగి వుండేవని శ్రీరాజేశ్వరరావు చెప్పారు

సంపూర్ణ విప్లవం నుండి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించిన పేద ప్రజలపైన దేశంలో సంజయ్‌గాంధీ ముఠా ద్వారా దాడులు జరిగాయని విమర్శించారు.

ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధంగా అతడు మహా నాయకుడంటూ సిగ్గు, అభిమానాలు వదిలేసిన ముఖ్యమంత్రులు పోలీసులను, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని. అయితే కేరళలో బెంగాల్‌లో సంజయ్‌గాంధి ఆటలు ఏ మాత్రం సాగలేదని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు.

అత్తిలిసభలో శ్రీ వంకా సత్యనారాయణ ప్రసంగిస్తూ జిల్లాలో [illegible] మార్క్సిస్టుపార్టీ గావిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. తాను శాసనసభ్యుడిగా జిల్లాకు చేసిన సేవను వివరించారు.

ఖమ్మంసభలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి, ఖమ్మం నియోజక వర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నల్లమల గిరిప్రసాద్ ఉత్తేజకరంగా ప్రసంగిస్తూ 'శ్రేణి బలంతో గాలిలో తేలుతూ వుంటామని' ఆశ కలిగి బల ప్రదర్శనలు చేస్తున్న మార్క్సిస్టు పార్టీని విమర్శించారు.

ఖమ్మం నియోజక వర్గంలో అటు ముఖ్యమంత్రి నాయకత్వాన కాంగ్రెస్, యిటు కాంగ్రెస్‌ని గెలిపించాలని పోటీకి దిగిన మార్క్సిస్టులు కమ్యూనిస్టుపార్టీపై అనాగరికమైన అసహ్యమైన అబద్ధ ప్రచారాలతో బురదజల్లడాన్ని ఆయన నిశితంగా ఖండించారు.

అన్ని పార్టీల ప్రతినిధులున్న ఒక సమావేశంలో మార్క్సిస్టు నాయకుడు బసవపున్నయ్య ముఖ్యమంత్రితో "మీ తమ్ముడు ఎలాగూ గెలుస్తాడు మా మీద కాస్త దయగా వుండండి" అని బేలగా, ప్రాధేయపూర్వకంగా చెప్పుకొన్న విషయం వాస్తవం కాదా? దీని వెనుక కథ ఏమిటి? అత్యవసర పరిస్థితి సడలించిన పిదప నేలకొండపల్లి వ్యవసాయ కార్మిక మహాసభపై అర్థాంతరంగా దాడులు, నాయకుల అరెస్టులు నామినేషన్ల వేళ విడుదల చేయడాలు ఏమి సూచిస్తున్నాయని శ్రీ గిరిప్రసాద్ సూటిగా ప్రశ్నించారు

దేవరకొండ సభలో శ్రీ ధర్మభిక్షం ప్రసంగిస్తూ చొక్కాలకు అవుదూడ బ్యాడ్జీలు పెట్టుకొని కాంగ్రెస్ వాళ్లు జనతాపార్టీ [జనసంఘ్]కు ఓటు వెయ్యమని అడుగుతున్నారని కాంగ్రెస్ పేరుతో వ్యవహరిస్తున్న వారికి వారు ఏ సిద్ధాంతాలతో నిమిత్తం లేదని విమర్శించారు.

శాసన సభ్యులు శ్రీ బి రామశర్మ ప్రసంగిస్తూ మంత్రి సభకు కేవలం 8 వందల మంది హాజరయితే కమ్యూనిస్టుపార్టీ సభకు వేలాది మంది హాజరవడం ద్వారానే ప్రజలు తగు సమాధానమిచ్చారని ఆయన అన్నారు. లంచాలు తిని లక్షలు చేసుకుంటున్న నామినేటెడ్ మంత్రికి యిలా మాట్లాడే హక్కు లేదన్నారు. ధర్మభిక్షంను గౌండ్ల, ఆయన గెలిస్తే ఏమిచేస్తాడని మంత్రి నీచంగా మాట్లాడడాన్ని ఖండించారు. శ్రీ ఉజ్జిని నారాయణరావు శ్రీ పర్వతరెడ్డికూడా ప్రసంగించారు.

యూత్ కాంగ్రెస్‌కు రాజీనామాలు

హైదరాబాద్, మార్చి 10

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ తాలూకా గంగాయపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ సంస్థ రద్దు చేసుకున్నట్లు అధ్యక్షులయిన పి శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ ఎన్నికల సమయంలో అధికార పార్టీ అత్యవసర పరిస్థితిని దుర్వినియోగ పరచినందుకుగాను కాంగ్రెసుపార్టీలో ముఠా రాజకీయాలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో శాస్త్రీయ సోషలిజంకు ప్రయత్నించే ప్రజాస్వామ్యానికి విలువనిచ్చి పోరాటం చేసే యువజన సంస్థతో పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి శ్రీ యాదిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ జి లక్ష్మయ్య, కోశాధికారి శ్రీ దామోదర్ రెడ్డి కార్యవర్గంతో సహా 50 మంది సభ్యులు రాజీనామా చేస్తూ ఈ విషయం వ్రాతపూర్వకంగా జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణకు యివ్వడం జరిగింది. (వి. వి.)

ప్రధానికి అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ విద్యార్థుల తోడ్పాటు

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని నేడు ఆమె ఇంటివద్ద అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ విద్యార్థులు కలుసుకొని తమ తోడ్పాటును ప్రకటించారు.

దేశాన్ని కాంగ్రెస్‌పార్టీ మాత్రమే పరిరక్షించగలదని అందువల్ల తాము కాంగ్రెస్‌కు పలు రాష్ట్రాలలో తోడ్పాటును సమీకరిస్తున్నామని వారు తెలిపారు. ప్రధాని వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీ మొహమ్మద్ యూనస్ అక్కడే వున్నారు.

ఈతకెళ్ళిన ఆరుగురి మృతి

మద్రాసు, మార్చి 10

మద్రాసు తీరంలో సముద్రంలో ఈత కొట్టేందుకు వెళ్ళిన ఆరుగురుపిల్లలు కొట్టుకు పోయారు.

గత ఆదివారం యీ ఘటన జరిగిందని. పిల్లలందరు 16 సంవత్సరాల లోపువారని పోలీసులు చెప్పారు.

ఆరుగురి మృతదేహాలు సముద్రంఒడ్డుకు కొట్టుకువచ్చాయి.

బెనిన్ రాజధాని కటోనోపై కిరాయి మూకల దాడి

ఐ. రా. స. దర్యాప్తు కమిటీ నివేదికలో వెల్లడి

ఐ రా స, మార్చి 10

జనవరి 10 వ తేదీ 'బెనిన్ ప్రజాతంత్రిక్ రాజధాని కటోనోపై' [illegible] కిరాయి సైనికులు దాడిచేసిన విషయం వాస్తవమేనని ఈ సమస్యపై ఐ రా స నియమించిన త్రిసభ్య దర్యాప్తు కమిటీ ధృవీకరించింది.

కమిటీలో భారత ప్రతినిధితో సహా మొత్తం ముగ్గురు సభ్యులున్నారు

గబన్ నుండి దాడి జరిగిందని కిరాయి మూకల్లో ఎక్కువమంది శ్వేతజాతీయులేనని వీరికి మొరాకో శిక్షణ ఇవ్వబడిందని కమిటీ తన నివేదికలో తెలిపింది

బెనిన్ ప్రజా రిపబ్లిక్ చేసిన ఫిర్యాదు [illegible] నిగ్గుతేల్చడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు

కిరాయి మూకలను యూరప్ నుంచి, ఆఫ్రికా నుంచి రిక్రూట్ చేసుకున్నారని, అనంతరం వారికి మొరాకోలో శిక్షణ ఇవ్వబడిందని నివేదికలో తెలిపారు.

కిరాయి మూకలను యుద్ధవిమానాలనుంచి దింపారని వారికి కావలసిన అన్ని ఆయుధాలు సమకూర్చారు. కిరాయి మూకలు బెనిన్ అధ్యక్ష భవనంపై దాడి చేయగా [illegible] ఎదిరించాయి.

తమకు లభించిన సాక్ష్యాన్నిబట్టి ఈ విషయాలు తెలిశాయని నివేదికలో స్పష్టీకరించారు

బెనిన్ అధ్యక్షుని తొలగించడమే ఈ దాడి ప్రధాన లక్ష్యమని వివరించారు.

బెనిన్ దాడికి గురైందనడంలో ఎలాంటి సందేహంలేదని. బెనిన్ సార్వభౌమాధికారం తీవ్రంగా ఉల్లంఘించబడిందని తెలిపారు.

విజయవాడలో దినపత్రికల ఉద్యోగుల నిరసన సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మార్చి 10

మూడవ వేతన సంఘం సిఫార్సులను ప్రకటించటంలో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న జాప్యానికి నిరసన తెలియచేస్తూ విజయవాడలోని దిన పత్రికల ఉద్యోగులు నిన్న సమ్మె చేశారు.

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర. ఆంధ్రపత్రిక జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టులు నూటికి నూరుశాతం సమ్మెలోపాల్గొన్నారు. అందరూ సమ్మెలో పాల్గొనటం పెద్ద విశేషం

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లు మినహా అన్ని పత్రికా కార్యాలయాలవద్ద సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. ఆంధ్రప్రభవద్ద నిన్న ఉదయం 8 గంటలనుండి నేటి తెల్లవారు జామువరకు సమ్మెలో నూటికి నూరు శాతం పాల్గొనేలా చూసేందుకు పెక్కు మంది జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు బైఠాయించారు.

నిన్న సాయంత్రం సమ్మెలో పాల్గొన్న వారు సమావేశమై వేతన సంఘ సిఫార్సులు వెంటనే ప్రకటించాలని కోరుతూ తీర్మానించారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల, నాన్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. పూర్ణచంద్రరావు, ఎ. పి. యు. డబ్లు. జె. అధ్యక్షులు శ్రీ జి. ఉపేంద్రబాబు, కార్యదర్శి శ్రీ వి. అంజనేయులు, కృష్ణాజిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు శ్రీ వెలగలేటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి శ్రీ టి. వి. విఠల్, ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. డి. వీరభద్రం. ఆంధ్రజ్యోతి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ సూర్యనారాయణమూర్తి, జర్నలిస్టుల ప్రతినిధి శ్రీ నళినీరంజన్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

వి. శ్రీనివాసన్ మృతికి సమావేశం సంతాపాన్ని ప్రకటించింది.

జంటనగరాలలో పత్రికా ఉద్యోగుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 11

అఖిలభారత పత్రికా రచయితల సమాఖ్య పిలుపు మేరకు జంట నగరాలలోని పత్రికా సిబ్బంది సమ్మె మొన్న జరిగింది.

తాత్కాలిక భృతి ప్రకటన, వేతన నిర్ణాయక చట్టబద్ధ కమిటీచే వేతన పునర్వ్యవస్థీకరణ సత్వరం అమలు చేయాలన్న కోర్కెల సాధనకై ఈ సమ్మె జరిగింది.

జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టుల సంయుక్త కార్యాచరణతో నిర్వహించిన ఈ సమ్మె జంట నగరాలలో చరిత్రలో ప్రప్రథమం

జంట నగరాల పత్రికా రచయితలు, ఇతర సిబ్బంది సమ్మె బ్యాడ్జీలు ధరించి అత్యంత ఉత్సాహంతో నిన్న ఉదయం 9 గంటలకు స్థానిక ప్రెస్‌క్లబ్‌కు చేరుకోవడం ప్రారంభించారు.

రాజధానిలోని పెద్ద పత్రికలేవీ ఈ రోజు వెలువడలేదు.

మధ్యాహ్నం ప్రెస్ క్లబ్బు నుండి ప్రారంభమైన పత్రికా సిబ్బంది ప్రదర్శన హైదరాబాద్‌లోని ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ కార్యాలయాల మీదుగా సికింద్రాబాద్‌లోని డక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి కార్యాలయానికి చేరుకుంది.

డక్కన్ క్రానికల్ పూర్వపు యాజమాన్యంలోని వారైన విఠల్‌రావు మృతికి సంతాప సూచకంగా నిన్న సెలవు ప్రకటించారు.

ప్రదర్శనలో ఆంధ్రభూమి, డక్కన్ క్రానికల్ సిబ్బంది కూడా చేరి మరణించిన విఠల్‌రావు గృహానికి సంతాప సూచకంగా మౌనంగా వెళ్ళి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు.

పత్రికా స్వేచ్ఛ పునరుద్ధరించాలి, పత్రికా సిబ్బంది సమ్మె విజయవంతం కావాలి, పత్రికాఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి మొదలైన నినాదాలు ప్రదర్శకులు ఇచ్చారు.

దారి పొడుగునా ప్రజలు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

ప్రదర్శన తిరిగి ప్రెస్‌క్లబ్ చేరుకొని రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పానయ్యశాస్త్రి అధ్యక్షతన సమావేశం జరిగింది.

రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శేఖర్ ప్రసంగిస్తూ, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులనే రెండు వర్గాల మధ్య ఐక్యత ఇతోధికంగా వృద్ధి చేసుకొని యావత్ పత్రికా సిబ్బంది ఒకటిగా నిలబడి, తమ కోర్కెల సాధనకు కృషి చేయాలన్నారు.

శ్రీయుతులు వి. హనుమంతరావు, సుబ్బారాయుడు, వి. యస్. రావు, బ్రహ్మమూర్తి ప్రభృతులు ప్రసంగిస్తూ, పత్రికా ఉద్యోగులు ప్రదర్శించిన ఐక్యతను అభినందిస్తూ భవిష్యత్తు ఉద్యమాల్లో, కార్యక్రమాల్లో ఇదే ఐక్యతను, ఉత్సాహాన్ని ప్రదర్శించాలని కోరారు.

ప్రశాంతంగా ఎన్నికలవాతావరణం

జమ్మూ, మార్చి 10

దేశంలో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా వుందని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ టి. స్వామినాథన్ నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీనుండి నేడిక్కడకు వచ్చిన శ్రీ స్వామినాథన్ పత్రికలవారితో మాట్లాడుతూ స్థానికంగా చిన్న చిన్న తగాదాలు జరిగినా మొత్తంమీద వాతావరణ ప్రశాంతంగా వుందన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ అధికార యంత్రాంగం ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగేలా చూస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కేంద్రోద్యోగుల సమాఖ్య నిర్ణయం: శ్రీ తమ్మారెడ్డి హర్షం

హైదరాబాద్, మార్చి 10

ఈ ఎన్నికలలో ప్రజాతంత్ర, ప్రగతిశీల అభ్యర్థులకు ఓటు వేయవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆంధ్రప్రదేశ్ కాన్ఫెడరేషన్ చేసిన విజ్ఞప్తిపట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేనొక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తీర్మాన రూపంలో కాన్ఫెడరేషన్ తెలిపిన డిమాండును కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నదని ఆయన స్పష్టీకరించారు.

కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీచేస్తున్న చోట కమ్యూనిస్టు అభ్యర్థులకు, మిగతా నియోజకవర్గాలలో తమ డిమాండ్లను బలపరుస్తున్నవారికి కేంద్ర ప్రభుత్వోద్యోగులు, కార్మికులు ఓటు చేయాలని శ్రీ తమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

కార్మికుల నిర్బంధ డిపాజిట్ పథకానికి మా పార్టీ వ్యతిరేకం ఆ పథకాన్ని రద్దు చేయాలని మా పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ఉద్యోగుల, కార్మికుల డి. ఎ కోతను మా పార్టీ గట్టిగా వ్యతిరేకించింది.

అత్యవసర వస్తువుల ధరలు తగ్గించడం ద్వారా. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవడంద్వారా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టంచేసి అమలు పరచడంద్వారా ఉద్యోగుల, కార్మికుల నిజ వేతనాలను కాపాడాలన్నది మా పార్టీ అభిప్రాయం. ధరలు పెరిగినప్పుడల్లా కరువు భత్యం పెంచాలన్నదే మా వైఖరి.

ప్రస్తుత జనతాపార్టీ అధ్యక్షులైన శ్రీ మొరార్జీదేశాయ్ నాయకత్వం క్రింద ప్రభుత్వంలోని ప్రగతినిరోధక శక్తులు 1958 లో అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనం, వేతన వ్యత్యాసాలపై త్రైపాక్షిక తీర్మానం అమలుకు తూట్లు పొడిచిన విషయం మా పార్టీకి తెలుసు. ఆ తీర్మానాన్ని అమలుపరచవలసిన నిబద్ధత కేంద్రానికి ఏ విధంగానూ లేదంటూ 2 వ వేతన కమిషను రాయడం ద్వారా ఆ శక్తులు త్రైపాక్షిక తీర్మానం అమలుకు తూట్లు పొడిచాయి.

ద్వంద్వ వైఖరి, చిత్తశుద్ధి రాహిత్యానికి మేము వ్యతిరేకం. ఆ తీర్మానాన్ని అమలుపరచాలన్న వైఖరికి మా పార్టీ కట్టుబడి వుంది.

ట్రేడ్ యూనియన్లపై దాడులను, ట్రేడ్ యూనియన్ సంస్థల నాయకులపై జరిగిన హింసాకాండ చర్యలను గట్టిగా ప్రతిఘటించింది మా పార్టీయే. కార్మిక వర్గాన్ని, ఇతర శ్రామిక జనాలను ఐక్యపరచడానికి, సామాజికాభివృద్ధికి వుపయోగపడే జాతీయ నిర్మాణ కార్యక్రమాలకోసం వారిని సమీకరించడానికి మా పార్టీ ప్రయత్నిస్తున్నది.

అత్యవసరపరిస్థితిని ఎత్తివేయాలన్న డిమాండ్‌ను మా పార్టీ హృదయపూర్వకంగా బలపరుస్తున్నది.

ప్రజాతంత్ర, ప్రగతిశీల అభ్యర్థులకు ఓటు వేయవలసిందిగా కాన్ఫెడరేషన్ చేసిన విజ్ఞప్తిని మేము హర్షిస్తున్నాం. కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కమ్యూనిస్టు అభ్యర్థులకు ఇతర నియోజక వర్గాలలో తమ డిమాండ్లను బలపరచే అభ్యర్థులకు ఓటు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు, కార్మికులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇండిపెండెంట్ ఉపసంహరణ

గుంటూరు, మార్చి 10

గుంటూరు నుండి పోటీచేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పుల్లరాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కొత్త రఘురామయ్యకు అనుకూలంగా పోటీనుండి విరమించుకుంటున్నట్లు ప్రకటించారు.

కార్మికులకు మేలు చేస్తానని మొరార్జీ

నాడియాద్, మార్చి 10

జనతాపార్టీ అధికారంలోకి వస్తే పారిశ్రామిక కార్మికులకు న్యాయమైన, సమానమైన వేతనాలను కల్పిస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ మురార్జీదేశాయ్ అన్నారు.

ప్రభుత్వ రంగంలోవున్న, ప్రైవేట్ రంగంలోవున్న అన్ని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు తమ పార్టీ బోనస్ యిచ్చేటట్లు చూస్తుందని ఆయన ప్రకటించారు. పరిశ్రమల మేనేజ్‌మెంట్‌లో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలనే పథకంపట్ల జనతా పార్టీకి విశ్వాసంవున్నదని. వీలైనన్ని పరిశ్రమలకు ఈ పథకాన్ని తమ పార్టీ విస్తృతం చేస్తుందని ఆయనన్నారు.

పాకిస్తాన్‌లో ప్రతిపక్షాలచే ఎన్నికల బహిష్కరణ

ఇస్లామాబాద్, మార్చి 10

పాకిస్తాన్‌లోని నాలుగు ప్రాంతీయ అసెంబ్లీలకు జరుగుతున్న ఎన్నికలను ప్రతిపక్షాలు నేడు బహిష్కరించాయి.

ప్రాంతీయ అసెంబ్లీ సభ్యులను ఎన్నుకునేందుకు యీ రోజు పోలింగ్ ప్రారంభమయింది. అయితే యీ రోజు పోలింగ్‌లో ఓటర్లు చాలా తక్కువ సంఖ్యలో పాల్గొంటున్నట్లు ప్రధాన నగరాల నుండి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అసలు కొన్ని పోలింగ్ కేంద్రాలవద్దకు ఒక్క మనిషి కూడా రాలేదు. నాలుగు రోజుల క్రితం జరిగిన జాతీయ అసెంబ్లీ ఎన్నికలను అధికార పక్షం తారుమారు చేసిందని, అందుకు నిరసనగా ఎన్నికలలో తాము పాల్గొనేది లేదని తొమ్మిది పార్టీల ప్రతిపక్ష సంఘటన ప్రకటించింది.

ఎన్నికలు బహిష్కరించ వలసిందిగా ప్రతిపక్షాలు విజ్ఞప్తి చేసిన ఫలితంగా అల్లర్లు జరుగుతాయనే భయంతో ప్రధాన నగరాలలో సైనిక గస్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

హింసాయుత ఘటనలు జరిగినట్లు యింత వరకు ఎటువంటి వార్తలు అందలేదు. అయితే సోమవారం ప్రదర్శనలలో ఐదుగురు చనిపోయిన తర్వాత కరాచీలో ఉద్రిక్త వాతావరణం నెలకొని వున్నది.

ప్రతిపక్షాలు నాలుగు అసెంబ్లీల ఎన్నికలను బహిష్కరించడంతో పంజాబ్, సింద్, బెలూచిస్థాన్, వాయవ్య సరిహద్దు రాష్ట్రాలలో భుట్టో అధికార పీపుల్స్‌పార్టీకే పూర్తి ఆధిపత్యం వుంటుంది.

కాంగ్రెసుకు పలువురి ముఖ్యుల రాజీనామా

గుంటూరు, మార్చి 10

గుంటూరుజిల్లా, ఫిరంగిపురం పంచాయతీ సమితికి చెందిన 15 మంది సర్పంచులు, శాసన సభ్యులు శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం, నల్లపాడు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వి. శివరామకృష్ణారెడ్డి, పెదకూరపాడు మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ జి. రామస్వామిరెడ్డి, మరో 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామాచేసి జనతాపార్టీలో చేరుటకు ఈ నెల 2 వ తేదీన సమావేశమై నిర్ణయించారు.

శ్రీ వి. జయరామిరెడ్డి సర్పంచ్, రేపూడి, కె. వెంకటరెడ్డి, సర్పంచ్ తక్కెళ్ళపాడు, శ్రీయం. వీరారెడ్డి సర్పంచ్ నుదురుపాడు, శ్రీ పుతకా చినరామయ్య సర్పంచ్, దోకిపర్రు, శ్రీ మేకల మల్లారెడ్డి, సర్పంచ్ పొనపాడు, శ్రీ దేశం శౌరిరెడ్డి సర్పంచ్, వేములూరిపాడు, శ్రీ తుమ్మా అమృతరెడ్డి సర్పంచ్ ఫిరంగిపాలెం, శ్రీ ద్రోణాదుల రోసిరెడ్డి సర్పంచ్, పేరికిపూడి శ్రీ లేళ్ళ వెంకటరెడ్డి సర్పంచ్, జంగంగుంటపాలెం, శ్రీ షేక్ మస్తాన్ బడేసాహెబ్. సర్పంచ్, బేతపూడి, శ్రీ జంగా సీతారామిరెడ్డి, సర్పంచ్ కంజెపూడి, శ్రీ చల్లా గోపాలరెడ్డి సర్పంచ్, యర్రగుంట్లపాడు, శ్రీ దుగ్గెంపూడి చలమారెడ్డి సర్పంచ్, వెమమక్కెన, శ్రీ గార్ల నర్సిరెడ్డి, సర్పంచ్ వరగాణి, శ్రీ పేరం వీరయ్య, సర్పంచ్, పాలడుగు, శ్రీ సాములపాటి వెంకయ్య, సర్పంచ్, మేడికొండూరు, శ్రీ మానాబత్తుని ముక్కంటి. సర్పంచ్, కొర్రపాడు, శ్రీ పావనాటి కోటిరెడ్డి సర్పంచ్, 113 త్యాళ్ళూరు, శ్రీ గోపిరెడ్డి సర్పంచ్, వేమవరం, శ్రీ పావయ్య సర్పంచ్, హవునిగణేశునిపాడు.

శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మ రాజీనామా

గుంటూరు, మార్చి 9

గుంటూరులో ప్రముఖ కాంగ్రెసువాది, ఐ యన్. టి. యు. సి. నాయకులు శ్రీ లక్కరాజు సూర్యనారాయణశర్మ పట్టణ జిల్లా కాంగ్రెసు కమిటీల సభ్యత్వమునకు రాజీనామా ఇస్తున్నట్లు ప్రకటనలో తెలియ చేశారు.

గోదావరిలో పడవమునిగి 20 మంది మృతి

హైదరాబాద్, మార్చి 10

గోదావరి నదిలో పెళ్ళివారితో వెళుతున్న నాటు పడవ మునిగి దాదాపు 20 మంది మరణించిన దుర్ఘటన నేడిక్కడకు తెలియ వచ్చింది.

నర్సాపురం పట్టణానికి 10 కిలో మీటర్ల దూరంలో వున్న వేములదీవి సమీపంలో యీ దుర్ఘటన జరిగింది.

నిన్న సాయంత్రం 6 30 గంటల ప్రాంతంలో యీ ప్రమాదం సంభవించింది. నర్సాపురం తాలూకా వేములదీవి శివారుకు చెందిన మర్రితిప్ప నుండి తూర్పు గోదావరి జిల్లా గుడుమో రామేశ్వరానికి పెళ్ళివారు మూడు పడవలలో వెళుతుండగా యీ దుర్ఘటన సంభవించింది. మునిగిన పడవలో 15 మంది మహిళలు, ఆరుగురు మగవారు, నలుగురైదుగురు పిల్లలు వున్నారు.

మొదటి రెండు పడవలు గోదావరిలవతలి గట్టుకు సురక్షితంగా చేరాయి. మూడవ పడవ నది మధ్యలోకి వచ్చిన తర్వాత అందులో వున్న పెళ్ళికుమారుడు బంధువుల కోర్కెపై గంగ పూజ చేస్తుండగా పడవ తలక్రిందులైంది. మునిగిపోతున్న పడవను పట్టుకుని ఇద్దరుపురుషులు ఒకస్త్రీ ప్రాణాలను కాపాడుకోగలిగారు. మరో పురుషుడు నదిలో ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు.

మరణించిన వారిలో ఒక స్త్రీ, మరో నలుగురు పిల్లల భౌతికకాయలు యిప్పటికి దొరికాయి. మిగిలిన వారికోసం నదిలో అన్వేషణ సాగుతోంది. వేములదీవి సర్పంచ్ శ్రీ కె. రామకృష్ణ, తదితర గ్రామస్తులు ఇందులో సహకరిస్తున్నారు.

మంగళగిరిలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం

మంగళగిరి, మార్చి 11

తెనాలి పార్లమెంట్ నియోజకవర్గంలోని మంగళగిరిలో హరిజన, బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతంలో కాంగ్రెసు పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని శ్రీ గోలి వీరాంజనేయులు ప్రారంభించారు.

ఎన్నికల కార్యాలయంపై, కాంగ్రెసు పార్టీ పతాకాన్ని శ్రీ పుదతా రామస్వామి ఎగుర వేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీయుతులు గోలి వీరాంజనేయులు, పుదతా రామస్వామి, షేక్ ఖాజా సాహెబ్ తదితరులు ప్రసంగిస్తూ, కాంగ్రెసు పార్టీకి విజయం చేకూర్చవలసిందిగా ప్రజలను కోరారు.

నందిగామ కళాశాల వార్షికోత్సవం

నందిగామ మార్చి 11

స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల 9 వ వార్షికోత్సవం యిటీవల జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల కమిటి అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి సూర్య నారాయణరావు అధ్యక్షత వహించారు

నాగార్జునవిశ్వ విద్యాలయం తెలుగుశాఖ అధిపతి శ్రీ తూమాటి దొణప్ప, విజయవాడ రేడియో కేంద్రం ఆర్టిస్టు శ్రీ నండూరి సుబ్బారావు ప్రసంగించారు.

వార్షికోత్సవ సందర్భంగా జరిగినఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ రావు బహుమానములు అందజేశారు.

వార్షికోత్సవం సందర్భంగానే నాటకోత్సవాలు కూడా జరిగాయి. నాటకోత్సవాలను కళాప్రపూర్ణ శ్రీ [illegible] నాగభూషణం ప్రారంభించారు.

ఈ సందర్భంగానే జరిగిన ఎన్. యస్. యస్. వార్షిక ముగింపు సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసరు శ్రీ వి. విశ్వేశ్వరరావు నివేదిక సమర్పించారు.

అనంతరం సిల్వెస్టర్ మిమిక్రీ ప్రదర్శన ఇచ్చారు.

అవనిగడ్డ సమితిలో నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలు

అవనిగడ్డ మార్చి 11

దివి తాలూకా అవనిగడ్డ పంచాయతీ సమితిలో గల 45 గ్రామ పంచాయతీలలో మార్చి నెల మొదటి వారాంతముకే 35 గ్రామాలలో 76.77 సంవత్సర పంచాయతీ పన్ను పూర్తిగా వసూలైనట్లు సమితి పంచాయితీల విస్తరణాధికారి శ్రీ జి. బాలకృష్ణమూర్తి తెలియ చేశారు.

ఈనెల 15 వ తేదీలోగా మిగతా గ్రామాలలో వసూలు చేయనున్నట్లు చెప్పారు. పూర్తి పన్నులు వసూలు చేసిన ఆయా గ్రామ పంచాయితీల సిబ్బందిని, సర్పంచులను ఆయన అభినందించారు.


ఏ విషయము
హెచ్‌ఎమ్‌టి-జీటర్ 2511 ను
భారత దేశములో అతి ఎక్కువగా అమ్ముడుపోయే
ట్రాక్టరు మోడల్ గా చేస్తోంది?
ఒకే ఒక్క చిన్న విషయము, అది
ఏమిటంటే రైతు ఒక ట్రాక్టర్‌లో
కావాలనుకునే ప్రతీదీ కూడా
హెచ్ఎమ్‌టి-జీటర్ మాత్రమే ఇస్తుంది.
భారతదేశములో అతి ఎక్కువగా అమ్ముడు పోయే ట్రాక్టరు మోడల్!

అతి తక్కువ ధర
హెచ్ఎమ్‌టి-జీటర్ 2511, [illegible] సెల్ఫ్ స్టార్టింగ్ ఇంజన్‌తో, అన్నిటికంటే తక్కువ ధరగల ట్రాక్టర్.
అత్యధిక పొదుపు
25 హార్స్ పవర్, 2 సిలిండర్ ఇంజన్‌తో, హెచ్ఎమ్‌టి-జీటర్ 2511 ట్రాక్టర్ నడుపుటకు తక్కువ ఖర్చు అవుతుంది. మరియు సంరక్షణ కూడా లాభదాయకం చేస్తుంది.
అధిక సంఖ్యలో ఉపసాధనములు
మూలధర లోపలే, అదనముగా కట్టకుండా, హెచ్ఎమ్‌టి-జీటర్ 2511 తోపాటు అతి ఎక్కువ సంఖ్యలో ఉపసాధనములు ఉచితముగా దొరుకుతాయి. అవి: స్వింగింగ్ డ్రాబార్, ఇంజన్ హవర్ మీటర్, ఫుట్ ఏక్సిలేటర్, డ్యూయల్ క్లచ్, డిఫరెన్షియల్ లాక్, ట్రైలర్ హుక్, ఫ్రంట్ టోయింగ్ మొదలవి.
అతి ఆధునికమైన ఆటోమేటిక్ హైడ్రాలిక్ లిఫ్ట్ సిస్టమ్
దీనిలో ఉత్తమమైన "జీటర్‌మేటిక్" హైడ్రాలిక్ లిఫ్ట్ సిస్టమ్ అమర్చబడింది. దీనివలన ఆటోమేటిక్ "డ్రాఫ్ట్ కంట్రోల్", "పొజిషన్ కంట్రోల్" మరియు [illegible] "మిక్స్‌డ్ కంట్రోల్" సమకూరుతాయి. [illegible]
[illegible] గల 10 ఫార్వర్డ్ మరియు 2 రివర్స్ స్పీడ్స్, హైడ్రాలిక్ బ్రేక్స్ మరియు పెద్ద సైజు టైర్లు. [illegible] హెచ్ఎమ్‌టి-జీటర్ 2511. [illegible]
దయచేసి మీ పరిసర ప్రాంతములో [illegible] సంప్రదించండి:
హెచ్ఎమ్‌టి లిమిటెడ్, [illegible] న్యూఢిల్లీ 110 001 లేదా [illegible] బెంగుళూరు-560 052 [illegible] హెచ్ఎమ్‌టి ముఖ్య [illegible] సంప్రదించండి.
Sista's-HMT-T 318 A/77 Tel

కొత్త స్టౌ మార్కెట్‌కు విడుదల

న్యూఢిల్లీ మార్చి 11

అత్యంత మెరుగైన కిరోసిన్ వత్తుల స్టౌవ్‌ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిన్న మార్కెట్‌లో ప్రవేశ పెట్టింది.

దీనివల్ల ఏంవత్సరానికి 3 లక్షల కిలో లిటర్ల కిరోసిన్ ఆదా అవుతుంది. ఫలితంగా రు 30 కోట్ల విదేశీ మారకం పొదుపు అవుతుంది.

ఈ కొత్త స్టవ్ న్యూటన్ ప్రథమవిక్రయానికి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ దాస్ గుప్తా ప్రారంభోత్సవం చేస్తూ, యిది సామాన్యుడికి ఎంతో ఉపకరిస్తుందని నెలకు సగటు వినియోగంలో ఒక కిరోసిన్ దాదాపు [illegible] ఆదా చేస్తుందని, 14 శాతం వుందని శ్రీ గుప్తా వెల్లడించారు. అంటే స్టౌ ఖరీదు 6 నెలలోనే తిరిగి రాబడి లభిస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుత సంవత్సరంలో కిరోసిన్ వినియోగం దాదాపు 35 లక్షల టన్నులు వుంటుందని, అందుకోసం రు 80 కోట్ల ఖర్చుతో 7 లక్షల టన్నులను దిగుమతి చేసుకోవడం జరిగిందని, దేశంలో మొత్తం పెట్రోలు

1973 అనంతరం నూనె సంక్షోభం ధరల పెరుగుదల దృష్ట్యా పెట్రోలు ఉత్పత్తులను సంరక్షించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుందని, అందులో భాగమే ఈ కొత్త స్టవ్ రూపకల్పన అని ఆయన తెలిపారు

జనతాపార్టీలో జనసంఘ్ పెత్తనం

శ్రీ వాజ్‌పాయ్ నిరాకరణ

జైపూర్ మార్చి 11

జనతాపార్టీలో జనసంఘ్ ఆధిపత్యం చెలాయిస్తున్న దనటాన్ని ఆ పార్టీ నాయకులు శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ నిరాకరించారు

జాతీయ ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు జనసంఘ్ "పెద్దత్యాగం" చేసిందని ఆయన చెప్పుకున్నారు నూతన పతాకాన్ని, పేరును, ఎన్నికల చిహ్నాన్ని ఆమోదించటం ద్వారా యీ త్యాగం చేసిందన్నారు

నూతన పార్టీకి సిండికేట్‌కు చెందిన శ్రీ మురార్జీ దేశాయ్ అధ్యక్షులుగా వున్నారు అలాగే ఆర్థిక అధికారంవికేంద్రీకరణ జరగాలనే సవరణలో సోషలిజాన్ని జనతాపార్టీ అంగీకరించిందని, ఇవి అన్నీ తమ పార్టీ త్యాగాలేనని ఆయనన్నారు

ఎన్నికల తర్వాత జనతాపార్టీలోని భాగస్వామ్య పార్టీలన్నీ ఒకే పార్టీగా విలీనమౌతాయని, ఇది తాము తీసుకున్న పవిత్రమయిన ప్రతిజ్ఞ అని చెప్పారు

దేశంలో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడుతున్నదని ఇది హర్షణీయమైన పరిణామమని చెప్పారు భవిష్యత్తులో, ప్రజాస్వామ్యాన్ని ప్రక్కదారిపట్టించేందుకు వీలుండదని చెప్పారు

కాంగ్రెసు ఎన్నికల సభలలో అల్లర్లు జరగటాన్ని ఆయన ఖండించారు, అయితే ఇండోర్‌లో జరిగిన తన సభలో కూడ అల్లరి జరిగిందని, నిన్నరాత్రి జనతాపార్టీ ఎన్నికల కార్యాలయాన్ని తగులబెట్టారని తెలిపారు

ఎన్నికల సభలలో అల్లర్లు చేయరాదని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె బారువా, జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్‌లు ఉమ్మడి విజ్ఞప్తి చేయాలని సూచించారు ఎన్నికల సభలు శాంతియుతంగా జరిగేటట్లు చూడటం ప్రతిఒక్కరి బాధ్యతని చెప్పారు దేశం మొత్తంమీద ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరుగుతున్నదని పోలింగు కూడ శాంతియుతంగా జరగాలనేది తమ పార్టీ ఆకాంక్ష అని తెలిపారు

పత్రికాగోష్టికిముందు అజ్మీర్ బహిరంగ సభలో శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగిస్తూ యీనాడు ప్రజలముందు వున్న సమస్య వ్యక్తి స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అని చెప్పారు

77 కిలోల కల్తీకారం స్వాధీనం

హైదరాబాదు మార్చి 10

హైదరాబాద్‌లోని కంటికటోలుగూడా లోని ఒక పిండిమరపై గత మంగళవారం అసిస్టెంటు డ్రగ్స్ కంట్రోలర్ శ్రీ వి వి రమణారావు పర్యవేక్షణలో ఆకస్మికదాడి జరిపి కల్తీ చేయబడిన 77 కిలోల కారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

[illegible] ఉప్పు నిషేధించబడిన రంగు కలిపినట్లు అనుమానంతో శాంపిల్సు తీసుకున్నారు.

నిన్న శ్రీ రమణారావు పర్యవేక్షణలో శివబేరిలో ఒక దుకాణంపై దాడి జరిపి నేతిలో వనస్పతి కలిసినట్లుగా అనుమానంతో శాంపిల్సు తీసుకొన్నారు నేతిని స్వాధీనం చేసుకొన్నారు.

UPSC Advt. No. 11

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1 One Principal Scientific Offcr Def Materials & Stores Research & Dev Estt Kanpur Def Min *(Post temp likely to continue indef)* Pay Rs 1500-60-1800-100-2000 Age Pref below 45 yrs EQ (i) 2nd Cl deg in Mech Engg or eqv (ii) Minimum 6 yrs exp comprising both operation of Engg Workshop Machine in a Govt undertaking/Industry/ Academic Instt of repute & exp in plastic industry in the design dev fabrication & evaluation of fibre reinforced plastics components

2 One Asstt Legal Adviser Deptt of Legal Affairs Law Min *(Post temp likely to continue on long term basis)* Pay Rs 1200-50-1600 Age Limit & Essential Qualifications A member of a State Judicial Service for a period of not less than 7 yrs *or* has held a superior post in the Legal Deptt of a State for not less than 7 yrs *or* is a Central Govt servant who has had exp in legal affairs for not less than 7 yrs *or* is a qualified legal practitioner of not less than 30 and not more than 45 yrs of age on 11 4 1977

3 One Sr Statistical Offcr National Atlas Orgn Calcutta, Deptt of Sc & Tech *(Post temp likely to be retained on pmt bas s in due course)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ Master s Deg in Statistics or in Economics/Maths/Commerce (with Statistics) or eqv 3 yrs exp in compilation & analysis of statistical data

4 Three Jr Town Planners Town & Country Planning Deptt Govt of Goa, Daman & Diu *(1 post pmt the other two temp likely to continue indef)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ Deg in Regional/Town Planning or eqv About 2 yrs exp in planning or architectural office

5. Two Archivists (Genl) National Archives of India *(Posts temp likely to continue)* Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 Age Not exceeding 30 yrs EQ (i) 2nd Cl Master s Deg in Modern Indian History or eqv (ii) About 2 yrs exp of res or teaching in Modern History and/or teaching of Modern History to univ classes or about 2 yrs exp of work in a Govt Records office

6 One Technical Asstt Deptt of Heavy Industry *(Post temp likely to be made pmt) (Resvd for SC)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 35 yrs EQ Deg in Civil/Elect/Mech Engg or Deg in Architecture or eqv

7 One Chemist Food & Nutrition Board Agri & Irrig Min *(Post temp likely to continue indef) (Resvd for SC)* Pay Rs 550-25-750-EB-30-900 Age Not exceeding 40 yrs EQ B Sc Deg with Chemistry as one of the subjects or eqv About 2 yrs exp in the methods of analysis of food stuffs & processed foods such as biscuits jams canned fruits vegetables hydrogenated oils dairy products atta flour etc

8 One Asstt Administrative Offcr, Indian Bureau of Mines Steel & Mines Min *(Post temp likely to continue indef)* Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 Age Not exceeding 30 yrs EQ Deg or eqv About 3 yrs exp in respon capacity of Estt & Accounts work in Govt Deptt or a public body or an indstrl concern of repute

9 One Lecturer (Sr Scale), Commercial Art, College of Art Delhi Admn *(Post pmt apptt on temp basis) (Resvd for ST)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 40 yrs EQ (i) 2nd Cl deg or eqv Dip in Commrcl Art (ii) About 3 yrs professional and/or teaching exp in Commrcl Art

10 One Forage Production Offcr Central Sheep Breeding Farm Hissar Agri & Irrig Min *(Post temp expected to continue on yr to yr basis)* Pay Rs 1100-50-1600 Age Not exceeding 40 yrs EQ (i) M Sc Deg in Agri/Agronomy or eqv (ii) About 5 yrs exp of working in respon position of which 3 yrs shd have been devoted to production of forage on a large farm pref a mechanised & irrigated farm

11 One Dir Child Guidance Clinic, Rajkumari Amrit Kaur College of Nursing New Delhi DGHS, Health & F P Min *(Post pmt) (Resvd for ST failing unresvd)* Pay Rs 1100-50-1600 Age Not exceeding 45 yrs EQ Master s Deg in Psychology or eqv About 8 yrs exp of work connected with Child Guidance Clinics and/or Mental Hygiene Clinics, incl about 3 yrs teaching exp

12 One Civilian Biochemist Army HQrs, Def Min *(Post temp likely to continue indef)* Pay Rs 1100-50-1600 Age Not exceeding 40 yrs EQ 2nd Cl Master s Deg in Biochemistry or eqv 4 years pract exp in Biochemistry in a Pathological Lab of a Medical College or Hospital

13 Two Sr Inspecting Offcrs (Food & Vegetable Preservation), Agri & Irrig Min *(Posts temp likely to continue) (1 post resvd for ST)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ (i) Deg in Chemical Engg or Tech with Food or Fruit Tech as one of the subjects or eqv *OR* (a) Deg in Sc (with Chemistry as one of the subjects) or Deg in Agri & (b) Post grad Dip in Fruit Tech or eqv *Or* M Sc (Biochemistry) or eqv (ii) About 5 yrs exp in respon capacity in the processing of fruits & vegetables in a factory of repute and/or enforcement work under Fruit Products Order 1955

14 One Anthropologist (Cultural) Anthropological Survey of India Deptt of Culture *(Post temp likely to continue indef) (Resvd for SC)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 40 yrs EQ Master s Deg in Anthropology or eqv with evidence of specialisation in Cultural Anthropology 2 yrs res exp

15 One Examiner of Patents & Designs Patent Office Industry Min *(Post temp likely to continue indef)* Pay Rs 700-40-900 EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Bachelor s Deg in Elect Engg or eqv

16 One Examiner of Patents & Designs Patent Office, Industry Min *(Post pmt, initial apptt on temp basis)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Master s or eqv Hons Deg in Organic Chemistry or eqv

17 Twenty Seven Dy Superintending Surveyors Survey of India Deptt of Sc & Tech *(Posts temp likely to continue indef & be made pmt eventually) (9 posts resvd for SC & 4 for ST)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Deg in Engg or 2nd Cl Master s Deg in Maths/Physics/Geology/ Geophysics/Oceanography or eqv

18 One Professor (Sculpture), College of Art Delhi Admn *(Post pmt apptt initially on temp basis) (Resvd for SC)* Pay Rs 1500-60-1800 Age Pref below 50 yrs EQ 2nd Cl Deg or eqv Dip in Sculpture About 8 yrs professional and/or teaching exp in Sculpture Faculty

19 One Asstt Executive Engr (Civil) Deptt of Lighthouses & Lightships Shipping & Transport Min *(Post temp likely to continue indef) (Resvd for ST)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 35 yrs EQ Deg in Civil Engg

20 One Examiner of Patents & Designs Patents Office, Industry Min *(Post pmt apptt on temp basis)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Bachelor s Deg in Civil Engg or eqv

21 One Asstt Executive Engr (Radio) Deptt of Lighthouses & Lightships Shipping & Transport Min *(Post temp likely to continue indef)* Pay Rs 700-40-900-EB-40-1100-50-1300 Age Not exceeding 30 yrs EQ Deg in Telecom/Elect Engg with Radio Communication as special subject

22 One Asstt Registrar Income-Tax Appellate Tribunal Law Min *(Post temp) (Resvd for ST failing unresvd)* Pay Rs 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 Age Not exceeding 40 yrs EQ Deg in Law or eqv 3 yrs admin exp in respon capacity in a Govt or Semi Govt orgn or commrcl concern of repute

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE 11 4 1977 (25 4 1977 for candidates abroad Andaman & Nicobar Islands & Lakshadweep)

★ For application forms write Secretary Union Public Service Commission New Delhi 110011 with unstamped self addressed envelope (23×10 cm) giving name of post item & Advt No Application forms can also be obtained across the counter from (a) University Employment Bureaux (b) Secretaries State Public Service Commissions (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands Port Blair Govt of Mizoram Aizawl Govt of Pondicherry Pondicherry Govt of Goa Daman & Diu Panaji Asstt Employment Officer Lakshadweep Kavaratti Arunachal Pradesh Administration Itanagar and (d) Station Directors All India Radio Simla Leh Port Blair Kohima Imphal Agartala Aizawl Passighat Tezu Tawang Silchar Jeypore Panaji Gauhati and Calicut. These are also available at the Reception Counter of the U P S C

★ Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes communities may also ask for form of Caste Certificate along with their request for application forms

★ Age on 11 4 1977 (age concession for displaced persons SC ST & Govt servants unless stated otherwise),

★ Qualifications relaxable for the above posts at Commission s discretion

★ Higher initial pay may be given according to qualifications

★ Fee in Indian Postal Orders for Rs 8 (Rs 2 for SC & ST) to be enclosed with application duly filled in Candidates abroad pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application The fee should in no case be enclosed with request for application forms

ABBREVIATIONS SC—Scheduled Castes ST—Scheduled Tribes Resvd—Reserved EQ—Essential Qualifications

INDIAN FOREST SERVICE EXAMINATION, 1977

TO BE HELD FROM 12TH JULY 1977

Notified on 22nd January 1977

Closing date 14th March 1977 (28th March 1977 for candidates abroad)

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs 2 either by M O or by crossed Indian Postal Orders payable to the Secretary Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter

Requests for supply of application form and full particulars of the examination *by post* must reach the office of the Commission before 7 3 1977 However the forms may be had personally from the counter in the office of the Commission upto 14 3 1977

COMBINED ENGINEERING SERVICES EXAMINATION, 1977

TO BE HELD FROM 2ND AUGUST 1977

Notified on 26th February 1977

Closing date 11th April 1977 (25th April 1977 for candidates abroad)

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs 2 either by M O or by crossed Indian Postal Orders payable to the Secretary Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter

Requests for supply of application form and full particulars of the examination *by post* must reach the office of the Commission before 4 4 1977 However the forms may be had personally from the counter in the office of the Commission upto 11 4 1977

STENOGRAPHERS' GRADE II EXAMINATION, 1977

The Union Public Service Commission will be conducting on 22nd March 1977 an examination for recruitment to temporary Services and Posts of Stenographer Grade II under Central Government The Commission have notified that Admission Certificates have been issued to all eligible candidates and that any such candidate who may not have received the Admission Certificate should contact them immediately quoting the Roll No name of the examination, his full name and date of birth

davp 560 (52) / 76

రేడియో

ఆదివారం . మార్చి 13

శక 1898 . ఫాల్గుణ 22

హైదరాబాద్–ఎ

ప్రసారము I

6 00 వందేమాతరం, 6 55 కాంతి కిరణాలు, 7 00 వ్యాఖ్య: 7 15 జానపద గేయాలు 7 45 చిత్రసీమ 9 45 ఈమాసపుపాట 9.50 చిత్రసీమ, 10 00 ప్రసార సమాప్తి

ప్రసారము II

12 05 ఎన్ సి రాజ్యలక్ష్మి గానం 1.00 చిత్రసీమ 3 00 కాశీనాథ్ నాటకం 4 00 ప్రసారసమాప్తి

ప్రసారము III

5 15 ఎన్ సి రాజలక్ష్మి గానం; 6 25 కృష్ణకులాధారం నాటిక 8 00 మీరు కోరిన పాటలు 8 30 ప్రసంగం 9.30 హరికథ 10 30 ప్రసార సమాప్తి

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం 6.55 కాంతి కిరణాలు, 7 15 జానపద గేయాలు 7 30 చెణుకులు 9 10 సంధ్యావందనం శ్రీనివాస రావు గానం: 10 10 ప్రసార సమాప్తి

ప్రసారము II

11 4 చిత్రతరంగిణి, 1 00 చిత్ర తరంగిణి, 2 10 శృంగారం శేషాచార్యులు వీణ 3 00 కాశీనాథ్ నాటకం: 4 00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 యువవాణి 5 45 హిందీ పాఠం 6 05 పొన్నా పాట 6 30 యువవాణి శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీక్లబ్ [illegible] చిత్రం సుండిఒక ఏటం హాస్యరూపకం 8 00 సరసవినోదిని 9 30 ర్యాలి రామచంద్రరావుచే హరికథ: 10 30 ప్రసార సమాప్తి.

అట్టడుగు ప్రజల అభ్యున్నతికి కృషి

—శ్రీ మొరార్జీ

బరోడా మార్చి 11

లఘు పరిశ్రమలకు నెంకొల్పి మెరుగైన నీటి పారుదల సౌకర్యాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించి తద్వారా అట్టడుగు ప్రజానీకం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే తన పార్టీ లక్ష్యమని జనతా పార్టీ చైర్మన్ శ్రీ మురార్జీ దేశాయ్ పేర్కొన్నారు

ఇక్కడినుండి 100 కిలో మీటర్ల దూరంలోగల ఛోటాఉదేపూర్‌లో జరిగిన ఆదివాసుల సభలో ప్రసంగిస్తూ 'సొంత గ్రామంలో తగినన్ని ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే గ్రామీణ ప్రజల పరిస్థితి మెరుగుపడడమేగాక యిప్పటికే జనసమ్మర్దంతో నిండిపోయిన పట్టణ ప్రాంతాలకు వారు తరలి వెళ్ళడాన్ని నిరోధించడానికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు

పెద్ద పరిశ్రమల ఏర్పాటుకు తాను వ్యతిరేకంగాదు అయితే గ్రామీణ ప్రాతిపదిక కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం వల్ల గ్రామీణ ప్రజలకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించడానికి వీలవుతుందని ఆయన తెలిపారు

కాంగ్రెస్ నాయకులు జనతాపార్టీకి వ్యతిరేకంగా మైనారిటీలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు

చీమలపాడు అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

చీమలపాడు మార్చి 11

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చీమలపాడు గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరేళ్ళ బాలిక మరణించింది

మొత్తం 100 ఇళ్ళు దగ్ధమైపోయాయి లక్ష రూపాయలకు పైగా ఆస్తినష్టమై వుంటుందని అంచనా

తహశీల్దారు శ్రీ డి వెంకటకృష్ణ అగ్ని బాధితులను పరామర్శించి తలకొక రు. 120చొప్పునఆర్థికసాయంఅందజేశారు


ప్రేమ అంటే మనసులు దోచుకోవడమంటారు
అందుకే తనకి ఇష్టమైన చిలిపి కృష్ణుడి
మనసు దొంగిలిస్తోంది ఈ చిన్నది!
ఉదయం ఆటతో
మార్చి
17
విడుదల
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ రజతోత్సవ సంవత్సరం
25
1952 1977
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
ఆలుమగలు
ఈస్ట్‌మన్ కలర్
నవయుగ
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తాతినేని రామారావు
NVKR



ఈ సదవకాశము 1-11-76 నుండి 16-6-77 వరకు మాత్రమే!

డ్రా తేదీ 30-6-77 లక్ష్మీ జనరల్ స్టోర్సువందు, సా॥ 7 గం॥ లకు

మరియు 1977 జనవరి 1, మార్చి 1, మే 1, తేదీలలో

మినీ డ్రాలు బహుమతులు కూడా కలవు!

ఈ గిఫ్టుస్కీము తాలూకు సర్వహక్కులు మావిమాత్రమే

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటరు అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటరు : ఏ. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004 R.No. 311 /57